www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక
ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 254 సోమవారం, జూన్ 08, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# రాష్ట్రాభివృద్ధికి కిషన్‌రెడ్డే అడ్డు

- బీజేపీలో ఉండి ఇంకోపార్టీ సహకారం తీసుకుంటున్నాడు
- గతంలో ఇలాచేస్తేనే ఆయన్ని ప్రజలు ఓడించారు
- రాష్ట్రంపట్ల బాధ్యత లేనట్టే వ్యవహరిస్తున్నారు
- ఈనెల 15 తర్వాత ఆయన సంగతి చెప్తా: ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి
- 'ఎంఎంసీ' పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం శంకుస్థాపనలు



**హైదరాబాద్, జూన్ 07:** రాష్ట్రాభివృద్ధికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మోకాలడ్డుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. అహ్మదాబాద్‌లో సబర్మతీ రివర్ ఫ్రంట్, ఢిల్లీలో యమునా రివర్ ఫ్రంట్, యూపీలో గంగానది రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేసుకుంటున్నారనీ, తెలంగాణలో మూసీ నదిని ప్రక్ష?ళన చేస్తామంటే కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అడ్డుపడుతున్నారని తెలిపారు. హైదరాబాద్ మురికి నల్లగొండ ప్రజలకు కాలుష్యమై కాటేస్తున్నదనీ, ఒక వైపు ఫ్లోరైడ్ సమస్య, రెండో వైపు మూసీ కాలుష్యం, మరోవైపు చచ్చిన శవాల కళేబరాలు నల్లగొండ జిల్లాకు కొట్టుకొస్తుంటే ఆ ప్రాంత ప్రజలు

మిగతా2లో...

# నేడు ఇండియా జన్‌బంధన్ భేటీ

- హాజరుకానున్న 23 పార్టీలు
- డీఎంకె, ఆప్ విముఖత




**న్యూఢిల్లీ, జూన్ 07:** బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉమ్మడి వ్యూహాన్ని చర్చించి, ప్రతిపక్ష ఐక్యతను బలోపేతం చేసేందుకు నేడు(సోమవారం) దేశ రాజధాని ఢిల్లీలో ప్రతిపక్షాలు భేటీ కానున్నాయి. సోమవారం కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో జరిగే 'ఇండియా జన్ బంధన్' సమావేశంలో 23 రాజకీయ పార్టీలు పాల్గొననున్నాయి. ఈ సమావేశానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, టీఎంసీ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, పార్టీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ, శివసేన (ఠాక్రే) అధినేత ఉద్ధవ్ ఠాక్రే, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ తదితరులు హాజరయ్యే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ సమావేశం 2029 సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇండియా బ్లాక్ భవిష్యత్ కార్యాచరణపై చర్చించనుంది. జాతీయ సమస్యలపై మోడీ ప్రభుత్వాన్ని నిలదీయడానికి ఒక ఉమ్మడి వ్యూహాన్ని రూపొందించనుంది. ప్రతిపక్ష కూటమి తన వైవిధ్యంతోనే ఐక్యంగా నిలుస్తుందని కాంగ్రెస్ పేర్కొంది. అయితే ఈ సమావేశంలో డీఎంకే, ఆప్ పార్టీలు మాత్రం పాల్గొనేందుకు విముఖత వ్యక్తం

మిగతా2లో...

## 15న మోగనున్న బడిగంట
- విద్యాశాఖ ఉత్తర్వులు



2లో

## రేవంత్ రెడ్డికి హిట్లరే స్ఫూర్తి : కేటీఆర్



**హైదరాబాద్, జూన్ 07:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డికి హిట్లరే స్ఫూర్తి అని, ఆయన నియంతలను పూజిస్తారని ఆరోపించారు. నిన్న బెంగళూరులో

మిగతా2లో...

## దార్శనిక దేవాలయాలుగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు

లక్ష్మీపురం స్కూల్ పనుల్లో వేగం పెంచండి

విద్యపై పెట్టే ప్రతి రూపాయి.. భవిష్యత్ తరాల కోసం పెట్టుబడి

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



2లో

## రానున్న జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌దే గెలుపు: టీపీసీసీ చీఫ్

**హైదరాబాద్, జూన్ 07:** రానున్న జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుం దని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. జలమండలి యూనియన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అనుబంధ సంస్థ ఐఎన్‌టీయూసీ జెండా ఎగర డంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. 800 ఓట్ల భారీ మెజారిటీతో అధ్యక్షుడిగా గెలిచిన రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర రాజు లకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ విజయం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కార్మికులకు ఉన్న నమ్మకానికి నిదర్శనం అని వ్యాఖ్యానించారు. ఇక రానున్న జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీదే గెలుపు అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



# తెలంగాణ హక్కులు ఏపీకి తాకట్టు

- చంద్రబాబు ఆనందం కోసం నీటి వాటాల్లో రేవంత్ రాజీ
- గోదావరి-కావేరి అనుసంధానంతో రాష్ట్రానికి తీవ్ర నష్టం : మాజీ మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్, జూన్ 07:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి మెప్పు కోసం తెలంగాణ నీటి వాటాలను సీఎం రేవంత్‌రెడ్డి తాకట్టు పెడుతున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోదావరి, కృష్ణా జలాల వాటాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని తప్పు పట్టారు. పాలమూరు-రంగారెడ్డికి 90 టీఎంసీలు, డిండి ప్రాజెక్ట్‌కు 20 టీఎంసీల నీటికి ఏపీ ఎన్‌వోసీ ఇస్తే పోలవరం ప్రాజెక్ట్‌కు అనుకూలమని చెప్పడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. దీని వల్ల అత్యధికంగా పాలమూరు జిల్లాకు నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. "పాలమూరుకు కేటాయించిన 90 టీఎంసీల్లో 45 మైనర్ ఇరిగే షన్, 45 డైవర్షన్ లో వచ్చేవి. పాతవి 811, కొత్తగా బ్రిజేష్ ట్రిబ్యునల్

మిగతా2లో...



## "నన్ను ఆపేటోడు తెలంగాణ గడ్డపై పుట్ట లేదు": కిషన్ రెడ్డి

**హైదరాబాద్, జూన్ 07:** "నన్ను ఆపేటోడు తెలంగాణ గడ్డపై పుట్ట లేదు..నేను మీలాగ పది పార్టీలు మారలేదు.." అని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి కౌంటర్ ఇచ్చారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని పొలిమేరలో అడుగు పెట్టనివ్వమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రంగా ప్రతిస్పంచారు. ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి తరహాలో తాను పది పార్టీలు మారలేదని, బిజెపిలో పుట్టానని, చనిపోయేది కూడా బిజెపిలోనేనని అన్నారు. తనను పొలిమేరలో అడుగు పెట్టనీయకుండా అడ్డుకునేటోడు ఈ గడ్డపై ఆపేటోడు పుట్టలేదని ఆయన

మిగతా2లో...

# సంగారెడ్డిలో ఫిక్సింగ్ రాజకీయాలు

- మంత్రి దామోదర్, హరీశ్ రావు, జగ్గారెడ్డి, రఘునందన్ రావు మిలాఖత్
- జహీరాబాద్ బుల్లెట్ ట్రైన్‌పై రఘు నందన్‌రావు మౌనం వీడాలి : టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట కవిత



**మెదక్, జూన్ 07:** సంగారెడ్డిలో ఫిక్సింగ్ రాజకీయాలకు పాల్పడుతున్నారని టీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట కవిత ఆరోపించారు. ఆదివారం సంగారెడ్డిలో నిర్వహించిన జెండా పండుగకు ఆ పార్టీ నాయకులు కులబ్‌గూర్ దయాకర్ రెడ్డి, సంఘమిత్ర, శ్రీనివాస్ రెడ్డితో కలిసి కవిత టీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సంగారెడ్డిది ఘనమైన ఉద్యమ చరిత్ర అని, 1930లో జోగిపేట నుంచే భారతదేశ స్వాతంత్ర్య పోరాటం ప్రారంభమైందని అన్నారు. అలాంటి చోట జగ్గారెడ్డి, హరీశ్ రావు, దామోదర్, చింతా ప్రభాకర్, రఘునందన్ రావు ఫిక్సింగ్ రాజకీయాలకి పాల్పడుతున్నారని ఆరోపించారు. చూడడానికి వేరువేరు పార్టీల్లో ఉన్నా అందరూ ఒకటే అని 30 ఏండ్లుగా ఇక్కడ రాజ్యమేలుతున్న రాజకీయ పార్టీలు ఏం చేశాయో చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ తెచ్చుకున్నదే

మిగతా2లో...

# రాష్ట్రాభివృద్ధికి కిషన్‌రెడ్డే అడ్డు

(మొదటి పేజీ తరువాయి)

మూసీ ప్రక్షాళన చేయాలని కోరుతున్నారని తెలిపారు. మూసీ బాధితులకు ఇంటికి ఇల్లు, ఉపాధికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిద్దామంటే కేంద్రమంత్రి ఎందుకు ముందుకురావట్లేదని ప్రశ్నించారు. మూసీ రివర్ ఫ్రంట్‌కు అనుమతులు తేవాల్సిన బాధ్యత ఆయనకు లేదా అడిగారు. ఢిల్లీ తర్వాత రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ మెట్రోరైల్ ఇప్పుడు 9వ స్థానానికి పడిపోయిందనీ, దీన్ని 122 కి.మీ వరకు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపితే దాన్నకి కూడా కిషన్‌రెడ్డే అడ్డుపడుతున్నారని ఆరోపించారు.రీజనల్ రింగ్ రోడ్డు వస్తే 360 కిలో మీటర్ల అభివృద్ధి జరుగుతుందనీ, గడిచిన రెండున్నరేండ్లలో అభివృద్ధి పనుల సహకారం కోసం 50 సార్లు ఢిల్లీకి వెళ్లి, ఐదు సార్లు ప్రధాని మోడీని కలిసినా పనులు ఆగుతున్నాయంటే దానికి కారణం కిషన్‌రేడ్డే కాదా అని ప్రశ్నించారు. మూసీకి నిధులు, మెట్రోకు అనుమతులు, రీజనల్ రింగ్ రోడ్డును నిర్మించాలన్న బాధ్యత ఈ ప్రాంత బీజేపీ నేతలకు లేదా అని అడిగారు. ఈనెల 15లోపు కేంద్రం 75 లక్ష?ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనకుంటే, అప్పుడు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంగతి చెప్తామని హెచ్చరించారు. తుమ్మిడి హెట్టికి సైతం ఆయనే అడ్డుపడుతున్నారనీ, మహారాష్ట్ర సీఎంకు పదిసార్లు లేఖలు రాసినా సమాధానం ఎందుకు రావట్లేదో అర్థం చేసుకోవాలన్నారు.బీజేపీలో ఉంటూనే తెరవెనుక నుంచి మరోపార్టీ సహకారాన్ని ఆయన తీసుకుంటున్నారనీ, గతంలో ఇలా చేస్తేనే ప్రజలు ఆయన్ని ఓడించారని గుర్తుచేశారు. అభివృద్ధి పనులకు అనుమతుల కోసం కేంద్రమంత్రుల దగ్గరికి వస్తానన్నా, కిషన్‌రెడ్డి తీసుకెళ్లట్లేదనీ, కుమ్మక్కు రాజకీయాలు చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్రమంత్రి కలిసి వస్తే ఎల్బీ స్టేడియంలో ఆయనకు గండపెండేరం తొడుగుతామని చెప్పారు. ఆదివారం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) పరిధిలోని ఉప్పల్ భగాయత్‌లో రూ.1511 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. పదెకరాల్లో రూ.98 కోట్లతో నిర్మించనున్న 'ఎంఎంసీ' భవన నిర్మాణం, రూ.960 కోట్లతో ఏఓసీ సెంటర్‌లో ప్రత్యామ్నాయ రోడ్ల నిర్మాణం, రూ.416 కోట్లతో టీకేఆర్ కాలేజీ జంక్ష?న్‌లో 6 లైన్ల ఫ్లై ఓవర్ నిర్మాణం, రూ.37.50 కోట్లతో 100 పడకల మల్కాజిగిరి జిల్లా ఆస్పత్రి భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. పరిపాలనా సౌలభ్యం కోసమే 'క్యూర్'ను ఏర్పాటు చేశామని చెప్పారు. నల్లా కనెక్ష?న్ కావాలన్నా, ఇంటి పర్మిషన్ కావాలన్నా.. ఏదైనా అధికారిని కలవాలంటే ట్యాంక్ బండ్ దగ్గరికి పోవాల్సి ఉండేదనీ, అంతదూరం వెళ్లి ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకే పాలనను వికేంద్రీకరించామన్నారు. జోనల్ కమిషనర్‌కు ఉండే పరిధే డీసీపీకి కూడా ఉంటుందనీ, అన్ని శాఖల సమన్వయం కోసమే జీహెచ్ఎంసీని మూడుగా విభజించామని వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తనకు సరైన సహకారం అందకపోవడంతో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గాన్ని, ముఖ్యంగా ఉప్పల్, మల్కాజిగిరి ప్రాంతాల్లో ఆశించిన మేరకు అభివృద్ధి చేయలేకపోయానని అంగీకరించారు. గతంలో నగరంలో జీపీలు, జెడ్పీ, మున్సిపాల్టీలు, జీహెచ్ఎంసీ ఇలా నాలుగు రకాల పరిపాలనా విభాగాలు ఉండటంతో సహకారం సరిగ్గా అందక ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. హైదరాబాద్‌ను అంతర్జాతీయ నగరంగా తయారుచేయడంతోపాటు రాష్ట్రాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడానికే 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌ను తీసుకొచ్చామని చెప్పారు. అవుటర్ రింగ్ రోడ్డు లోపలనే దాదాపు 2100 స్కోయర్ కిలోమీటర్ల ప్రాంతంలో 1 కోటీ 34 లక్ష?ల జనాభా ఉందనీ తెలిపారు. వివిధ జిల్లాలు, రాష్ట్రాలు, దేశాల నుంచి వచ్చి ఇక్కడ నివసిస్తున్న వీరిందరికీ మౌలిక వసతులు కల్పించడానికి, పరిపాలనా సమన్వయం కోసం 'క్యూఆర్'గా నామకరణం చేసి జీహెచ్ఎంసీని 3 మున్సిపల్ కార్పొరేషన్లుగా ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 నియోజకవర్గాల్లో కంటోన్మెంట్ కారిడార్ ఎలివేటెడ్ నుంచి శామీర్‌పేట మెట్రో విస్తరణ పనులతో సహా అన్ని పనులూ పూర్తి చేస్తామన్నారు. గండిపేట నుంచి గాంధీ సరోవర్ వరకు మూసీ ఫేజ్1 మొదటి విడతగా పని చేస్తున్నామనీ, ఫేజ్ 2లో నాగోల్ నుంచి గౌరెల్లి వరకు 100 రోజుల్లో మూసీ ప్రక్షాళన పనులను ప్రారంభిస్తామని చెప్పారు.

# 15న మోగనున్న బడిగంట

**హైదరాబాద్, జూన్ 07:** రాష్ట్రంలోని పాఠశాలల్లో ఈనెల15న బడి గంట మోగనుంది. ఈనెల 12వ తేదీకి బదులు 15న పునః ప్రారంభించనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈమేరకు ఆదివారం విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వేసవి సెలవుల అనంతరం 12న పాఠశాలలు తిరిగి ప్రారంభం కావాల్సి ఉంది. అయితే, ఈనెల 13న రెండో శనివారం, 14న ఆదివారం కావడంతో వేసవి సెలవులు పొడిగించాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఈనెల 12వ తేదీన సెలవు ఇచ్చినందున.. విద్యా సంవత్సరం నష్టపోకుండా జులై 11న రెండో శనివారం తరగతులు నిర్వహించనున్నట్టు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ పేర్కొన్నారు.

# రేవంత్ రెడ్డికి హిట్లరే స్ఫూర్తి : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన ఓ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఉటంకిస్తూ కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు."మీ స్ఫూర్తి హిట్లర్! మీ హంతక ఏజెన్సీ పేరు హైడ్రా! మీరు నియంతలను పూజిస్తూ, కూల్చివేతల గురించి గొప్పగా చెప్పుకుంటున్నారు" అని కేటీఆర్ తన పోస్టులో ఘాటుగా విమర్శించారు. "మేం మీ అంత తెలివైన వాళ్లం కాదు రేవంత్! అందుకే మేం అంబేద్కర్ రాజ్యాంగం, గాంధీజీ దార్శనికత, ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని పాలించాం" అని పేర్కొన్నారు.నిన్న బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, హైడ్రా పేరు వెనుక తనకు స్ఫూర్తి హిట్లర్ అని వెల్లడించారు. హిట్లర్ కు హైడ్రా అనే టీమ్ ఉండేదని, హిట్లర్ ప్రత్యర్థుల పనిబట్టడమే ఆ టీమ్ పని అని పేర్కొన్నారు. రేవంత్ చేసిన ఈ వ్యాఖ్యలపై దుమారం రేగుతోంది.

## "నన్ను ఆపేటోడు తెలంగాణ గడ్డపై పుట్ట లేదు": కిషన్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ఆగ్రహంగా అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడాన్ని ఆయన ప్రస్తావిస్తూ కలలో కూడా రాహుల్ ప్రధాని కాలేరని ఆయన తెలిపారు.

# నేడు ఇండియా జన్‌బంధన్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

చేశాయి. కొన్ని పార్టీలు తమ సొంత కారణాల వల్ల ఈ ప్రత్యేక సమావేశానికి హాజరు కాలేమని తెలిపినట్టు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ తెలిపారు. 'దేశంలో లక్షలాది మంది భారతీయుల ఓటు హక్కును హరించివేస్తున్నారు. ప్రతి రోజు రాజ్యాంగంపై దాడి చేస్తున్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థలతో ప్రతిపక్ష నాయకులపై దాడులు చేయిస్తున్నారు. కోట్లాది మంది ప్రజల జీవనోపాధిని తీవ్రంగా దెబ్బతీస్తున్నారు. ఎడతెరిపి లేకుండా పెరుగుతున్న అలాగే ఆమ్ ఆద్మీ పార్టీ బహిరంగంగానే ఇండియా బ్లాక్‌కి దూరంగా ఉంది. కేరళలో సీపీఐ(ఎం) బీజేపీతో కుమ్మక్కయిందని కాంగ్రెస్ అగ్ర నేతలు చేసిన ఆరోపణలపై సీపీఐ(ఎం) తీవ్ర విమర్శలు చేసింది.ఈ మేరకు సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకి లేఖ కూడా రాశారు. ఆ ఆరోపణలపై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అటువంటి ఆరోపణలు ప్రతిపక్ష కూటమికి ఆధారమైన సహకార స్ఫూర్తికి విరుద్ధ మని పేర్కొన్నారు. ఆ లేఖను మిగిలిన ఇండియా బ్లాక్ పార్టీల నేతలకు కూడా పంపించారు. అయితే సీపీఐ(ఎం) 'ఇండియా జన్‌బంధన్' సమావేశానికి హాజరు కానుంది. సీపీఐ(ఎం) ప్రతినిధిగా ఆ పార్టీ రాజ్యసభ ఉపనేత జాన్ బ్రిట్టాస్ హాజరుకానున్నారు.

# నిటి ఆయోగ్ సమావేశానికి తమిళనాడు సీఎం

**• ఢిల్లీకి రెండోసారి..**




**చెన్నై, జూన్ 07:** ఢిల్లీలో జరగనున్న నిటి ఆయోగ్ సమావేశంలో పాల్గొననున్నట్టు సంబంధిత వర్గాలు ఆదివారం తెలిపాయి. ప్రధాని మోడీ అధ్యక్షతన జూన్ 11న న్యూఢిల్లీలో నిటి ఆయోగ్ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లు హాజరుకానున్నారు. కేంద్రహోంమంత్రి అమిత్ షా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలను విజయ్ కలిసే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి హోదాలో ఢిల్లీలో పర్యటించడం ఇది రెండవసారి. జాతీయ రాజధానిలో తన మొదటి పర్యటనలో విజయ్ ప్రధాని మోడీతో సమావేశమయ్యారు.రాష్ట్రవ్యాప్తంగా జల్ జీవన్ మిషన్ 2.0 (ఉయిర్ నీర్ ఇయక్కం)ను అమలు చేసేందుకు తమిళనాడు ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంతో ఈ నెల 2వ తేదీన ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకున్న సంగతి తెలిసిందే. తమిళనాడు ముఖ్యమంత్రి, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీ.ఆర్. పాటిల్ సమక్షంలో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ వర్చువల్ సంతకాల కార్యక్రమంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.తమిళనాడు వ్యాప్తంగా తాగునీటి మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి, గృహాలకు సురక్షితమైన, సరిపడా తాగునీటిని నిరంతరాయంగా అందించడానికి ఈ ఒప్పందం ఒక ముఖ్యమైన ముందడుగని అధికారిక ప్రకటన తెలిపింది.

# దార్శనిక దేవాలయాలుగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు

**బోనకల్,జూన్ 07:** రాష్ట్రంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు కేవలం భవనాలు కావని, అవి రేపటి తరాన్ని ఉజ్వలంగా తీర్చిదిద్దే 'దార్శనిక దేవాలయాలు' అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అభివర్ణించారు. విద్యకు ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం పరిధిలోని బోనకల్ మండల పరిధిలోని లక్ష్మీపురంలోని ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదివారం పరిశీలించారు.

**నాణ్యతతో.. వేగంగా పూర్తి చేయాలి**

నాణ్యతతో వేగంగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ దశలో ఉన్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలలోని భవన సముదాయాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కాలినడకన తిరుగుతూ క్షుణ్ణంగా పరిశీలించారు. జూనియర్ హాస్టల్, జూనియర్, సీనియర్ విభాగాలు, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ నిర్మాణ ప్రగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు వేదికలుగా నిలిచే మెకానికల్, సైన్స్, మ్యాథమెటిక్స్, కంప్యూటర్ ల్యాబ్ భవనాల పనులను ప్రత్యేకంగా పరిశీలించారు. పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించకుండా, నిబంధనల ప్రకారం అత్యుత్తమ ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. పనులను మరింత వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని అధికారులు, కాంట్రాక్టర్ ను ఆదేశించారు.

**ఆలోచనే ఒక పెట్టుబడి!**

విద్య కోసం ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి.. కేవలం వ్యయం కాదు, అది రాబోయే భవిష్యత్ తరాలను శక్తివంతంగా నిర్మించడం కోసం పెట్టే అద్భుతమైన పెట్టుబడి అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ?లక్ష్మీపురం స్కూల్ ఆవరణ అంతా తిరుగుతూ పనుల ప్రగతిని స్వయంగా అంచనా వేసిన డిప్యూటీ సీఎం. సైన్స్, మ్యాథ్స్, కంప్యూటర్, మెకానికల్ ల్యాబ్ భవనాల నిర్మాణ నాణ్యతపై అధికారులకు కీలక సూచనలు.

గడువులోగా పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సదరు కాంట్రాక్టర్ కు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర, టి డబ్ల్యూ ఐ డి సి ఈఈ జనగాం బుగ్గయ్య, డి ఈ నాగేశ్వర చారి, మండల తహసిల్దార్ చల్లూరి సుధాకర్, ఏఈ బోయిన నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కర్నాటి రామకోటేశ్వరరావు, గోవిందాపురం ఎల్, లక్ష్మీపురం సర్పంచులు మందా కరుణ, మర్రి సిలువ, ముష్టికుంట్ల సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

# ఇది ట్రైలర్ మాత్రమే!.. లేకుంటే ఆందోళనలు ఉధృతం: అభిజీత్ దీప్కే

**• వారంలోగా మంత్రి ప్రధాన్ దిగిపోవాల్సిందే**



**న్యూఢిల్లీ, జూన్ 07:** కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా, ఇతర డిమాండ్లతో శనివారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద తాము నిర్వహించిన ఆందోళన కేవలం ట్రైలర్ మాత్రమేనని, మంత్రి దిగేపోయే వరకు ఆందోళన కొనసాగుతుందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే పేర్కొన్నారు. సీజేపీ ఆధ్వర్యంలో తొలిసారిగా జరిగిన నిరసనకు పెద్దయెత్తున తరలి వచ్చిన తల్లిదండ్రులు, వారి పిల్లలు, ఆందోళనకారులు, విద్యార్థులు, నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 'నిన్నటి ఆందోళనకు వేలాది మంది హాజరై చరిత్ర సృష్టించారు. ఐక్యంగా ఉంటే బొద్దింకలు ఏమన్నా చేయగలవని జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన ఆందోళన ద్వారా ప్రభుత్వానికి ఒక ట్రైలర్ చూపించాం' అని ఆయన ట్వీట్ చేశారు.

# తెలంగాణ హక్కులు ఏపీకి తాకట్టు

(మొదటి పేజీ తరువాయి)

చెప్పిన 194 కలిపితే 1005 టీఎంసీలు పున:పంపిణీ కింద సంక్రమిస్తాయి. అలాగే మరో45 టీఎంసీల నీటిని తెలంగాణకు ఇచ్చే విషయం ట్రిబ్యునల్ తేల్చబోతున్నది. మొత్తంగా 1050లో కనిష్టంగా 700 టీఎంసీలు రాబోతున్నాయి. ముఖ్యమంత్రి మాత్రం 90 టీఎంసీలకు ఎన్ఓసీ ఇవ్వండి అన్ని నీళ్లు విడిచిపెట్టుకుంటం అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల వల్ల నీటి వాటాల్లో తెలంగాణకు అన్యాయం జరగనుంది" అని హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. గోదావరిలో కేటాయించిన 968 టిఎంసీలు, కృష్ణాలో రానున్న 1050 టీఎంసీల నీటికి సంబంధించిన ప్రాజెక్టుల క్లియరెన్స్ పూర్తయిన తర్వాతనే నదుల అనుసంధానం ప్రక్రియ గురించి మాట్లాడాలన్నారు.గతంలో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశాల్లో తాము కావేరి అనుసంధానానికి అనుకూలమనీ, అయితే ఇచ్చంపల్లి లేదా, సమ్మక్క బ్యారేజీ ద్వారా తరలించాడానికి మాత్రమే ఒప్పుకున్నామని చెప్పారు. ఇంటర్ లింకేజిలో నీటిని తరలించే క్రమంలో స్థానిక రాష్ట్రానికి 50 శాతం వాటా ఉంటుందనీ, దాన్ని తెలంగాణకు ఇవ్వకుండా ఉండేందుకు పోలవరం నుంచి నేరుగా తరలించే కుట్రకు రేవంత్‌రెడ్డి సహకరిస్తున్నారని విమర్శించారు. తెలంగాణలో ఉన్న 8 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు పోరాడాలని సూచించారు. ఏపీ నీటి దోపిడిపై ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమానికి శ్రీకారం చుడుతామని హెచ్చరించారు.

**301 టీఎంసీల నష్టం...** రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నీటి విధానం వల్ల గోదావరి, కృష్ణాలో మొత్తం 301 టీఎంసీలు నష్ట పోతామని హరీశ్‌రావు అన్నారు. "గోదావరి నీటి వాటా 968 టీంసీలో 828 టీఎంసీలకు టెక్నికల్ అడ్వైజరీ కమిటీ (టీఏసీ) అనుమతించింది. మరో 139 టీఎంసీల అనుమతులు పెండింగ్ లో ఉన్నాయి. ఒక్కసారి పోలవరం-కావేరి లింక్ అయిన తర్వాత గోదావరిపై తెలంగాణ ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులను కేంద్రం అనుమంతించదు. కేడబ్ల్యూడీటీ ముందు రెండు రాష్ట్రాలు నీటి వాటాలపై తమ వాదనలు ఇప్పటికే వినిపించాయి. త్వరలో అవార్డు రానున్న సందర్భంలో తెలంగాణ తొందరపడి పాలమూరుకు ఎన్‌వోసీ ఇస్తే పోలవరానికి ఒప్పు కోవడమంటే కృష్ణాలో 90 టీంసీలపై హక్కులు కోల్పోవాల్సి ఉంటుంది" అని హరీశ్‌రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవగాహన లేకుండా నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. గోదావరి కావేరీ లింక్ ప్రాజెక్టుకు, పాలమూరుకు లింక్ పెట్టడమంటే తెలంగాణ జల హక్కులను కాలరాయడమే అవుతుందన్నారు.

# సంగారెడ్డిలో ఫిక్సింగ్ రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

నీళ్లు, నిధులు, నియామకాల కోసం అని, కానీ సింగూరు ప్రాజెక్టు 15 సంవత్సరాలుగా కుంగిపోతోందని తెలిపారు. హైదరాబాద్‌కు నీరు అందించడంతోపాటు 60 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్న ఈ ప్రాజెక్టును పట్టించుకోలేదని ఆరోపించారు. తెలంగాణ మొట్టమొదటి ఇరిగేషన్ శాఖ మంత్రి హరీశ్ రావు ఇక్కడ నుండే ప్రాతినిధ్యం వహిస్తున్నారని, సింగూరును పూర్తిగా పట్టించుకోకపోవడం వల్లే ప్రస్తుతం అది కుంగిపోయి ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. జహీరాబాద్‌కు బుల్లెట్ ట్రైన్ విషయమై రఘునందన్ రావు నోరు మెదపడం లేదన్నారు. ఆందోల్‌లో ఒక మంత్రి బావమరిది 200 ఎకరాల భూమిని కబ్జా చేసినా అడిగే నాథుడే లేదని, పటాన్‌చెరు ఎమ్మెల్యే అసలు ఏ పార్టీలో ఉన్నారో కూడా ప్రజలకు తెలియడం లేదని అన్నారు. మన ప్రాంతాన్ని ప్రేమించే ప్రాంతీయ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమని, టీఆర్ఎస్ పార్టీని ప్రజలు తమ 'ఇంటి పార్టీ'గా ఆదరించాలని కోరారు.

**'పాంచ జన్యం' పేరిట హామీలు**

తెలంగాణలో టీఆర్ఎస్ అధికారంలోకి రాగానే పాంచ జన్యం పేరుతో ఉచిత విద్య, వైద్యం అందిస్తామని, వ్యవసాయానికి ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక ఆఫీసర్లను నియమిస్తామని, యువతకు 4 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని కవిత హామీ ఇచ్చారు. ఉపాధి కోసం రూ.2 లక్షల నుంచి రూ.20 కోట్ల వరకు బ్యాంకుతో సంబంధం లేకుండా సహాయం అందిస్తామన్నారు. సామాజిక న్యాయం పాటిస్తామని తెలిపారు. ప్రయివేట్ పాఠశాలల్లో ఫీజుల మోత మోగిపోతుందని తెలిపారు. ఈ హామీలపై నేనిచ్చిన మాట తప్పితే తెల్లాపూర్ శిలాశాసనం వద్ద కట్టేసి రాళ్లతో కొట్టండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఇన్‌చార్జి బాలయ్య, నాయకులు కరుణాకర్, నితిన్, శ్రీకాంత్, పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి




**అమరావతి,జూన్ 07:** ఏపీలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి చెందారు. సామర్లకోటకు చెందిన సత్యనారాయణ ( 45 ), అరుణకుమారి ( 40 ) ద్విచక్రవాహనంపై సొంత ఊరుకు వెళ్తుండగా కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చేబ్రోలు వద్ద లారీ ఢీకొంది. దీంతో ద్విచక్రవాహనంపై ఉన్న దంపతులిద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి మృతదేహాలను ఆసుపత్రికి తరలించారు.

# నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి

- ఐసా విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షురాలు బుర్ర స్వాతి




**భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూన్ 07(పీపుల్స్ న్యూస్)**
జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రవేట్ స్కూల్ లపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఐసా) జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అధ్యక్షురాలు బుర్ర స్వాతి అన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా స్కూలు పేద ప్రజలను మోసం చేస్తూ విద్యార్థులు ఆకర్షించే దానికోసం వారి ఫ్లెక్సీలలో హోర్డింగ్స్ లో స్కూల్ పేర్లతో పాటు ఐఐటి జేఈఈ నీట్ సివిల్స్ మెడికల్ ఫౌండేషన్స్ లాశీటూ పదాలను ఉపయోగిస్తున్నారని వాటి పేరు మీద ఫీజులు అధిక మొత్తంలో వసూలు చేయొచ్చని దౌర్జన్యంగా ధైర్యంగా పేద ప్రజలను మోసం చేసేందుకు కొన్ని ప్రైవేటు స్కూలు సంగ్రామ విచారణ జరిపి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ నెలలో పాఠశాల ప్రారంభమయం అయ్యేలోపు జూన్ 12వ తారీకు లోపు ఈ పదాలను తొలగిస్తూ పాంప్లెట్స్ గాని ఫ్లెక్సీలు గాని లేకుండా చూసుకోవాలని లేనిపక్షంలో ఆ పేర్లను ఉపయోగిస్తున్న ప్రైవేట్ స్కూల్లో ముందు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని ఆమె హెచ్చరించారు దీనిలో ఐసా విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి బందు సుజాత తదితరులు పాల్గొన్నారు

# గాండ్ల కుల జిల్లా అధ్యక్షునిగా పిల్లలమర్రి శ్రీనివాస్





**వెంకటాపూర్ (రామప్ప) ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 07(పీపుల్స్ న్యూస్)**
ములుగు జిల్లా అఖిల గాండ్ల తెలికుల సంఘం(ఏ జీ టీ ఎస్) జిల్లా అధ్యక్షునిగా నర్సాపూర్ గ్రామానికి చెందిన పిల్లలమర్రి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం పాలంపేట గ్రామంలో గల ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం, యునెస్కో గుర్తింపు పొంది ప్రముఖ క్షేత్రంగా విరాజిల్లుతున్న రామప్ప దేవాలయం గార్డెన్ లో జిల్లా కులస్తులందరూ సమావేశమై జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. (ఏ జి టి ఎస్) రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బొల్లెపల్లి అన్నపూర్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లలమర్రి రాము ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలలో గాండ్ల కుల సంఘానికి ప్రధాన కార్యదర్శిగా గనిశెట్టి రాజు, కార్యనిర్వాహక అధ్యక్షులుగా సర్వ వెంకయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల అభివృద్ధి కోసం తమ శాయా శక్తుల కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిల్లలమర్రి శివ, సతీష్, సమ్మయ్య, భద్రయ్య శ్రీనివాస్ ,భిక్షపతి, సర్వ సాంబయ్య ,రాజు, శివుడు, శీలం ఉమా, స్రవంతి. జగదాంబ, స్వరూప, హాసిని, అక్షయ్, శ్రీధర్, పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన మండల బిజెపి పార్టీ అధికార ప్రతినిధి సూరేపల్లి జ్ఞానరత్నం 65వ పుట్టినరోజు వేడుక.



**ఖమ్మం /జూన్ 07/(పీపుల్స్ న్యూస్ )**
ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామానికి చెందిన నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధికార ప్రతినిధి మరియు పైనంపల్లి గ్రామానికి ఎంపీటీసీగా,సర్పంచిగా పోటీ చేసినటువంటి సూరేపల్లి జ్ఞానరత్నం యొక్క 65 పుట్టినరోజు వేడుక కేక్ కటింగ్ తో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు సూరేపల్లి జ్ఞానరత్నంను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అపరమేధావి దివ్యమూర్తి, ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు, పైనంపల్లి మాజీ మొదటి వార్డ్ మెంబర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిద్దెల గురునాథం, కవి సామ్రాట్ చిలకబత్తిన వీరబాబు,ది రిహాబ్లేషన్ ఆఫ్ గౌతమ్ చక్రవర్తి సొసైటీ వ్యవస్థాపకులు కట్టెకోల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు అండగా నిలిచిన మంత్రి సీతక్క









**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 07 (పీపుల్స్ న్యూస్)**
ములుగు మండలం పంచోత్కులపల్లి గ్రామానికి చెందిన ఆగబోయిన నిరోష వడదెబ్బతో మృతి చెందగా, ఆమె కుమారులు రిషి, అభి అనాథలయ్యారు. 2019లో తండ్రి శోభన్ కూడా మృతి చెందడంతో చిన్నారులు దిక్కులేని స్థితిలో ఉన్నారు. వారిని రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ (సీతక్క) పరామర్శించి రూ.25 వేల ఆర్థిక సహాయం అందించారు. మిషన్ వాత్సల్య పథకం కింద నెలకు రూ.4 వేల చొప్పున సహాయం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో పాటు గురుకుల పాఠశాలలో విద్యాభ్యాసానికి అన్ని ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగా కళ్యాణి ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# డ్రంకన్ అండ్ డ్రైవ్లో 152 మంది అరెస్టు


MALKAJGIRI POLICE COMMISSIONERATE
TRAFFIC ENFORCEMENT - WEEKLY REPORT (31.05.2026 TO 06.06.2026)
AN INTEGRATED EFFORT TO IMPROVE ROAD SAFETY AND ENSURE SEAMLESS TRAFFIC MOVEMENT

| S.No | VIOLATION TYPE | No of Challans Imposed |
|---|---|---|
| 1 | Cell Phone Driving | 1054 |
| 2 | Triple Riding | 1922 |
| 3 | Over Speed | 1343 |
| 4 | Signal Jump | 934 |
| 5 | Wrong Side Driving | 8039 |
| 6 | Unauthorized Parking's/ Obstruction of carriage way | 13915 |

"Drunk driving is a killer disease."

DRUNK & DRIVE CASES

| S.No | Police Station | Booked Cases |
|---|---|---|
| 1 | Alwal Tr PS | 19 |
| 2 | Trimulgherry Tr PS | 16 |
| 3 | Begumpet Tr PS | 31 |
| 4 | Gopalapuram Tr PS | 30 |
| 5 | Malakjgiri Tr PS | 12 |
| 6 | Jawaharnagar Tr PS | 8 |
| 7 | LB Nagar Tr PS | 15 |
| 8 | Vanasthalipuram Tr PS | 0 |
| 9 | Uppal Tr PS | 0 |
| 10 | Kushaiguda Tr PS | 21 |
| 11 | Ghatkesar Tr PS | 0 |
| | GRAND TOTAL | 152 |

A TOTAL OF (332) DD CASES WERE DISPOSED AND (04) RESPONDENTS WERE SENTENCED TO JAIL IN LAST WEEK.

CONTACT US: 8712662999 https://malkajgiripolice.telangana.gov.in/ @MKJTRAFFIC

**మల్కాజిగిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, జూన్ 7 (పీపుల్స్ న్యూస్) :**
వారాంతంలో మద్యం తాగి వాహనం నడపడంపై మల్కాజ్‌గిరి ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీ నిర్వహించారు, దీని ఫలితంగా (152) మంది నేరస్థులను అరెస్టు చేశారు.ద్విచక్ర వాహనాలు: 134,త్రిచక్ర వాహనాలు: 02, నాలుగుచక్ర వాహనాలు: 16, నేరస్థులను వారి రక్తంలో ఆల్కహాల్ గాఢత స్థాయిల ఆధారంగా వర్గీకరించారు. 137 మంది నేరస్థుల బీఏసీ స్థాయిలు 36 ఎం.జీ /100 ఎంఎల్ నుండి 200 ఎంజీ /100 ఎంఎల్ వరకు ఉన్నాయి, (11) మంది నేరస్థుల బీఏసీ స్థాయిలు 201 ఎంజీ/100 ఎంఎల్ నుండి 300 ఎం.జీ /100 ఎంఎల్ వరకు ఉన్నాయి. 04 మంది నేరస్థుల బీఏసీ స్థాయిలు 300 ఎంజీ /100 ఎంఎల్ కంటే ఎక్కువగా ఉన్నాయి. నేరస్థు లందరినీ న్యాయస్థానం ముందు హాజరుపరుస్తారు. మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరమని మల్కాజ్‌గిరి పోలీసులు పునరుద్ఘాటిస్తున్నారు. ఎవరైనా మద్యం సేవించి వాహనం నడుపుతూ ప్రాణాంతక ప్రమాదానికి కారణమైతే, అటువంటి వ్యక్తులపై భారతీయ న్యాయ సంహిత, 2023లోని సెక్షన్ 105 (హత్యగా పరిగణించబడని నేరపూరిత నరహత్య) కింద కేసు నమోదు చేయబడుతుంది. ఈ సెక్షన్ కింద గరిష్ట శిక్ష జరిమానాతో పాటు 10 సంవత్సరాల జైలు శిక్ష విధించారు.




# ప్లాస్టిక్ వాడకం మా గ్రామంలో నిషేధిస్తున్నాం

- గాంధీనగర్ గ్రామ సర్పంచ్ బానోత్, నిర్మల వెంకన్న







**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 07 (పీపుల్స్ న్యూస్)**
ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం గాంధీనగర్ గ్రామపంచాయతీలో ఆదివారం ఉదయం ఏడు గంటలకు గ్రామస్తులతో కలిసి గ్రామ సర్పంచ్ బానోత్,నిర్మల వెంకన్న గ్రామంలో ప్లాస్టిక్ విరుదాలను సేకరించి డంపింగ్ కి యాడ్ తరలించారు అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ మా గ్రామంలోని యువకులు మహిళలు వివిధ కమిటీల అధ్యక్ష కార్యదర్శులు నాయకులు తో కలిసి ఈరోజు ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించామని మేము ప్రతిజ్ఞ చేసాం గ్రామంలో ప్లాస్టిక్ వాడకం నిషేధిస్తున్నామని గతంలోనే బాల్య వివాహ రహిత గ్రామంగా అధికారులు గుర్తించారని ఆ ఉత్సాహంతో గ్రామంలో మరిన్ని మంచి కార్యక్రమాలు చేసి అందరికీ ఆదర్శంగా నిలుస్తామని సర్పంచ్ అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, వల్లపు మహేష్, వార్డు సభ్యులు, మాలోత్ శంకర్, కూరాకుల సురేష్, రామావత్ సంధ్యా బిక్షపతి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బానోతు వెంకన్న, కార్యదర్శి రామావత్ బిక్షపతి, ఆరోగ్య కమిటీ అధ్యక్షులు ఐలయ్య, కార్యదర్శి వెంకన్న, వాటర్ కమిటీ అధ్యక్షుడు కిరణ్, విద్యా కమిటీ అధ్యక్షులు బెల్లి సురేష్, పర్యావరణ పరిరక్షణ కమిటీ అధ్యక్షులు బానోత్ ఖాసీం గ్రామ పెద్దలు, బానోత్ బాలు, లావుడియా బాలు, కొంపెల్లి శ్రీను, పల్లె మల్లయ్య, బానోతు జోగ్య, భూక్య రాజేందర్ లాడియా జింతు, తేజావత్ బన్ను, కొంపెల్లి అశోక్, బాలవికాస ప్రతినిధులు, వినయ్ శంకర్ గ్రామపంచాయతీ సిబ్బంది .

# మానవత్వానికి అంతర్జాతీయ గుర్తింపు

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ప్రముఖ న్యాయవాది పాండు వలబోజుకు గౌరవ డాక్టరేట్
- పేదల సేవ -- దివ్యాంగుల సంక్షేమం
- విద్యార్థుల భవిష్యత్తు కోసం అంకితభావంతో చేసిన కృషికి అమెరికా విశ్వవిద్యాలయం అరుదైన సత్కారం



**బాలానగర్ జూన్ 08 ( పీపుల్స్ న్యూస్)**
సమాజ సేవకు అంకితమైన వ్యక్తులకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు లభించడం అరుదైన విషయం. అలాంటి అరుదైన గౌరవాన్ని కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ప్రముఖ న్యాయవాది, సామాజిక కార్యకర్త పాండు వలబోజు అందుకున్నారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, పేదల సంక్షేమం, దివ్యాంగుల పునరావాసం, పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఆయన చేస్తున్న విశేష సేవలను గుర్తించిన అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రానికి చెందిన స్ప్రింగ్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఇటీవల నిర్వహించిన ప్రత్యేక పట్టాభిషేక కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రతినిధులు డాక్టరేట్ పట్టాను అందజేసి పాండు వలబోజు ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు విద్యావేత్తలు, సామాజికవేత్తలు, ప్రజాప్రతినిధులు ఆయన సేవలను కొనియాడారు.

**-- సేవే లక్ష్యంగా సాగుతున్న జీవన ప్రయాణం.....**
న్యాయవాదిగా వృత్తి నిర్వహిస్తున్నప్పటికీ, సమాజ సేవనే జీవిత ధ్యేయంగా ఎంచుకున్న పాండు వలబోజు ఎన్నో సంవత్సరాలుగా పేదలు, నిరుపేదలు, దివ్యాంగులు, విద్యార్థులకు అండగా నిలుస్తున్నారు. ఆయన సేవా కార్యక్రమాలు వేలాది కుటుంబాల్లో ఆశాజ్యోతిని వెలిగిస్తున్నాయి. దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు శారీరక, మానసిక అంగవైకల్యాలతో బాధపడుతున్న పిల్లలు, వృద్ధులకు వైద్య సహాయం అందించడమే కాకుండా కృత్రిమ అవయవాలు, వీల్‌చైర్లు, నిత్యావసర వస్తువులు అందిస్తూ వారి జీవితాల్లో కొత్త ఆశలు నింపుతున్నారు. ఆర్థిక ఇబ్బందులతో చికిత్సకు దూరమవుతున్న వారికి సహాయం చేస్తూ నిజమైన మానవతావాదిగా గుర్తింపు పొందారు. పేద విద్యార్థుల విద్యకు చేయూత "పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదు" అనే సంకల్పంతో వందలాది మంది ప్రతిభావంతులైన విద్యార్థుల ఉన్నత విద్య ఆర్థిక సహాయం అందిస్తున్నారు. ఫీజులు, పుస్తకాలు, హాస్టల్ ఖర్చులు భరిస్తూ వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నారు.

**-- ఉచిత న్యాయ -- సహాయంతో న్యాయానికి అండ....**
న్యాయవాదిగా తన అనుభవాన్ని పేదలు, బాధితుల కోసం వినియోగిస్తూ ఉచిత న్యాయ సలహాలు, న్యాయ సహాయం అందిస్తున్నారు. న్యాయం కోసం పోరాడే వారికి ధైర్యం నూరి పోస్తూ న్యాయవాద వృత్తికి మరింత గౌరవం తీసుకొస్తున్నారు.

**-- తెలుగు రాష్ట్రాల్లో హర్షాతిరేకం.....**
పాండు వలబోజుకుఅంతర్జాతీయ గౌరవ డాక్టరేట్ లభించడంపై తెలుగు రాష్ట్రాల్లోని పలువురు ప్రముఖులు, న్యాయవేత్తలు, సామాజిక విశ్లేషకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఆనందం వ్యక్తం చేశారు. సమాజ సేవకు అంకితమైన వ్యక్తికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు రావడం గర్వకారణమని పేర్కొన్నారు."పాండు లాంటి నిస్వార్థ సేవకుడికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం తెలుగు జాతికే గర్వకారణం. ఈ గౌరవం ఆయన సేవా బాధ్యతను మరింత పెంచుతుంది. భవిష్యత్తులో మరింత మంది అవసరమైన వారికి ఆయన చేయూత అందించాలని ఆకాంక్షిస్తున్నాం" అని పలువురు ప్రముఖులు అభినందించారు. 'ఈ గౌరవం నా సేవలకు లభించిన గుర్తింపు' -- డాక్టర్ పాండు వలబోజు గౌరవ డాక్టరేట్ అందుకున్న సందర్భంగా డాక్టర్ పాండు వలబోజు గారు భావోద్వేగంగా స్పందించారు. "ఈ డాక్టరేట్ నా వ్యక్తిగత విజయానికి కాదు, సమాజ సేవకు లభించిన గుర్తింపు. అమెరికా స్ప్రింగ్ యూనివర్సిటీ ఇచ్చిన ఈ గౌరవం నా బాధ్యతను మరింత పెంచింది. సమాజంలో ఆకలి, అజ్ఞానం, అణచివేత లేని రోజే నిజమైన ఆనందం. నా శ్వాస ఉన్నంత వరకు పేదలు, దివ్యాంగులు, బాధితుల కోసం సేవ చేస్తూనే ఉంటాను" అని అన్నారు. అలాగే బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు ఆశీస్సులు, ప్రోత్సాహంతోనే తాను మరింత ఉత్సాహంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నానని తెలిపారు. సమాజ సేవకు ప్రపంచ వేదికపై గౌరవం

**-- పాండు వలబోజుకు దక్కిన గౌరవ డాక్టరేట్ -- సేవా స్ఫూర్తికి**
అంతర్జాతీయ ముద్ర.....పేదల పక్షాన నిలబ డుతూ, దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నిం పుతూ, విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ సాగుతున్న పాండు వలబోజు సేవలకు లభించిన ఈ గౌరవ డాక్టరేట్ కేవలం వ్యక్తిగత గుర్తింపు మాత్రమే కాదు... సమాజ సేవకు ప్రపంచ స్థాయిలో దక్కిన అరుదైన గౌరవంగా నిలిచిపోనుంది.

# సైబరాబాద్ లో వీకెండ్--స్పెషల్ డ్రంక్ డ డ్రైవ్‌లో 284 మందిపై కేసులు



**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 7 (పీపుల్స్ న్యూస్) :**
సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారని సైబరాబాద్ ట్రాఫిక్ ఎడీసీపీ ట్రాఫిక్ ×, జి హన్మంతరావు తెలిపారు. ఈ డ్రైవ్‌లో భాగంగా 284 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. 247 ద్విచక్ర వాహనదారులు, 03 ఆటోలు,34 కార్లు, 00 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే 223 మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య,- 33 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, - 28 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత --2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది. గత వారం లో 164 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి. 02 మందికి జరిమానా, జైలు శిక్ష, 16 మందికి జరిమానా, సోషల్ సర్వీస్,146 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బాధ్యతగా తీసుకొని చేయాలి

**- అడ్డగుట్ట మాజీ కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మీ శ్రీనివాస్.**



**అడ్డగుట,జూన్ 7 ( పీపుల్స్ న్యూస్) :**
ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బాధ్యతగా తీసుకొని చేయాలని అడ్డగుట్ట మాజీ కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మీ శ్రీనివాస్ అన్నారు. సికింద్రాబాద్ ఎమ్మెల్యే తిగుళ్ల పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు అడ్డగుట్ట మాజీ కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి కార్పొరేటర్ కార్యాలయం వద్ద ఎస్ఐఆర్ పై రివ్యూ మీటింగ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ప్రసన్నలక్ష్మి, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ పరిశీలకులు రాజు సుందర్, రాజేందర్ ల చేతుల మీదుగా పార్టీశ్రేణులకు ఎన్యుమరేషన్ ఫారాలను అందజేశారు. అనంతరం మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ అర్హులైన ప్రజల ఓట్లు తొలగిపోకుండా జాగ్రత్త తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పరిశీలకులు రాజు సుందర్, రాజేందర్, నాయకులు లింగాని శ్రీనివాస్, నక్కమధు, సత్తయ్య గౌడ్, మనోహర్, మహమ్మద్, శ్యాం సన్ , నరేష్, నర్సింగ్, వసంత, మల్లేష్, దేవయ్య, శ్రీరాములు, చందర్ , అల్లా బక్షీ, శ్రీరామ్ నాయక్, గోపి,సురేందర్, రమేష్ , శివ కుమార్, మొగిలయ్య, సుధాకర్, రాజు, శ్రీశైలం, సతీష్, రమా, మహేశ్వరి, వరలక్ష్మి, చిన్న, రజిని, పాల్గొన్నారు.

# పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా మౌళిక వసతుల విస్తరణ

- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- విద్యుత్ డిమాండ్ పెరిగినా రాష్ట్రంలో ఎక్కడా కోతలు లేవు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మరిన్ని ఉపకేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధం
- 2030 నాటికి 20 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తే లక్ష్యం
- రాష్ట్రంలో 85 గ్రామాలను సోలార్ గ్రామాలుగా అభివృద్ధి
- చేస్తాం గిరిజనుల భూములకు సోలార్ పంప్ సెట్ ఏర్పాటు
- ఖమ్మం పాకబండలో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి, మంత్రి తుమ్మల







**ఖమ్మం/ జూన్ 07/(పీపుల్స్ న్యూస్ )**
ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి ఆదివారం ఖమ్మం నగరంలోని పాకబండ వద్ద నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ (ఎన్‌పీడీసీఎల్) ఆధ్వర్యంలో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా విద్యుత్ ఉపకేంద్రంలోని కంట్రోల్ రూమ్, ఆధునిక పరికరాలను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రికి అధికారులు సాంకేతిక వివరాల ను వివరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ ఉపకేంద్రాన్ని నిర్మించడం జరిగిందని, కంట్రోల్ రూమ్ నుంచే నిర్వహించే విధంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంతో పోలిస్తే ఖమ్మం జిల్లాలో విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరిగినప్పటికీ వ్యవసాయం, పరిశ్రమలు, గృహ అవసరాలు సహా అన్ని రంగాలకు ఎలాంటి కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. మూసీ పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీ, పరిశ్రమలు, ఫార్మాసిటీ, డేటా సెంటర్లు, వ్యవసాయ రంగ విస్తరణ వంటి కారణాలతో భవిష్యత్తులో విద్యుత్ అవసరాలు మరింత పెరుగుతాయని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీ రంగంపై ప్రత్యేక దృష్టి సారించి 2030 నాటికి 20 వేల మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పనిచేస్తోం దన్నారు. రాష్ట్రంలోని 85 గ్రామాలను పూర్తిస్థాయి సోలార్ గ్రామాలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, బోనకల్ మండలంలో సోలార్ ఆధారిత విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. గిరిజనుల భూముల సాగుదారులకు ఇందిరా గిరి జల వికాస పథకం క్రింద సుమారు 6 లక్షల ఎకరాలకు సోలార్ పంపుసెట్ల ఏర్పాటు కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగా విద్యుత్ రంగాన్ని బలోపేతం చేస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. గత రెండున్నర సంవత్సరాల్లో సుమారు 3,500 మెగావాట్ల మేర డిమాండ్ పెరిగినా రాష్ట్రంలో ఎక్కడా విద్యుత్ కోతలు విధించలేదన్నారు. దేశవ్యాప్తంగా విద్యుత్ కొరత పరిస్థితులు ఉన్నప్పటికీ తెలంగాణలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా కొనసాగుతోందని పేర్కొన్నారు. ఖమ్మం నగరం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో అవసరమైన మేరకు కొత్త విద్యుత్ ఉపకేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా ప్రతిపాదనలు పంపితే వెంటనే పరిశీలించి మంజూరు చేస్తామని చెప్పారు.
రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా కొనసాగుతుందని, రాష్ట్రంలోని 30 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ప్రభుత్వం ప్రతి నెల 1150 కోట్ల భారీ మొత్తంలో సబ్సిడీ అందిస్తోందన్నారు. రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేక రైతు డిస్కం ఏర్పాటు దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఉచిత విద్యుత్‌పై జరుగుతున్న దుష్ప్రచారాలను రైతులు నమ్మవద్దని సూచించారు. గ్రామాల్లో విద్యుత్ వైర్లు, స్తంభాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించిన ఉప ముఖ్యమంత్రి, ప్రమాదాలకు ఆస్కారం లేకుండా లూజ్ వైర్లను వెంటనే బిగించే చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ శాఖ కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని, దేశంలో ఎక్కడా లేనివిధంగా కోటి రూపాయల ప్రమాద బీమా కల్పించామని తెలిపారు.
రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూలి ఖమ్మం నగరం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మరిన్ని ఉపకేంద్రాలు, ట్రాన్స్‌మిషన్ లైన్లు, డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థలను బలోపేతం చేయాలని అధికారులను సూచించారు. అభివృద్ధి పనులకు ఆటంకంగా ఉన్న విద్యుత్ స్తంభాల తరలింపును వేగవంతం చేయాలని ఆదేశించారు. రోడ్లు, భవనాలు, విద్యుత్, మున్సిపల్, నీటిపారుదల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి పనులు మరింత వేగంగా పూర్తవుతాయని తెలిపారు. ప్రభుత్వ ఆధీనంలో ఖాళీగా ఉన్న భూముల్లో సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుపై కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ ఖాదర్ బాబా, ఎన్పిడిసియల్ ఎస్ఈ శ్రీనివాస చారి, మాజీ మేయర్ పూనుకొల్లు నీరజ, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# డ్రంకన్ డ్రైవ్ లో 422 మందిపై కేసులు నమోదు

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 7 (పీపుల్స్ న్యూస్) :**
రోడ్డు భద్రతను పటిష్టం చేయడంలో భాగంగా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ విభాగం రెండు రోజుల పాటు మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. ఈ ప్రత్యేక తనిఖీలలో మొత్తం 422 మంది వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు.వీరిలో ద్విచక్ర వాహనదారులు: 347, త్రిచక్ర వాహనదారులు: 33, నాలుగు చక్రాల వాహనదారులు: 42, బి.ఎ.సి ఆధారంగా నమోదైన కేసుల సంఖ్య30 - 509151 - 100176101 - 15073151 - 20040201 - 25019251 - 30010300 కన్నా ఎక్కువ 13, మొత్తం 422మద్యం సేవించి వాహనాలు నడిపే నిబంధనల ఉల్లంఘనల పట్ల ఏమాత్రం ఉపేక్షించేది లేదని , ఈ ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. రోడ్డు ప్రయాణికులందరూ హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులకు సహకరించవలసిందిగా అభ్యర్థించారు.

# ఘనంగా జ్ఞానమాల కార్యక్రమాలు





**హైదరాబాద్, జూన్ 7 (పీపుల్స్ న్యూస్):**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కిసర సర్కిల్ లోని బండ్లగూడ, దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న రాజీవ్ గృహకల్ప లో దళిత, కార్మిక, మాలమహానాడు సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జ్ఞానమాల కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహాలకి పూల మాలా అలంకారం చేసి ఉపన్యాసించారు. అదేవిదంగా వారు పదవి వచ్చిన సందర్భంగా ఘనంగా సన్మానించారు.

# గొల్కొండ కోటకు సమీపంలోని 'నయా ఖిల్లా'ను చూసొద్దామా - ప్రత్యేక ఆకర్షణగా 500 ఏళ్ల నాటి మహావృక్షం



**హైదరాబాద్**: పర్యటించాలనుకునే టూరిస్టులకు మొదటగా గుర్తుకు వచ్చేది గోల్కొండ కోట. ఎవరైన కోట అందాలు, నిర్మాణం, ఎత్తును చూసి విస్తుపోక మానరు. దీనికి సమీపంలో ఉన్న కటోరాహౌస్?, తారామతి – బారాదరి, కుతుబషాహీ టూంబ్స్ చాలా మందికి తెలుసు. కానీ దీనికి 2 కి.మీ. దూరంలో ఎంతో ఆహ్లాదకర వాతావరణంలో ఉన్న 'నయా ఖిల్లా' ఒకటి ఉందని చాలా మందికి తెలియదు. నయాఖిల్లా అంటే 'కొత్తకోట' అని అర్థం. దేశవిదేశాల నుంచి విచ్చేస్తున్న సందర్శకులు నయా ఖిల్లా సొగసును చూడకుండానే వెళ్లిపోతున్నారు. మరి నయాఖిల్లాను ఎవరు, ఎందుకోసం ఏర్పాటు చేశారు, ఖిల్లా ప్రత్యేకతలేంటో తెలుసుకుందాం రండి.ఇక్కడి మహావృక్షంలో పది మంది పడతారు : నయా ఖిల్లాలో 500 ఏళ్ల నాటి బూరుగు వృక్షం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. దీనిని 'హథియాన్ కా జాడ్?' అని పిలుస్తారు. దేశ సంచారం చేసే మౌల్వీలు దీనిని మెడాగాస్కర్? నుంచి తీసుకువచ్చి, ఇక్కడ నాటారని చరిత్రకారులు చెబుతారు. ఈ బూరుగు మహావృక్షం 26 మీటర్ల చుట్టుకొలతను కలిగి ఉంది. ఇందులోని కాండం లోపల సుమారుగా 10 మంది పట్టేలా విశాలమైన స్థలం ఉంది. చాలా మంది పర్యాటకులు ఈ వృక్షంలోకి వెళ్లి వస్తుంటారుఇక్కడ సమాధులూ ఉన్నాయి : సుల్తాన్ ఇబ్రహీం కుతుబ్‌షా పాలించే కాలంలో ప్రసిద్ధి చెందిన ఉర్దూ లేఖకుడు ముల్లాఖయాలీ 1569లో ఓ మసీదును నిర్మించాడు. 1550 నుంచి 1561 కాలంలో మంత్రిగా ఉన్న ముస్తఫాఖాన్ మరో మసీదును 1561 నుంచి 1562 కాలంలో కట్టించాడు. ఈ మసీదు దీర్ఘచతురస్త్రాకారంలో ఉంటుంది. ఇందులో మూడు సమాధులు ఉన్నాయి. ఔరంగజేబు గోల్కొండ కోటపై దాడి చేసిన సమయంలో కోట బలహీనంగా ఉందని భావించిన రాజు అబ్దుల్లా కుతుబ్?షా గ్రహించాడు. భవిష్యత్తులో రాబోయే దాడుల నుంచి రక్షణగా 'నయాఖిల్లా'ను నిర్మించారు.ఫిరంగి పడిపోయింది : నయా ఖిల్లా దగ్గర ఉన్న చారిత్రకమైన ఫిరంగి భారీ వర్షాల కారణంగా కిందపడింది. ఈ ఫిరంగి కుతుబ్? షాహీ కాలం నాటిదని చరిత్రకారులు చెబుతారు. క్రీ.శ. 1687లో ఔరంగజేబు ఈ ఫిరంగిని ఉపయోగించాడని చరిత్ర చెబుతోంది. దీనిని పంచలోహాలతో తయారు చేశారు. ఇది చాలా బరువుగా ఉంటుంది. ఫిరంగి కిందపడిన తర్వాత పురావస్తు శాఖ అధికారులు బురుజును పునరుద్ధరించారు.గోల్కొండ కోటకు రక్షణగా నయాఖిల్లా : గోల్కొండ కోటకు అవసరమైన రక్షణను కల్పించడానికి కుతుబ్?షాహీ ఏడో రాజు సుల్తాన్? అబ్దుల్లా కుతుబ్‌షా నయాఖిల్లాను నిర్మించడం జరిగింది. నయాఖిల్లా మొత్తం 105 ఎకరాల విస్తీర్ణంలో ఉంటుంది. ఈ ప్రాంతం కేంద్ర పురావస్తు శాఖ ఆధ్వర్యంలో ఉంది. దీనిని హైదరాబాద్ గోల్ఫ్?క్లబ్ సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు. అయితే లోపలికి వెళ్లకుండా సెక్యూరిటీ అడ్డుకుంటారని పర్యాటకులు ఆవేదన చెందుతున్నారు. కానీ అధిక సంఖ్యలో పర్యాటకులు వస్తే గోల్ఫ్? ఆడడానికి ఇబ్బందులు వస్తాయని భద్రతా సిబ్బంది అడ్డుకుంటున్నారని తెలుస్తోంది.నయాఖిల్లాకు ఎలా వెళ్లాలంటే : నయా ఖిల్లాకు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అనుమతి ఉంది. ఇక్కడికి వెళ్లడానికి అక్టోబర్? నుంచి మార్చి నెలలు చాలా అనుకూలంగా ఉంటాయి. మెహదీపట్నం నుంచి టోలిచౌకి మీదుగా సులభంగా వెళ్లవచ్చు. నయాఖిల్లా గోల్ఫ్ క్లబ్ పక్కనే ఉంటుంది. గోల్కొండ కోటలో చప్పట్లు కొడితే కొండపైన దర్బార్ వినిపిస్తాయి. శత్రువుల కదలికలు తెలుసుకోవడానికి ఈ ధ్వని టెక్నాలజీని అప్పట్లో వాడేవారు.

# అరుణాచలానికి కొత్త రైళ్లు - ఆధ్యాత్మిక యాత్ర మరింత ఈజీ



**హైదరాబాద్**:తమిళనాడులో ప్రసిద్ధ శైవ క్షేత్రం 'అరుణాచలం'. అక్కడ కొలువుదీరిన మహాశివుడిని దర్శించుకోవాలని శివ భక్తులు ఎంతగానో కోరుకుంటారు. కానీ రైళ్ల అందుబాటు సరిగ్గా లేకపోవడం, ఎక్కువ గంటలు ప్రయాణం చేయడంతో చాలా మంది ప్రజలు ఇబ్బంది పడుతుంటారు. వీటన్నింటికి చెక్ పెట్టేలా దక్షిణ మధ్య రైల్వే చర్లపల్లి నుంచి ప్రత్యేక, రెగ్యులర్ రైళ్లను ప్రవేశపెట్టింది. ఆ వివరాలేంటో తెలుసుకుందాంతెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లోని తెలుగు ప్రజలు ఎంతగానో ఆరాధించే తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం దర్శనం ఎంతగా ఎదురు చూస్తారో, అరుణాచల క్షేత్రాన్ని సందర్శనం కోసం అంతే పరితపిస్తుంటారు. హైదరాబాద్ నుంచి అరుణాచలం వెళ్లే భక్తుల ప్రయాణాన్ని సులభతరం చేయడానికి దక్షిణ మధ్య రైల్వే చర్లపల్లి టెర్మినల్ నుంచి ప్రత్యేక, రెగ్యులర్ రైళ్లను ప్రవేశపెట్టింది. ప్రస్తుతం చర్లపల్లిస్టేషన్? అభివృద్ధి, అక్కడి నుంచి వెళ్లే రైళ్లతో భక్తులకు అనేక ప్రయోజనాలు చేకూరుతున్నాయి.గతంలో రైళ్లు ఇలా ఉండేవి : అప్పట్లో సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ నుంచి అరుణాచలానికి వెళ్లే రైళ్లు అందుబాటులో లేవు. దీనివల్ల ప్రయాణికులు మొదట తిరుపతి రైళ్లు. కాచిగూడ నుంచి మధురై, కాచిగూడ నుంచి నాగర్?కోయిల్ వరకు ప్రత్యేకంగా రైళ్లు మాత్రమే అందుబాటులో ఉండేవి. దీనివల్ల 'పౌర్ణమి గిరిప్రదక్షిణ' చేసే సమయాల్లో టికెట్లు దొరకడం చాలా కష్టంగా ఉండేది. దీంతో దక్షిణ మధ్య రైల్వే చర్లపల్లి స్టేషన్ నుంచి అరుణాచలం మీదుగా చర్లపల్లి నుంచి తిరుచిరాపల్లి ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్ నుంచి కన్యాకుమారి ఎక్స్‌ప్రెస్‌ను అందుబాటులోకి తెచ్చింది. దీనివల్ల తిరుపతి, అరుణాచలం, శ్రీరంగం క్షేత్రాలను సందర్శించే సువర్ణావకాశం లభిస్తుంది.హైదరాబాద్‌లోని ఈ ప్రాంతాలకు సులభతరం : చర్లపల్లి నుంచి వెళ్లే ప్రత్యేక రైళ్లు సుమారుగా 15 గంటల్లోనే అరుణాచలానికి చేరుకుంటున్నాయి. పాత కనెక్టింగ్ మార్గాలతో పోలిస్తే ప్రస్తుతం ప్రయాణ సమయం భారీగా తగ్గింది. తక్కువ కాలంలోనే అరుణాచలాన్ని చేరుకోగలుగుతున్నారు. సికింద్రాబాద్, కాచిగూడ స్టేషన్లపై ఒత్తిడి తగ్గుతుంది. హైదరాబాద్?కు తూర్పున ఉన్న ఉప్పల్?, ఈసీఐఎల్, మల్కాజ్‌గిరి ప్రాంతాల్లో ఉన్నవారికి అరుణాచలం లాంటి ఆధ్యాత్మిక ప్రయాణాలు మరింత సులభతరం అవుతాయి.అరుణాచలం టూ రామేశ్వరం టూర్ ప్యాకేజీ : దేశంలో చూడదగ్గ ప్రదేశాల్లో అరుణాచలం ఒకటి. ఆలయాలతో పాటుగా ఎంజాయ్? చేయడానికి చాలా ప్రదేశాలుంటాయి. తమిళనాడులోని పలు ప్రాంతాలను చూడడానికి ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్? టూరిజం కార్పొరేషన్? భారత్? గౌరవ్? టూరిస్ట్? రైలు ద్వారా 'దివ్య దక్షిణయాత్ర విత్ అరుణాచలం' పేరుతో టూర్? ప్యాకేజీని తీసుకువచ్చింది. ఇందులో మొత్తం 9 రోజుల ప్యాకేజీ ఉంటుంది. ఈ ప్యాకేజీ ద్వారా తమిళనాడులోని పుణ్యక్షేత్రాలతోపాటుగా వివిధ ప్రదేశాలను దర్శించే అవకాశం ఉంటుంది.ప్రధాన క్షేత్రాలైన అరుణాచలం, చిదంబరం, తంజావూర్, తిరుచ్చి, రామేశ్వరం, మధురై, కన్యాకుమారి వంటివి చూడవచ్చు. ఈ రైళ్లు రెండు తెలుగు రాష్ట్రాల మీదుగా ప్రయాణిస్తుంది. సికింద్రాబాద్?, చర్లపల్లి, జనగామ, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, మధిర, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రైల్వేస్టేషన్లలో రైలు ఎక్కవచ్చు. టూర్? పూర్తయ్యాక ఆయా స్టేషన్లలో దిగవచ్చు.

# రాష్ట్ర స్థాయి మహిళా భద్రత అవగాహన కార్యక్రమాలు













**హైదరాబాద్ కమిషనరేట్ , క్రైమ్ బ్యూరో జూన్ 7 (పీపుల్స్ న్యూస్):** ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక” (99 రోజుల ప్రచారం) లో భాగంగా, మహిళా భద్రతా విభాగం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన మహిళా భద్రత అవగాహన ప్రచారంలో భాగంగా ఆదివారం హైదరాబాద్‌లోని యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ , ఉమెన్ ఌ చైల్డ్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఉమెన్ ఌ చైల్డ్ సేఫ్టీ వింగ్ డీసీపీ , ఏహెచ్‌టీయూ ఌ జేబీ యూనిట్ ఏసీపీ ల ప్రత్యక్ష పర్యవేక్షణలో బోరబండ బస్తీ ,రహ్మత్ నగర్,ఉస్మానియా జనరల్ హాస్పిటల్,చౌమహల్లా ప్యాలెస్ లలో ఈ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమం సందర్భంగా, లింగ సమానత్వం, బాలల భద్రత, మహిళలు, బాలలపై జరుగుతున్న వివిధ రకాల హింసల వంటి ముఖ్యమైన అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించారు. వీటితో పాటు సైబర్ నేరాల పట్ల, సోషల్ మీడియాను ఉపయోగించేటప్పుడు తీసుకోవలసిన భద్రతా జాగ్రత్తల గురించి బృందం ప్రజలకు వివరించింది. అంతేకాకుండా, మానవ అక్రమ రవాణా వల్ల కలిగే ప్రమాదాలు మరియు వాటి నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎలాంటి భయం లేకుండా సంఘటనలపై ఫిర్యాదు చేయాలని ప్రజలను ప్రోత్సహిస్తూ, అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లు పోలీస్ అత్యవసర సేవలు: 100 / 112, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్: 1930, చైల్డ్ హెల్ప్‌లైన్: 1098 మొదలైన వాటి గురించి ప్రజలకు సమగ్ర సమాచారం అందించారు.

# చేప ప్రసాదం” పంపిణీ కార్యక్రమంలో భాగంగా నేడు ట్రాఫిక్ మళ్లింపులు

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 7 (పీపుల్స్ న్యూస్) :** నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరగనున్న “చేప ప్రసాదం” పంపిణీ కార్యక్రమ సందర్భాన్ని పురస్కరించుకుని, వేదిక పరిసర ప్రాంతాల రోడ్లపై మోస్తరు ట్రాఫిక్ రద్దీ ఏర్పడే అవకాశం ఉంది. ప్రయాణికుల భద్రతను నిర్ధారించడానికి, ట్రాఫిక్ ప్రవాహం సజావుగా, ఎలాంటి అంతరాయం లేకుండా సాగేలా చూడటానికి ఈ నెల 08న ఉదయం 06:00 గంటల నుండి తేదీ జూన్ 09రాత్రి 8:00 గంటల వరకు ట్రాఫిక్ మళ్లింపులు అమలులో ఉంటాయని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. వాహనదారుల ఇబ్బంది లేని ప్రయాణం కోసం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ పరిసరాలలో , దానికి ఆనుకుని ఉన్న జంక్షన్లలో స్థానిక పరిస్థితిని బట్టి అవసరమైన మేరకు ట్రాఫిక్ మళ్లింపులు, వాహనాలు దిగే స్థలాలు మరియు పార్కింగ్ ఏర్పాట్లు చేయబడతాయి: నాలుగు చక్రాల వాహనదారులు నాంపల్లి వైపు నుండి చేప ప్రసాదం కోసం నాలుగు చక్రాల వాహనాలలో వచ్చే ప్రజలు తమ వాహనాలను గృహకల్ప, గగన్ విహార్ ఌ చంద్ర విహార్‌లలో పార్క్ చేయాలి. అనంతరం అక్కడ నుండి కాలినడకన ఎగ్జిబిషన్ గ్రౌండ్ గేట్ నెం. 2 వైపునకు వెళ్లాల్సి ఉంటుంది. ఎం.జె. మార్కెట్ వైపు నుండి బస్సులు/వ్యాన్లలో వచ్చే ప్రజలు గాంధీ భవన్ బస్ స్టాప్ వద్ద దిగాలి. అలాగే నాంపల్లి వైపు నుండి వచ్చే బస్సులు/వ్యాన్లలోని వారు గృహకల్ప బస్ స్టాప్ వద్ద దిగి, అక్కడ నుండి ఎగ్జిబిషన్ గ్రౌండ్ గేట్ నెం. 2 వైపునకు వెళ్లాలి. వీఐపీ కార్ పాస్ హోల్డర్స్ ఎం.జె. మార్కెట్ వైపు నుండి వచ్చే వీఐపీ కార్ పాస్ హోల్డర్లు గాంధీ భవన్ వైపునకు వెళ్లి, అదాబ్ హోటల్ లేన్ వద్ద ఎడమ మలుపు తీసుకుని గేట్ నెం. 1 మరియు సి.డబ్ల్యు.సి (జఔజ) గేట్ మీదుగా వీఐపీ ఎంట్రీ గేట్ వైపునకు వెళ్లాలి. నాంపల్లి వైపు నుండి వచ్చే వీఐపీ కార్ పాస్ హోల్డర్లు గాంధీ భవన్ వద్ద “యు” (ఖ-ుబతీఅ) టర్న్ తీసుకుని, గేట్ నెం. 1 మరియు సి.డబ్ల్యు.సి గేట్ వైపు ఎడమ మలుపు తీసుకుని వీఐపీ ఎంట్రీ గేట్ వైపునకు వెళ్లాలి. వీరి వాహనాలను వీఐపీ పార్కింగ్ ఏరియాలో పార్క్ చేయాలి. ఎం.జె. మార్కెట్ వైపు నుండి ద్విచక్ర వాహనాలపై వచ్చే వారు తమ వాహనాలను మనోరంజన్ కాంప్లెక్స్ పార్కింగ్ ప్రదేశంలో పార్క్ చేయాలి. నాంపల్లి వైపు నుండి వచ్చే ద్విచక్ర వాహనదారులు తమ వాహనాలను షెజాన్ హోటల్ పక్కన ఉన్న భీమ్‌రావ్ బాడాలో ఎడమవైపున పార్క్ చేయాలి. ఆటోలు దిగే స్థలం చేప ప్రసాదం కోసం ఆటోలలో వచ్చే ప్రజలు దిగడానికి షెజాన్ హోటల్ ఎదురుగా ఏర్పాట్లు చేయబడ్డాయి. ప్రభుత్వ వాహనాలు, బస్సులు మరియు వ్యాన్లను సి.డబ్ల్యు.సి పార్కింగ్‌లో పార్క్ చేయాల్సి ఉంటుంది. ఎం.జె. మార్కెట్ వైపు నుండి వచ్చే వాహనాలను అబిడ్స్, జి.పి.ఓ (ఱూా) నాంపల్లి వైపునకు మళ్లిస్తారు.ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు చేపలను తీసుకొచ్చే మత్స్యశాఖ వాహనాలను మరియు హెచ్.ఎమ్.డబ్ల్యు.ఎస్ నీటి ట్యాంకర్లను గేట్ నెం. 3 ద్వారా అనుమతిస్తారు.చెల్లుబాటు అయ్యే పాసులు కలిగి ఉండి, ఆహార సామగ్రిని తీసుకువెళ్లే స్వచ్ఛంద సంస్థల వాహనాలను గేట్ నెం. 3 నుండి అనుమతిస్తారు.ఎం.జె. బ్రిడ్జ్ , బేగం బజార్ ఛత్రి వైపు నుండి నాంపల్లి వైపు వెళ్లే సాధారణ ట్రాఫిక్‌ను అలాస్కా (ూశ్రీఖంఎఖ) వద్ద దారుస్సలాం, ఏక్ మినార్ మొదలైన ప్రాంతాల వైపునకు మళ్లిస్తారు.ప్రైవేట్ ట్రావెల్స్ , భారీ వాహనాలను ఎం.జె. మార్కెట్ వద్ద జి.పి.ఓ వైపునకు, ఏ.ఆర్. పెట్రోల్ పంప్ వద్ద జి.పి.ఓ వైపునకు మళ్లిస్తారు. ప్రైవేట్ ట్రావెల్స్ మరియు భారీ వాహనాలను ఎం.జె. మార్కెట్ నుండి తాజ్ ఐలాండ్ వైపునకు, అలాగే తాజ్ ఐలాండ్ నుండి ఎం.జె. మార్కెట్ వైపునకు అనుమతించరు. రోడ్డు ప్రయాణికులందరూ పైన పేర్కొన్న ట్రాఫిక్ మళ్లింపులను గమనించి, తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాల్సిందిగా కోరుతున్నాము. ట్రాఫిక్ సమాచారం యొక్క తాజా అప్‌డేట్ల కోసం మా అధికారిక సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లైన హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ఫేస్‌బుక్ పేజీ ట్విట్టర్/ఎక్స్ హ్యాండిల్ (ఏన్ణూ) లను ఫాలో అవ్వగలరు. ప్రయాణంలో ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా, ప్రయాణ సహాయం కోసం దయచేసి మా ట్రాఫిక్ హెల్ప్‌లైన్ నంబర్ 9010203626 కు కాల్ చేయవచ్చు.

# సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రి రికార్డు - 10 వేలకు పైగా బ్రెయిన్ ట్యూమర్ సర్జరీలు విజయవంతం

**సికింద్రాబాద్:** కిమ్స్ హాస్పిటల్స్ సికింద్రాబాద్ మరో ప్రతిష్ఠాత్మక మైలురాయిని అధిగమించింది. 10వేలకు పైగా బ్రెయిన్ ట్యూమర్ సర్జరీలను విజయవంతంగా చేశామని వెల్లడించింది. అంతర్జాతీయ బ్రెయిన్ ట్యూమర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రోబోటిక్ డిజిట్ మైక్రోస్కోప్?ను కిమ్స్ గ్రూఫ్ ఆఫ్ హాస్పిటల్స్ సీఎండి డా.భాస్కర్ రావు ఆవిష్కంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో అందుబాటులోకి వస్తున్న ఆధునిక పరికరాలతో శస్త్రచికిత్సలు చేయడం సులభత రమవు తుందన్నారు. రోగులు కూడా త్వరగా కోలుకుంటున్నారని చెప్పారు. టెక్నాలజీలో వేగం రోగులకు సౌకర్యంగా మారుతుందన్నారు. రోబోటిక్ డిజిటల్ మైక్రోస్కోప్ ద్వారా మెదడులోని, వెన్నుముకల్లోని సమస్యలకు పూర్తిగా చెక్ పెట్టవచ్చన్నారు.బ్రెయిన్ మీద తీవ్ర ప్రభావం : ఈ కాలంలో




ప్రధానంగా యువత స్మార్ట్ లైఫ్‌కి అలవాటు పడ్డారని కిమ్స్ గ్రూఫ్ ఆఫ్ హాస్పిటల్స్ సీఎండి డా.భాస్కర్ రావు అన్నారు. దీంతో శారీరక శ్రమ కరవైందని చెప్పారు. గంటల తరబడి ఫోన్లు, టీవీలు, ల్యాప్‌టాప్‌లు వాడుతున్నారని తెలిపారు. సమయపాలన లేకుండా పనులు చేయడం, హియర్ ఫోన్లు పెట్టుకొని పెద్ద శబ్దాలతో పాటలు వినడం లాంటివి చేస్తున్నారన్నారు. ఇవీ బ్రెయిన్ మీద తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇక బ్రెయిన్ కోసం కిమ్స్ హాస్పిటల్స్ సికింద్రాబాద్‌లో గామా నైఫ్ రేడియో సర్జరీ వంటి ఆధునిక సాంకేతికత అందు బాటులో ఉందని వెల్లడించారు. ప్రారంభ దశలోనే గుర్తించి విజయవంతంగా చికిత్స చేయడం సాధ్యమవుతోందని చెప్పారు. ఇప్పటి వరకు పదివేలకు పైగా బ్రెయిన్ ట్యూమర్లకు విజయవంతంగా ల అందించామని వెల్లడించారు.తలనొప్పిపై చిన్న చూపు వద్దు : మారుతున్న జీవనశైలిలో భాగంగా అనేక రకమైన వ్యాధులు ప్రజల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నాయని సీనియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డా. మానస్ పాణిగ్రాహి పేర్కొన్నారు. మనకు తరచుగా తలనొప్పి వస్తుంటే సాధారణమేగా అని మనం వదిలేస్తామని అన్నారు. .

## ప్రపంచంలో భారతీయులకే అతితక్కువ ధరకే వంటగ్యాస్



**న్యూ ఢిల్లీ :** దేశంలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధర ను పెంచడాన్ని కేంద్ర ప్రభుత్వం సమర్థించుకుంది. అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే భారత్‌లో అత్యంత సరసమైన ధరకు అందుబాటులో ఉందని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అంతర్జాతీయ మార్కెట్లతో పోలిస్తే భారతీయ వినియోగదారులకు గ్యాస్ చాలా తక్కువ ధరకు అందుతోందని వెల్లడించింది. పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభం కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో ఎల్‌పీజీ ధరలు భారీగా పెరగడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం వివరిం చింది. అంతర్జాతీయ మార్కెట్లో ధరలు పెరిగినప్పటికీ దేశీయ వినియోగదారులపై పూర్తి భారం మోపడం లేదని కేంద్రం పేర్కొంది. దిల్లీలో సాధారణ వినియోగదారుడు ప్రస్తుతం గృహ వినియోగ సిలిండర్‌కు రూ.942 చెల్లిస్తున్నప్పటికీ, మార్కెట్ ఆధారిత వాస్తవ ధరతో పోలిస్తే దాదాపు రూ.700 తక్కువగా ఉందని తెలిపింది. ఈ వ్యత్యాసాన్ని ప్రభుత్వం, ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థలు భరిస్తున్నాయని వెల్లడించింది. 14.2 కిలోల సిలిండర్ సరఫరా వ్యయం రూ.1,600కు మించి ఉందని తెలిపింది. ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద ఉన్న వినియోగదారులకు ప్రతి సిలిండర్‌పై రూ.300 నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. సంవత్సరానికి తొలి నాలుగు రీఫిల్లుల వరకు ఈ ప్రయోజనం వర్తిస్తుందని పేర్కొంది. ఈ సబ్సిడీ విధానంలో ఎలాంటి మార్పులు చేయలేదని స్పష్టం చేసింది. ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లోనే తక్కువ ధరలు భారత్‌లో గృహ వినియోగ సిలిండర్ ధరలు పొరుగు దేశాలు, అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే తక్కువగా ఉన్నాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. పాకిస్థాన్‌లో సిలిండర్ ధర రూ.1 ,046, నేపాల్‌లో రూ.1,207, బంగ్లాదేశ్‌లో రూ.1,225, శ్రీలంకలో రూ.1,241గా ఉండగా, అమెరికాలో రూ.1,755, ఆస్ట్రేలియాలో రూ.1,765, కెనడాలో రూ.2,411 వరకు ఉన్నట్లు వివరించింది. వినియోగదారులు ఇంధన పొదుపు పద్ధతులను అనుసరించి సబ్సిడీ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని మంత్రిత్వ శాఖ సూచించింది. ఈ గణాంకాలు భారతీయ కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న మద్దతును ప్రతిబింబిస్తున్నాయని కేంద్రం పేర్కొంది. పెరిగిన అండర్‌రికవరీగత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి గృహ వినియోగ ఎల్?పీజీపై మొత్తం అండర్ రికవరీ రూ.60 వేల కోట్లకు చేరిందని కేంద్రం వెల్లడించింది. అంతకుముందు సంవత్సరం ఇది రూ.41,338 కోట్లుగా ఉండేదని తెలిపింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ రంగ చమురు సంస్థలకు పరిహారంగా కేంద్ర మంత్రివర్గం రూ.30 వేల కోట్ల మద్దతును ఆమోదించినట్లు వివరించింది. పశ్చిమాసియా సంక్షోభం సమయంలో కూడా దేశంలో ఎక్కడా గ్యాస్ కొరత తలెత్తకుండా చర్యలు చేపట్టినట్లు కేంద్రం తెలిపింది. దేశీయ ఎల్?పీజీ ఉత్పత్తిని 32,000 నుంచి 52,000 మెట్రిక్ టన్నులకు పెంచినట్లు పేర్కొంది. అలాగే అమెరికా, కెనడా, అల్జీరియా వంటి ప్రత్యామ్నాయ దేశాల నుంచి కూడా సరఫరా వనరులను విస్తరించినట్లు వెల్లడించింది. ఆసుపత్రులు, విద్యాసంస్థలు వంటి ప్రాధాన్య రంగాలకు సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. హర్మూజ్ సంక్షోభం ప్రభావంభారత్ అవసరమైన ఎల్?పీజీలో దాదాపు 60 శాతం దిగుమతులపై ఆధారపడుతోంది. దిగుమతి వ్యయం ప్రధానంగా సౌదీ అరాంకో ప్రకటించే సౌదీ కాంట్రాక్ట్ ప్రైస్ (సీపీ) ఆధారంగా నిర్ణయిస్తారు. ఫిబ్రవరి 2026లో టన్ను ఎల్?పీజీ ధర 543 డాలర్లుగా ఉండగా, హర్మూజ్ జలసంధి అంతరాయాల అనంతరం ఏప్రిల్‌లో అది 775 డాలర్లకు చేరింది. ప్రస్తుతం జూన్ నాటికి టన్నుకు 790 డాలర్ల స్థాయికి పెరిగింది. అంటే నాలుగు నెలల్లోనే సుమారు 46 శాతం పెరుగుదల నమోదైంది.

## ఆ వార్తల్లో వాస్తవం లేదు.. నన్నెవరూ రాజీనామా చేయమనలేదు



**బెంగాల్:** తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ కోసం ఎంపీ పదవికి రాజీనామా చేయాలని పార్టీ తనను కోరినట్లు వస్తున్న వార్తలపై మాజీ క్రికెటర్, టీఎంసీ ఎంపీ (యూసుఫ్ పఠాన్ స్పష్టతనిచ్చారు. ఆ వార్తల్లో ఏమాత్రం వాస్తవం లేదని ఆయన కొట్టిపారేశారు. తననెవరూ రాజీనామా చేయమని కోరలేదని చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. గత కొంతకాలంగా సోషల్ మీడియాలో ఒక వార్త వైరల్ అవుతోందని పఠాన్ అన్నారు. బెర్హంపూర్ లోక్‌సభ స్థానానికి తాను రాజీనామా చేస్తున్నానని, తద్వారా మమతా బెనర్జీ అక్కడ నుంచి పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోందని, కానీ అందులో నిజం లేదని పేర్కొన్నారు. ఈ విషయంపై మమతా బెనర్జీ తనతో ఎప్పుడూ చర్చించలేదని, పార్టీలోని ఏ ఒక్క నాయకుడు కూడా తనను రాజీనామా చేయమని అడగలేదని, ఈ ప్రచారం పూర్తిగా అవాస్తవమని యూసుఫ్ పఠాన్ కొట్టిపారేశారు. ఈ మేరకు ఆయన ఈ విషయాన్ని ఓ వీడియోలో పేర్కొన్నారు. మమతా బెనర్జీకి, యూసుఫ్ పఠాన్‌కు మధ్య భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ మధ్యవర్తిత్వం వహించారన్న ఆరోపణలు కూడా వచ్చాయి. ఆ ఆరోపణలను ఇప్పటికే గంగూలీ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన అధికారిక ప్రకటన విడుదల చేశారు.

## టాస్మాక్‌లో భారీగా అవకతవకలు.. సీఎం విజయ్ కీలక ఆదేశాలు.



**చెన్నై, జూన్ 7:** తమిళనాడు స్టేట్ మార్కెటింగ్ కార్పొరేషన్ (టాస్మాక్)లో చోటుచేసుకున్న అవకతవకలపై తమిళనాడు ముఖ్యమంత్రి జోసఫ్ విజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. టాస్మాక్ నిధుల లీకేజీ, అనధికారిక వసూళ్లు, పార్టీ ఫండ్ వ్యవహారాలపై కఠిన చర్యలకు ఆదేశించారు. తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారి క్యాబి నెట్ సమావేశం నిర్వహించారు. శుక్రవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో టాస్మాక్‌పై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. మద్యం విక్రయాల ద్వారా వచ్చే ప్రతి రూపాయి కూడా రాష్ట్ర ఖజానాకే చేరేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అనధికారిక 'పార్టీ ఫండ్' వసూళ్ల ద్వారా ప్రతి నెలా దాదాపు 102 కోట్ల రూపాయలు టాస్మాక్ నుంచి దారి మళ్లుతున్నట్లు విజయ్ దృష్టికి వెళ్లింది. గత ఐదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి దాదాపు 1,600 కోట్ల రూపాయలు పక్కదారి పట్టి ఉండవచ్చని ప్రభుత్వ అధికారులు సీఎం విజయ్‌కి తెలిపారు. డీఎంకే ప్రభుత్వం టాస్మాక్‌ను రాజకీయ లబ్ధి కోసం వాడుకుందని చెప్పారు. టాస్మాక్ హోల్‌సేల్, రిటైల్ నెట్‌వర్క్‌లో చాలా కాలం నుంచి నడుస్తున్న అనధికారిక నగదు వసూళ్ల వ్యవస్థల ను తక్షణమే రద్దు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. డీఎంకే హయాంలో సోదాలు..టాస్మాక్‌లో వెయ్యి కోట్ల కుంభకోణం జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో గత ఏడాది (2025) మార్చి 6, 8 తేదీల్లో టాస్మాక్ ప్రధాన కార్యాలయం సహా పలు ప్రాంతాల్లో ఈడీ దాడులు నిర్వహించింది. ఈ దాడులపై తమిళనాడు ప్రభుత్వం, టాస్మాక్.. మద్రాస్ హైకోర్టులో పిటిషన్‌లు దాఖలు చేశాయి. అదే ఏడాది ఏప్రిల్ 23వ తేదీన హైకోర్టు ఈ పిటిషన్లను కొట్టివేసింది. మనీలాండరింగ్ అనేది దేశ ప్రజలపై చేసే నేరంగా మద్రాస్ హైకోర్టు పేర్కొంది. దీంతో ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది.

## 2018 నాటి కాల్పుల కేసులో.. బిహార్ బీజేపీ ఎమ్మెల్యే రాజు కుమార్ సింగ్‌ను దోషిగా తేల్చిన న్యాయస్థానం



**ఢిల్లీ:** ఎనిమిదేళ్ల క్రితం దేశ రాజధాని ఢిల్లీలో.. నూతన సంవత్సర వేడుకల్లో జరిగిన కాల్పుల ఘటనకు సంబంధించిన కోర్టు కీలక తీర్పు ఇచ్చింది. బీహార్‌లోని సాహెబ్‌గంజ్ నియోజకవర్గానికి చెందిన 56 ఏళ్ల బీజేపీ ఎమ్మెల్యే రాజు కుమార్ సింగ్‌యే ఈ కాల్పులకు పాల్పడ్డారని తేల్చింది. ఈక్రమంలోనే ఆయన్ను శనివారం రోజు దోషిగా నిర్ధారించింది. 2018 డిసెంబర్ 31 అర్ధరాత్రి ఒక ఫామ్‌హౌస్‌లో జరిగిన పార్టీలో ఆయన జరిపిన సెలబ్రేషనల్ కాల్పుల కారణంగా అర్చన గుప్తా అనే మహిళ ప్రాణాలు కోల్పోయారు. ఈ కేసును తీవ్రంగా పరిగణించిన ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గాగ్నే.. ఐపీసీ సెక్షన్ 304 పార్ట్ 2 (హత్య కాని నేరపూరిత నరహత్య), అలాగే ఆర్మ్స్ యాక్ట్ నిబంధనల ఉల్లంఘన కింద ఎమ్మెల్యేను దోషిగా తేల్చారు. ఈ కేసులో శిక్షా కాలానికి సంబంధించిన వాదనలు జూన్ 9న జరగనున్నాయి. అసలేం జరిగిందంటే..? ఢిల్లీలోని ఫతేపూర్ బేరి ప్రాంతంలో ఉన్న ఒక ఫామ్‌హౌస్‌లో 2019 డిసెంబర్ 21వ తేదీ అర్ధరాత్రి జరిగింది. అర్ధరాత్రి దాటిన తర్వాత నూతన సంవత్సర స్వాగత వేడుకల్లో భాగంగా జనం డ్యాన్స్ ఫ్లోర్‌పై ఉత్సాహంగా డ్యాన్స్ చేస్తున్నారు. అలాగే ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకుంటూ మురిసిపోతున్నారు. ఈ కిక్కిరిసిన జనసమూహం మధ్యలో నిలబడి రాజు కుమార్ సింగ్ తన వద్దనున్న '0.22 బోర్' పిస్టల్‌తో వరుసగా పలు రౌండ్ల కాల్పులు జరిపారు. ఆ సమయంలో ఆయన కాల్చిన ఒక బుల్లెట్ నేరుగా అర్చనా గుప్తాకు తగలడంతో ఆమె మరణించింది. ఈ విషయం వెలుగులోకి రాగా పోలీసులు ఆయన్ను అరెస్ట్ చేశారు. ఆ తర్వాత ఆయన బెయిల్‌పై విడుదల అయినప్పటికీ.. కేసు విచారణ కొనసాగుతూనే ఉందిఅయితే తాజాగా జరిగిన విచారణలో న్యాయస్థానం రాజు కుమార్ సింగ్‌ను దోషిగా తేల్చింది. అలాగే ఈ కేసుపై న్యాయస్థానం ఏకంగా 97 పేజీల సుదీర్ఘ తీర్పును వెలువరించింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి భారతదేశంలో జరుగుతున్న సెలబ్రేషనల్ కాల్పులపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. "పండుగలు, వేడుకల సమయంలో జరిపే ఇలాంటి కాల్పులు దేశంలో ఒక పెద్ద శాపంగా మారాయి. ఇవి ఎందరో ప్రాణాలను బలిగొంటున్నాయి. ఈ కేసు కూడా అలాంటి ఒక ఘోరమైన విషాదానికి అద్దం పడుతోంది. బీహార్ నుంచి పలుమార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన ఒక బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధి, అత్యంత నిర్లక్ష్యంగా జరిపిన కాల్పులు ఒక నిండు ప్రాణాన్ని తీశాయి" అని కోర్టు వ్యాఖ్యానించింది. నిందితుడిని తప్పించేందుకు భార్యతో పాటు మరో ఇద్దరి సహకారం..!అంతేకాకుండా ఈ కేసులో సాక్ష్యాలను నాశనం చేశారనే ఆరోపణలు ఎదుర్కొన్న ఎమ్మెల్యే భార్య రేణు సింగ్‌తో పాటు రామేంద్ర సింగ్, రాణా రాజేష్ సింగ్‌లను నిర్దోషులుగా ప్రకటిస్తూ విముక్తి కల్పించింది. కాల్పుల అనంతరం డ్యాన్స్ ఫ్లోర్‌పై ఉన్న రక్తపు మరకలను తుడిచివేసి.. ఖాళీ బుల్లెట్ కాట్రిడ్జ్‌లను భర్తకు అందించి అక్కడి నుంచి పారిపోవాల్సిందిగా రేణు సింగ్ కోరినట్లు ప్రాసిక్యూషన్ ఆరోపించింది. అయితే వీరి ముగ్గురిపై నేరాన్ని నిరూపించడానికి బలమైన, పక్కా సాక్ష్యాలను ప్రవేశ పెట్టడంలో ప్రాసిక్యూషన్ విఫలమవడంతో న్యాయస్థానం వారిని నిర్దోషులుగా విడుదల చేసింది.

ఆయుధ లైసెన్స్ నిబంధనల ఉల్లంఘన..

ఎమ్మెల్యే రాజు కుమార్ సింగ్ తన పిస్టల్‌ను కేవలం క్రీడలు, ఆత్మరక్షణ లేదా ప్రదర్శన కోసం మాత్రమే ఉపయోగించాలనే నిబంధనతో లైసెన్స్ పొందారని కోర్టు గుర్తు చేసింది. వినోదం కోసం లేదా వేడుకల్లో కాల్పులు జరపడానికి లైసెన్స్ నిబంధనలు అస్సలు అనుమతించవని, ఆయన ఈ నిబంధనలను బేఖాతరు చేస్తూ చట్టాన్ని ఉల్లంఘించారని ఆర్మ్స్ యాక్ట్ కింద తప్పుబట్టింది.

## రక్షణ, భద్రత, వాణిజ్యంపై ఇండోనేసియాతో విస్తృత చర్చలు



**న్యూ ఢిల్లీ :** రక్షణ, భద్రత, సముద్రయానం, వాణిజ్యం, పెట్టుబడులు, ఆరోగ్యం, ఔషధాలు, ఆహార భద్రత, పర్యాటకం, విద్య సాంస్కృతిక సహ కారం వంటి అంశాలపై ఇండోనేసియా విదేశాంగ మంత్రి సుగియోనోతో విస్తృతమైన చర్చలు జరపనున్నానని కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ వ్యాఖ్యానించారు. గతంలో తాను ఇండోనేసియా అధ్యక్షుడు అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోను కలిసినప్పుడు బహుముఖ ద్వైపాక్షిక సంబంధాలను మరింత అభివృద్ధి చేయడంపై ఆయన అందించిన మార్గదర్శకత్వా న్ని ఎంతో విలువైనదిగా భావించానని చెప్పారు. ఆ పర్యటనలో ప్రధాని మోదీ, ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో మధ్య చాలా ఫలప్రదమైన చర్చలు జరిగాయని వెల్లడించారు. ఈ చర్చలు ఇరు దేశాల సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యానికి మంచి ఊపునిచ్చాయని పేర్కొన్నారు. ఎనిమిదో భారత్–ఇండోనేసియా జాయింట్ కమిషన్ సమావేశం దిల్లీలో జరిగింది. ఈ మీటింగ్‌లో భారత్, ఇండోనేసియా విదేశాంగ మంత్రి మంత్రులు డాక్టర్ ఎస్. జైశంకర్, సుగియోనోలు కీలక అంశాలపై చర్చించారు. "ఎనిమిదో భారత్–ఇండోనేసియా జాయింట్ కమిషన్ సమావేశం కోసం మీకు (సుగియోనో), మీ ప్రతినిధి బృందానికి దిల్లీలో స్వాగతం పలకడం చాలా సంతోషంగా ఉంది. గత నెలలో బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమా వేశం సందర్భంగా మనం కలుసుకునే అవకాశం లభించింది. మీరు మళ్లీ భారతదేశాన్ని సందర్శించడానికి సమయం కేటాయించినందుకు అభినందనలు. నాలుగేళ్ల తర్వాత మళ్లీ భారత్–ఇండోనేషియా జాయింట్ కమిషన్ సమావేశం జరుగుతోంది. ఈ నాలుగేళ్ల కాలంలో ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలు మంచి పురోగతిని సాధించాయి. 2025నాటికి భారత్, ఇండోనేసియా దేశాలు తమ ద్వైపాక్షిక సంబంధాల 75వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నాయి. అలాగే గతేడాది దేశ 76వ గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిగా ఇండో నేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో వచ్చారు. ఆయనకు స్వాగతం పలికే గౌరవం మాకు దక్కింది"––జైశంకర్, భారత విదేశాంగ మంత్రిఈ మీటింగ్ మంచి ఫలితాలను ఇస్తుందని ఆశిస్తున్నా : సుగియోనోప్రధాని నరేంద్ర మోదీ జకార్తా పర్యటనను దృష్టిలో ఉంచుకుని ఈ సమావేశం ఫలప్రదంగా ఉంటుందని, మంచి ఫలితాలను ఇస్తుందని తాను ఆశిస్తున్నానని ఇండోనేసియా విదేశాంగ మంత్రి సుగియోనో వ్యాఖ్యానించారు. తనకు, తన ప్రతినిధి బృందానికి అందించిన ఆప్యాయమైన ఆతిథ్యానికి ధన్యవాదాలు తెలియజేశారు. వాస్తవానికి కొన్ని వారాల క్రితమే తాను దిల్లీ పర్యటనకు వెతుకుతూనే ఉన్నానని చెప్పారు. ఈ పర్యటన మన రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలపరుస్తుందని తాను భావిస్తున్నానని వెల్లడించారు. "త్వరలో భారత ప్రధాని ఇండోనేసియా పర్యటనకు రానున్నారు. ఈ నేపథ్యంలో భారత్, ఇండోనేసియా మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు మేము ఎంతటి ప్రాధాన్యం ఇస్తున్నామో ఈ సమావేశం తెలియజేస్తుంది. ఈ సమావేశం ఫలప్రదంగా ఉంటుందని, అనేక ఫలితాలను ఇస్తుందని ఆశిస్తున్నా. అలాగే జకార్తాలో ప్రధాని మోదీకి స్వాగతం పలికే ఏర్పాట్లకు దోహదపడుతుందని భావిస్తున్నాం. 2022లో జరిగిన గత జాయింట్ కమిషన్ సమావేశం నుంచి ఇరు దేశాలు పరస్పర సహకారంలో సాధించిన పురోగతిని సమీక్షించడానికి, ఉమ్మడి ప్రయోజనాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలను పరిష్కరించడానికి, అలాగే ప్రభోవో సుబియాంటో భారత పర్యటన సందర్భంగా నాయకుల మధ్య జరిగిన సమావేశ ఫలితాలపై తదుపరి చర్యలు తీసుకోవడానికి ఇదొక ముఖ్యమైన సమావేశం" అని సుగియోనో తెలిపారు. భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌తో కలిసి 8వ భారత్–ఇండోనేసియా సంయుక్త కమిషన్ సమావేశానికి సహ–అధ్యక్షత వహించేందుకు ఇండోనేసియా విదేశాంగ మంత్రి సుగియోనో దేశ రాజధాని దిల్లీకి వచ్చారు. భారత్, ఇండోనేసియాల మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పటిష్ఠం చేసే కీలక చర్యల్లో భాగంగా పలు వ్యూహాత్మక రంగాలలో సహకార పరిధిని విస్తరించే లక్ష్యంతో ఇండోనేసియా విదేశాంగ మంత్రి సుగియోనో కీలక ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారని ఒక అధికారిక ప్రకటన వెలువడింది. కాగా, ప్రపంచవ్యాప్తంగా మారుతున్న ప్రాంతీయ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ సమావేశానికి ప్రాధాన్యం ఏర్పడింది.

## రాజకీయాల్లోకి రాఘవ లారెన్స్



**చెన్నై, జూన్ 7:** ప్రముఖ నటుడు, దర్శకుడు రాఘవ లారెన్స్ రాజకీయ అరంగేట్రంపై తమిళనాట జోరుగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) తరపున ఆయన తిరుచ్చి ఈస్ట్ అసెంబ్లీ ఉపఎన్నిక లో పోటీ చేయబోతున్నారంటూ మీడియాలో విస్తృతంగా కథనాలు వస్తున్నాయి. ఈ ప్రచారంపై స్పందించిన అత్యంత కీలకమైన నిర్ణయాన్ని జూన్ 11న ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ స్పందన ద్వారా ఉత్కంఠను మరింత పెంచారు. తమిళనాడులోని 'తిరుచ్చి ఈస్ట్' అసెంబ్లీ నియోజకవర్గానికి త్వరలో ఉపఎన్నిక జరగనుంది. సీఎం విజయ్ రాజీనామాతో ఈ స్థానం ఖాళీ అయ్యింది. ఈ అసెంబ్లీ స్థానానికి జరిగే ఉపఎన్నికలో విజయ్ పార్టీ టీవీకే అభ్యర్థిగా రాఘవ లారెన్స్ బరిలోకి దిగుతారని వార్తలు వెల్లువెత్తాయి. సోషల్ మీడియాతోపాటు ప్రధాన మీడియా ఛానెళ్లలోనూ ఇదే అంశంపై చర్చ జరగడంతో లారెన్స్ రాజకీయ ప్రవేశం ఖాయమనే సంకేతాలు వెలువడ్డాయి. ఈ వార్తలు శ్రుతిమించడంతో రాఘవ లారెన్స్ స్వయంగా ఒక అధికారిక ప్రకటన విడుదల చేశారు. 'గత కొన్ని రోజులుగా తాను తిరుచ్చి ఈస్ట్ ఉపఎన్నికలో పోటీ చేస్తున్నట్లు వస్తున్న వార్తలపై క్లారిటీ కోసం మీడియా మిత్రులు నన్ను సంప్రదిస్తున్నారు. ఈ ఊహాగానాలకు తెరదించడానికే ఈ ప్రకటన చేస్తున్నాను' అని ఆయన తన నోట్‌లో పేర్కొన్నారు. తాను ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ సమర్పణలో వస్తున్న 'బెంజ్' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నానని, ఆ షెడ్యూల్ జూన్ 10తో ముగుస్తుందని స్పష్టంచేశారు. తన ప్రకటనకు ముగింపు ఇస్తూ లారెన్స్ మరింత ఆసక్తిని రేకెత్తించారు. 'షూటింగ్ పూర్తయిన మరుసటి రోజు అంటే జూన్ 11న గురువారం ఉదయం 9:30 గంటలకు మా అమ్మ ఆశీస్సులతో నా జీవితానికి సంబంధించిన ఒక అత్యంత ముఖ్యమైన నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటిస్తా' అని వెల్లడించారు. వరకు ఆగాల్సిందే. ఆయన ప్రకటన కోసం అభిమానులు, రాజకీయ వర్గాలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

## ప్రభుత్వ ఇంజినీర్ ఇల్లీగల్ సామ్రాజ్యం బట్టబయలు!



**భువనేశ్వర్, జూన్ 7:** రూ.6,000 నెల జీతంతో సాధారణ ప్రభుత్వ ఉద్యోగిగా కెరీర్ ప్రారంభించిన ఓ ఇంజినీర్.. అవినీతికి పాల్పడి వందల రెట్లు అక్రమాస్తులు కూడబెట్టాడు. ఒడిశా రాష్ట్ర అవినీతి నిరోధక శాఖజరిపిన దాడుల్లో ఆ ఇంజినీర్ ఇల్లీగల్ సామ్రాజ్యం గుట్టు రట్టయింది. బ్యాంకు లాకర్లలో దాచిపెట్టిన రూ.2 కోట్ల అక్రమ నగదుతోపాటు భారీగా స్థిరాస్తులను అధికారులు గుర్తించారు. ఒడిశాలో ఈ ఏడాది జరిగిన అతిపెద్ద యాంటీ కరప్షన్ ఆపరేషన్లలో ఒకటిగా ఇది నిలిచింది. ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణలతో అవినీతి నిఘా నీడలోకి వచ్చిన ఈ అధికారి పేరు వైకుంఠ నాథ్ బెహెరా ఇతను కంధమాల్ జిల్లా బలిగూడలోని ఐటీడీఏ(విభాగంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్()గా విధులు నిర్వహిస్తున్నాడు. అధికారిక రికార్డుల ప్రకారం. ఇతను 1999లో ఓ సాధారణ జూనియర్ ఇంజినీర్‌గా కేవలం రూ.6,000 నెల జీతంతో ప్రభుత్వ సర్వీసులో చేరాడు. వివిధ గిరిజన అభివృద్ధి సంస్థలు, ఇంజినీరింగ్ విభాగాల్లో పనిచేస్తూ.. ఈ ఏడాది ప్రారంభంలోనే అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా పదోన్నతి పొందాడు. 9 ప్రాంతాల్లో సోదాలు. బయటపడిన ఆస్తులుభువనేశ్వర్‌లోని ప్రత్యేక విజిలెన్స్ కోర్టు జారీచేసిన సెర్చ్ వారెంట్ల ఆధారంగా.. విజిలెన్స్ అధికారులు భువనేశ్వర్, బాలాసోర్, జాజ్‌పూర్, బరిపద, బలిగూడ సహా మొత్తం 9 ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించారు.

## భారత్ ఒక ఆర్థిక శక్తి- దౌత్య మార్గంలోనే సరిహద్దు వివాదానికి పరిష్కారం!



**న్యూ ఢిల్లీ :** భారత్ ప్రపంచ వేదికపై వేగంగా ఎదుగుతున్న ఆర్థిక, సాంకేతిక శక్తిగా నిలిచిందని, అలాంటి భారత్‌తో కలిసి పనిచేయాలని నేపాల్ ఆకాం క్షిస్తోందని ఆ దేశ విదేశాంగ మంత్రి శిశిర్ ఖనాల్ తెలిపారు. రెండు దేశాల సంబంధాలను అభివృద్ధి, వాణిజ్యం, పెట్టుబడులు, కనెక్టివిటీ, ఇంధన భద్రత వంటి అంశాలపై మరింత బలో పేతం చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగు తున్నట్లు చెప్పారు. భారత్‌తో కొనసాగుతున్న సరిహద్దు వివాదాన్ని దౌత్యపరమైన చర్చల దా ్వరానే పరిష్కరించాలని నేపాల్ కోరుకుం టోందని తెలిపారు. ఇరు దేశాలు 'ఓపెన్ హార్ట్ తో ఒకే టేబుల్‌పై కూర్చొని మాట్లాడుకుంటే పరిష్కరించలేని సమస్య ఏదీ ఉండదన్నారు. ఆదివారం దిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'సరిహద్దు ఆవల చూస్తే మాకు ఒక శక్తివంతమైన భారత్ కనిపిస్తోంది. సాంకేతికత, ఆర్థికాభివృద్ధి, వేగవంతమైన అమలు సామర్థ్యంతో ప్రపంచ వేదికపై భారత్ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించింది. అలాంటి ఆశయాలు కలిగిన భారత్‌తో కలిసి పనిచేసేందుకు నేపాల్ సిద్ధంగా ఉంది. భారత్–నేపాల్ సంబంధాలను పాత రాజకీయ విభేదాలు, భౌగోళిక ఉద్రిక్తతల కోణంలో చూడడం మా ప్రభుత్వ లక్ష్యం కాదు. అభివృద్ధి, దౌత్య సహకారం, ప్రజల సంక్షేమం ఆధార ంగానే సంబంధాలను ముందుకు తీసుకెళ్లాలని భావిస్తున్నాం. నేపాల్ ఆర్థిక రూపాంతరం మా ప్రధాన లక్ష్యం. భారత్‌ను మేము స్పష్టమైన దృష్టితో, స్నేహపూర్వక హృదయంతో చూస్తున్నా ం' అని ఖనాల్ పేర్కొన్నారు.' ఫలితాలుగా మార్చాలి'రెండు దేశాల మధ్య గతంలో కుదిరిన ఒప్పందాలు కాగితాలకే పరిమితం కాకుండా ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చేలా అమలు చేయడమే తమ ప్రభుత్వ ప్రాధాన్యమని ఖనాల్ తెలిపారు. రాజకీయ ప్రకటనల కంటే ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చే చర్యలపైనే దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. నేపాల్, భారత్ మధ్య డిజిటల్ ఆర్థిక అనుసంధానంలో కీలక పురోగతి సాధించినట్లు వెల్లడించారు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, నేపాల్ క్లియరింగ్ హౌస్ లిమిటెడ్ మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం కింద సరిహద్దు దాటిన డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ అమలుకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ వ్యవస్థ ద్వారా యూపీఐ తరహా చెల్లింపులు రెండు దేశాల వ్యాపారులు, పర్యాటకులు, సాధారణ పౌరులకు సులభతరం కానున్నాయని పేర్కొన్నారు.

# శ్రీకృష్ణుడు సంచరించిన పుణ్యక్షేత్రాలు- సప్త మోక్ష ధామాల విశేషాలివే!



మన సంప్రదాయం ప్రకారం దేవాలయ సందర్శన అనేది కేవలం పూజలు, ప్రార్థనలకు మాత్రమే పరిమితం కాదు. ఇది మన సంస్కృతి, ఆధ్యాత్మికత, శాస్త్రీయత మరియు మానసిక ప్రశాంతతకు ప్రతీకగా నిలుస్తుంది. మహాభారతంలో పాండవులు, రామాయణంలో శ్రీరాముడు, పరశురాముడు, బలరాముడు వంటి గొప్ప గొప్ప పురాణ పురుషులు కూడా పవిత్ర క్షేత్రాలను, ఆలయాలను సందర్శించి తీర్థయాత్రల ఆవశ్యకతను మానవాళికి తెలియజేసారు. ఈ క్రమంలో ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు సంచరించిన పుణ్య ప్రదేశాలు సప్త మోక్ష ధామాలుగా విరాజిల్లుతున్నాయి. హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరు శ్రీకృష్ణుడు సంచరించిన ఈ 7 క్షేత్రాలు దర్శించాలని పురాణాలు చెబుతున్నాయి. శ్రీకృష్ణుడు నడయాడిన పుణ్య ప్రదేశాలు నేటి మోక్ష ధామాలుశ్రీకృష్ణుడు తాను జన్మించిన దగ్గర నుంచి అవతార పరిసమాప్తి చెందే వరకు సంచరించిన ప్రదేశాలు నేడు పుణ్య ధామాలుగా విరాజిల్లుతున్నాయి. ఆ వివరాలు చూద్దాం.

**శ్రీకృష్ణ జన్మభూమి, మథుర (ఉత్తరప్రదేశ్)**

శ్రీకృష్ణుడు జన్మించిన పవిత్ర ప్రదేశం మథుర. ఉత్తరప్రదేశ్?లో వెలసి ఉన్న ఈ క్షేత్రం శ్రీకృష్ణుని జన్మస్థలంగా ప్రసిద్ధి చెందింది. యాదవ వంశానికి చెందిన కృష్ణుడు ఇక్కడే కంసుని చెరసాలలో దేవకీ వసుదేవులకు జన్మించాడని పురాణాలు చెబుతున్నాయి. ఇక్కడే శ్రీకృష్ణ జన్మస్థానంగా ప్రసిద్ధి చెందిన చెరసాలను చూడవచ్చు. మథురలో శ్రీ కృష్ణ జన్మభూమి మందిరం, ద్వాకాధీశ్ ఆలయం, బిర్లా మందిర్ దర్శనీయ స్థలాలు.

**ద్వారకాధీశ్ ఆలయం, ద్వారక (గుజరాత్)**

శ్రీకృష్ణుడు తన రాజ్యమైన ద్వారకను నిర్మించుకున్న ప్రదేశమే ద్వారకా నగరం. ఇక్కడే ద్వారకాధీశుని ఆలయం వెలసి ఉంది. ఈ మందిరాన్ని 'జగత్ మందిర్' అని కూడా పిలుస్తారు. శ్రీకృష్ణుని మనవడైన 'వజ్రనాభుడు' ఈ ఆలయాన్ని నిర్మించాడని పురాణాలు చెబుతున్నాయి. గోమతి నది ఒడ్డున 5 అంతస్తులు, 72 స్తంభాలతో ఈ ఆలయం విరాజిల్లుతోంది. ద్వారకలో ప్రధాన ఆలయమైన జగత్ మందిరంతో పాటు, సముద్రంలో మునిగిపోయిన పాత ద్వారకను సూచించే 'బేట్ ద్వారక ను కూడా భక్తులు దర్శించుకుంటారు.

**బాంకే బిహారీ ఆలయం, బృందావనం (ఉత్తరప్రదేశ్)**

శ్రీకృష్ణుని బాల్య లీలలకు ప్రసిద్ధి చెందిన బృందావనంలో ఈ బాంకే బిహారీ ఆలయం ఆలయం ఉంది. ఇక్కడ కృష్ణుడని బాలుడిగా, ఠాకూర్ జీగా పూజిస్తారు. ఇక్కడ ఏడాదిలో ఒక్కసారి అక్షయ తృతీయ రోజున మాత్రమే భక్తులు బాలకృష్ణుడి పాదాలను దర్శించుకునే అవకాశం ఉంటుంది. రాధా వల్లభ ఆలయం, నిధివన్ ఇక్కడ దర్శనీయ స్థలాలు.

**గురువాయూర్ శ్రీకృష్ణ ఆలయం (కేరళ)**

గురువాయూర్?ను 'భూలోక వైకుంఠం' అని పిలుస్తారు. ద్వాపర యుగాంతంలో దేవగురువు బృహస్పతి, వాయుదేవుడు కలిసి ఇక్కడ శ్రీకృష్ణుని విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్లుగా తెలుస్తోంది. ద్వాపర యుగంలో ఏర్పడిన ప్రళయంలో ద్వారకా నగరం మునిగినప్పుడు శ్రీకృష్ణుడే తన విగ్రహాన్ని తన శిష్యునికి ఇచ్చినట్లుగా తెలుస్తోంది. సముద్ర జలాలపై తేలియాడుతూ వస్తున్న శ్రీకృష్ణుని విగ్రహాన్ని బృహస్పతి, వాయుదేవుడు ప్రతిష్ఠించినందున క్షేత్రానికి గురువాయూర్ అని పేరు వచ్చింది.

**ఉడిపి శ్రీకృష్ణ మఠం (కర్ణాటక)**

ఉడిపి శ్రీ కృష్ణ మఠం ఉడిపిలోని అత్యంత ప్రసిద్ధ పుణ్యక్షేత్రం. 13వ శతాబ్దంలో ద్వైత సిద్ధాంత కర్త అయిన శ్రీ మాధవాచార్యులు దీనిని స్థాపించారు. ఇక్కడ శ్రీకృష్ణుని ఒక చిన్న నవగ్రహ కిటికీ ద్వారా దర్శించుకోవడం ఒక ప్రత్యేక ఆచారం. ఇక్కడే ద్వాపర యుగంలో శ్రీకృష్ణుని విగ్రహాన్ని రుక్మిణి దేవి పూజించిందని నమ్ముతారు.

**పూరీ జగన్నాథ ఆలయం (ఒడిశా)**

శ్రీకృష్ణుడు తన సోదరుడు బలరాముడు, సోదరి సుభద్రలతో కలిసి కొలువైన అతి ప్రాచీనమైన మరియు ప్రసిద్ధ ఆలయం. ఆషాఢమాసంలో ఇక్కడ జరిగే పూరి జగన్నాథ్ రథయాత్ర ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది.

**ఇస్కాన్ ఆలయాలు**

ప్రపంచవ్యాప్తంగా శ్రీకృష్ణ భక్తిని వ్యాప్తి చేసిన ఇస్కాన్ సంస్థకు చెందిన ఆలయాలు దేశంలోని అన్ని ప్రధాన నగరాల్లో ఉన్నాయి. ఈ ఆలయాలన్నీ ప్రసిద్ధి చెందిన శ్రీకృష్ణ క్షేత్రాలుగా విరాజిల్లుతున్నాయి. ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఇస్కాన్ సంస్థ ద్వారా నిర్మించిన శ్రీకృష్ణుని ఆలయాల్లో విగ్రహాలు పాలరాతితో, జీవకళ ఉట్టిపడేలా ఉండడం విశేషం.శ్రీకృష్ణ మోక్ష ధామాలుగా విరాజిల్లుతున్న ఈ క్షేత్రాల దర్శనం మోక్షకారమని విశ్వాసం.జైశ్రీకృష్ణ!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసిం

# మృగశిర కార్తె వచ్చిందంటే వర్షాలు వచ్చినట్టేనా?



రోళ్లు పగిలే రోహిణి కార్తె పూర్తయ్యాక తొలకరి చినుకులు మోసుకొచ్చే మృగశిర కార్తె ప్రారంభమవుతుంది. మృగశిర పలకరింపుతో పుడమి తల్లి పులకిస్తుంది. అప్పటి వరకు గ్రీష్మ తాపంతో వేడెక్కిన భూమి కొంత చల్లబడుతుంది. వేసవి తాపం నుంచి ఉపశమనం కలిగించి, ఆరోగ్యకరమైన వర్షాకాలానికి ఆహ్వానం పలికేదే మృగశిర కార్తె. ఈ సందర్భంగా మృగశిర కార్తె ఎప్పటి నుంచి ప్రారంభం కానుంది? మృగశిర కార్తె విశేషాలేమిటి? ఈ కార్తెలో ఎలాంటి నియమాలు పాటించాలి? తదితర విషయాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

**మృగశిర కార్తె ఎలా ఏర్పడుతుంది?**

తెలుగు పంచాంగం ప్రకారం సూర్యుడు మృగశిర నక్షత్రంలో ప్రవేశించే కాలాన్నే మృగశిర కార్తె అంటారు. ప్రతి సంవత్సరం జూన్ మొదటి వారంలో మృగశిర కార్తె ప్రారంభం అవుతుంది.

***ఈ ఏడాది మృగశిర కార్తె ఎప్పుడు?***

ఈ ఏడాది జూన్ 8వ తేదీ సూర్యుడు మృగశిర నక్షత్రంలో ప్రవేశించడంతో ప్రారంభమయ్యే మృగశిర కార్తె జూన్ 21, ఆదివారం వరకు కొనసాగుతుంది. ఈ సమయంలో కురిసే తొలకరి జల్లులతో ప్రకృతి ఆహ్లాదంగా మారుతుంది. వర్షాకాలం ఆరంభాన్ని సూచించే మృగశిర కార్తెకు మన తెలుగు సంస్కృతిలో ప్రత్యేక స్థానం ఉంది.

**ఏరువాక కార్తె**

మృగశిర కార్తె ప్రారంభం కాగానే రోహిణి కార్తెలోని తీవ్ర ఎండల నుంచి ఉపశమనం లభించి, వాతావరణం చల్లబడుతుంది. రైతులు దుక్కి దున్నడం, విత్తనాలు చల్లడం వంటి వ్యవసాయ పనులకు ఈ కార్తెతోనే శ్రీకారం చుడతారు. అందుకే దీనిని 'ఏరువాక కాలం' అని కూడా అంటారు.

**మృగశిర కార్తె ప్రత్యేకత**

మృగశిర కార్తెలో వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి మందగిస్తుంది. ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశాలు ఉంటాయి. అందుకే మృగశిర కార్తె ఆరంభం కాగానే శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడానికి, శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం కలిగించడానికి ఆహారంలో చేపలు విరివిగా తినాలని అంటారు. అయితే శాఖాహారులు మాత్రం బెల్లంలో ఇంగువ కలుపుకుని తింటారు. ఇది శరీరంలో ఉష్ణోగ్రత ప్రేరేపించి వర్షాకాలంలో సోకే వ్యాధులను అడ్డుకుంటుందని పెద్దల విశ్వాసం.

**ప్రకృతిలో మార్పు**

మృగశిర కార్తె మొదటి రోజును దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో మృగశిర, మృగం, మిరుగు, మిర్గం అనే పేర్లతో పిలుస్తారు. జ్యోతిష శాస్త్ర ఆధారంగా ఖగోళంలో ఇంద్ర నక్షత్రమైన జ్యేష్ఠకు మృగశిరకు 180 డిగ్రీల దూరంలో ఉండటం వల్ల తూర్పు ఆకాశంలో ఇంద్ర నక్షత్రం ఉదయించగానే వృతాసుర నక్షత్రం అస్తమిస్తుంటుంది. ఈ పరిణామం రుతుపవనాలకు, వర్షాలకు సూచన. ఇంద్ర నక్షత్రమైన జ్యేష్ఠ ఉదయించినప్పుడు సూర్యుడు మృగశిరలోకి ప్రవేశించడం వల్ల మృగశిరకార్తె ప్రవేశిస్తుంది. వర్షాలు పడకుండా అడ్డుపడ్డ మృగాసురుని చంపిన ఇంద్రున్ని వర్షప్రదాతగా, వర్షదేవుడుగా పూజిస్తారు.

**చేపలు ఎందుకు తినాలి?**

మృగశిర కార్తె తర్వాత రోళ్లను సైతం పగులగొట్టె ఎండలు తగ్గిపోతాయి. వర్షాలు మొదలవుతాయి. 15 రోజుల పాటు ఈ కార్తె ఉంటుంది. ఈ కార్తె రావడంతో వర్షాలు మొదలు కానున్న నేపథ్యంలో పలు వ్యాధులు వచ్చే అవకాశాలుంటాయి. మృగశిర కార్తె రోజు చేపలు తినే సంప్రదాయం మన పూర్వీకుల నుంచి ఆనాదిగా వస్తోంది. ఎండాకాలం తర్వాత వాతావరణం చల్లబడటంతో మన శరీరంలో ఉష్ణోగ్రత తగ్గుతుంది. దీంతో శరీరంలో తిరిగి వేడి పెంచేందుకు చేపలు తింటారు. దీని వల్ల గుండె జబ్బులు, ఆస్తమా రోగులకు ఉపశమనం కలుగుతుంది.

**హైదరాబాద్‌లో చేప ప్రసాదం**

ప్రతి ఏడాది హైదరాబాద్?లో మృగశిర కార్తె ప్రారంభం రోజు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ వేదికగా బత్తిని సోదరులు చేపమందు పంపిణీ చేస్తారు. ఉబ్బసం, అస్తమా వంటి వ్యాధులకు ఈ చేప మందు అద్భుతంగా పని చేస్తుందని విశ్వాసం. ఈ మందు కోసం దేశ విదేశాల నుంచి కూడా ఎంతోమంది వస్తారు. మృగశిర కార్తె ప్రారంభంతో వ్యవసాయ పనులు ఊపందుకుంటాయి. తొలకరి పలకరింపులతో భూమి పులకిస్తుంది. వాతావరణం ఆహ్లాదంగా మారె ఈ సమయంలో ఆరోగ్య పరమైన జాగ్రత్తలు పాటిస్తూ, ప్రకృతిని ఆస్వాదిద్దాం. శుభం భూయాత్!

**ముఖ్య గమనిక :** పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# అందానికి పసుపు ఫేస్ మాస్క్ - ఇలా వాడితే చర్మ సమస్యలూ పోతాయుట!



పసుపుని శుభానికి సూచికగా, సంప్రదాయానికి ప్రతీకగా మగువలు వాడుతుంటారు. ఇది చర్మ సంరక్షణకు కూడా మంచిదట. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్?ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. దీనివల్ల చర్మం కాంతివంతంగా ఉండటంతో పాటు మొటిమలు తగ్గుతాయట. ఈ క్రమంలో పసుపు చర్మానికి ఎందుకు మంచిది? ఎలా వాడాలో ఇప్పుడు తెలుసుకుందాం!చర్మానికి ఎందుకు మంచిది? : పసుపులోని యాక్టివ్ కాంపౌండ్ అయిన కర్క్యుమిన్?కి యాంటీ ఇన్?ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. తద్వారా చర్మం కాంతివంతంగా ఉంటుంది. మొటిమలకు కారణమయ్యే క్యూటీ బ్యాక్టీరియమ్ యాక్నేస్?కీ, పిల్లల్లో కనిపించే పుండ్లకు కారణమయ్యే స్ట్రెప్టోకాకస్?కూ వ్యతిరేకంగా పోరాడుతుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, ఇది టైరోసినేస్ అనే ఎంజైమ్?నీ నియంత్రిస్తుందట. తద్వారా, పిగ్మెంటేషన్ సమస్య రాదు. అంతేకాదు, పసుపు చర్మకణాలను రక్షించడం ద్వారా వృద్ధాప్య సంకేతాలను నెమ్మదింపజేస్తుంది. పసుపును సుదీర్ఘ కాలం పాటు రాసుకుంటే, వర్ణద్రవ్య మార్పులు, చర్మ ముడతలు, సూర్యరశ్మి (ఖఎ కిరణాలు) వల్ల చర్మానికి జరిగే తీవ్రమైన నష్టం, సన్ స్పాట్స్ వంటి చర్మ పరిస్థితుల రూపాన్ని కర్క్యుమిన్ జెల్ మెరుగుపరుస్తుందని పేర్కొంది.ఎండ నుంచి రక్షణ పొందాలంటే - ఎలాంటి రంగు దుస్తులు ధరించాలి?

సహజమైన గ్లో కోసం పసుపు ఫేస్ మాస్క్ :

కావలసిన పదార్థాలు :

**1 టీ స్పూన్ పసుపుపొడి**

**2 టేబుల్ స్పూన్ల పెరుగు**

**1 టీస్పూన్ తేనె**

తయారు చేసే విధానం : వీటన్నింటిని కలిపి మెత్తటి పేస్ట్?లా చేసి, ముఖానికి సమానంగా అప్లై చేసుకోవాలి. ఆ తర్వాత 10 నుంచి 15 నిమిషాల పాటు అలాగే ఉంచి, ఆ పై గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి 2-3 సార్లు ఉపయోగిస్తే మంచి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు.

మృదువైన చర్మం కోసం పసపు స్క్రబ్ : సహజమైన స్క్రబ్ తయారీ కోసం పసుపు పొడి, శనగపిండి, పాలతో కలపండి. దీనిని ముఖంపై 2-3 నిమిషాల పాటు వృత్తాకారంలో మెల్లగా మసాజ్ చేసి, ఆపై గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి. ఇది చర్మ మృత కణాలను తొలగించడానికి, చర్మ ఛాయను మెరుగుపరచడానికి సహాయపడుతుంది .తీసుకోవాల్సిన జాగ్రత్తలు :పసుపును ముఖానికి అప్లై చేసుకోవడానికి ముందు ప్యాచ్ టెస్ట్ చేసుకోవడం మర్చిపోవద్దు.సున్నితమైన చర్మం ఉన్నవారు, పసుపును కలబంద లేదా పెరుగు వంటి చర్మానికి ఉపశమనం కలిగించే పదార్థాలతో కలిపి వాడండి.పసుపును దేనితోనూ కలపకుండా నేరుగా చర్మానికి రాయకండి. ఎందుకంటే, ఇది చర్మాన్ని పొడిగా మార్చేస్తుందట : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# బ్రేకప్ తర్వాత - జ్ఞాపకాలు ఇంకా వెంటాడుతున్నాయా?

ప్రేమ ఎన్ని మధురానుభూతుల్ని పంచుతుందో, బ్రేకప్? అంతకు మించిన చేదు జ్ఞాపకాల్ని మిగుల్చుతుంది. వాటిని అంత ఈజీగా మర్చిపోవడం ఎవరికీ సాధ్యం కాదు. కొంతమంది పైకి బ్రేకప్ చెప్పినా.. తమ మాజీ ప్రేమికుల్ని మర్చిపోలేకపోతుంటారు. ఏదో ఒక రకంగా వాళ్ల గురించి తలచుకోవడం, వాళ్లతో ఉన్న జ్ఞాపకాల్ని నెమరు వేసుకోవడం లాంటివి చేస్తుంటారు. వాస్తవానికి, దీనివల్ల మానసిక సమస్యలు తప్ప మరే ప్రయోజనం ఉండదని రిలేషన్ షిప్ నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో గత ప్రేమ జ్ఞాపకాలు వెంటాడుతున్నాయని ఎలా తెలుసుకోవాలి? వాటి నుంచి బయటపడాలంటే ఏం చేయాలి? లాంటి విషయాల నుంచి ఇప్పుడు తెలుసుకుందాం!ఫోన్ చేస్తున్నారా? : ప్రేమలో ఉన్నప్పుడు ఎన్నో జ్ఞాపకాలు ఇరువురి మనసుల్లో గూడుకట్టుకుపోతాయి. అవి అన్నీ ఒక్కరోజులో మర్చిపోవడం ఎవరికైనా సాధ్యం కాదు. దీంతో తెలియకుండానే వారికి ఫోన్ చేయడం, మేసేజ్?లు పెట్టడం, గతంలో తామిద్దరూ కలుసుకున్న ప్రాంతానికి వెళ్లడం, సోషల్ మీడియాల్లో వారి స్టేటస్?లు చెక్ చేయడం వంటివి చేస్తుంటారు. మీరు కూడా ఇలాగే చేస్తున్నట్లయితే మీ మాజీని ఇంకా మర్చిపోలేదంటున్నారు నిపుణులు. కాబట్టి, బ్రేకప్? విషయంలో మీరు తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నప్పుడు ఇలాంటివేవీ మనసులోకి రాకూడదని చెబుతున్నారు. పైగా పదేపదే ఇవే ఆలోచనల్లో ఉంటే మానసిక సమస్యలూ తప్పవని హెచ్చరిస్తున్నారు. అందుకే, వీటి నుంచి బయటపడేందుకు నచ్చిన అంశాలపై దృష్టి పెట్టడం, సానుకూలంగా స్పందించే, ప్రోత్సహించే వ్యక్తులతో పరిచయాలు పెంచుకోవడం ముఖ్యమని పేర్కొంటున్నారుతెల్ల జుట్టు రాకుండా ఉండాలంటే - ఆహారంలో వీటిని చేర్చుకుంటే మేలంటున్న నిపుణులు!



పదేపదే ప్రస్తావిస్తుంటే : సాధారణంగా మనం రోజులో ఎక్కువసేపు ఎవరితో మాట్లాడుతుంటామో, ఎవరి గురించి ఆలోచిస్తుంటామో.. వారి పేరును ఇతరులతో మాట్లాడేటప్పుడు కూడా అనుకోకుండా ప్రస్తావిస్తుంటారు. దీంతో, మనం వారికి ఎంత ప్రాధాన్యమిస్తున్నామో మనతో మాట్లాడే వారికి ఇట్టే తెలిసిపోతుందంటున్నారు నిపుణులు. అలాగే, కొంతమంది బ్రేకప్ అయినా తమ మాజీ పేరుని ఇతరులతో మాట్లాడేటప్పుడు మాటల మధ్యలో తమ ప్రమేయం లేకుండానే ప్రస్తావిస్తుంటారని చెబుతున్నారు. ఇలా ఎప్పుడో ఓసారి జరిగితే పర్లేదు కానీ తరచుగా ఇలానే జరుగుతుంటే మీరు మీ మాజీని ఇంకా మర్చిపోలేక పోతున్నారట. కాబట్టి, దీని నుంచి బయటపడేందుకు నచ్చిన అంశాలపై దృష్టి పెట్టడం, సానుకూలంగా స్పందించే, ప్రోత్సహించే వ్యక్తులతో పరిచయాలు పెంచుకోవాలని సూచిస్తున్నారు.వాటిని దూరంగా ఉంచండి : ప్రేమలో ఉన్నప్పుడు చాలామంది తమ జ్ఞాపకాలను పదిలపరుచుకుంటారు. ముఖ్యంగా, పుట్టినరోజుకి ఇచ్చిన బహుమతులు, గ్రీటింగ్ కార్డులు లాంటివి ప్రత్యేకంగా దాచుకుంటుంటారు. కొందరు విడిపోయిన తర్వాత కూడా వాటిని చూస్తూ పాత జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకుని . మాజీని మర్చిపోలేకపోతున్నారనడానికి ఇదీ ఓ సంకేతమని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి, ఆ జ్ఞాపకాలను మీ కంటికి కనిపించకుండా దూరం చేసుకోవాలంటున్నారు. ఈ క్రమంలో అవసరమైతే మీ స్నేహితుల సహాయం, వారి సలహాలు తీసుకోవాలని సూచిస్తున్నారు. తద్వారా పాజిటివ్?గా అడుగు ముందుకు వేయవచ్చని పేర్కొంటున్నారు. తిరిగి కొత్త జీవితాన్ని మొదలుపెట్టొచ్చట.

వాటికీ బ్రేకప్ చెప్పాల్సిందే! : బాగా కావాల్సిన వారితో గొడవ పడినప్పుడు, ఆ తర్వాత వారు ఏం చేస్తున్నారో కుతూహలం చాలామందిలో ఉంటుంది. అలాగే, మాజీ విషయంలో కూడా ఇలాగే అనుకుంటారట. దీనికోసం కొంతమంది మారు పేర్లతో సోషల్ మీడియాలో అకౌంట్ తెరిచి వాళ్లు ఎలాంటి పోస్టులు పెడుతున్నారు? డీపీ ఫొటోలు మారుస్తున్నారా? వాట్సప్?లో స్టేటస్ ఏం పెట్టారు? ఇలాంటి విషయాలన్నీ పదేపదే చెక్ చేస్తుంటారని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల మీ సమయం మరింత వృథా అవుతుందంటున్నారు. ఇలా చేయడం వల్ల మీకు ఎలాంటి ప్రయోజనం ఉండదని పేర్కొంటున్నారు. పైగా మరింత మానసిక క్షోభకు గురికావాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. కాబట్టి, ఇలాంటి

## కొత్తూరులో గిరిజన కార్పొరేషన్ పెట్రోల్ బంక్ ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంజీఆర్




**శ్రీకాకుళం జిల్లా జూన్ 07**

పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ సహకారంతో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌ను పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల అభివృద్ధి, స్థానిక ప్రజలకు ఉపాధి కల్పన, మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు ఇటు వంటి సంస్థలు చేస్తున్న సేవలు అభినం దనీయమని పేర్కొన్నారు. పెట్రోల్ బంక్ ఏర్పాటుతో కొత్తూరు మండల ప్రజలకు నాణ్యమైన ఇంధన సేవలు అందుబాటులోకి రావడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని అన్నారు .ఈ కార్యక్రమంలో అతిథిగా పాలకొండ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పడాల భూదేవమ్మ ,ప్రజాప్రతినిధులు, ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అధికారులు, పార్టీ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులే విద్యార్థుల భవిష్యత్‌కు పునాది: సృజన్ కుమార్



**పాతపట్నం. జూన్ 07** ఎ.పి.మోడల్ స్కూల్ పాతపట్నం లో జరుగుతున్న 1, 2తరగతులు బోధించే ఉపా ధ్యాయుల 6దినముల ఖీూచీ శిక్షణ కార్యక్రమం నాలుగవ రోజు శిక్షణ నిర్వహణ పరిశీలనకు వచ్చిన రాష్ట్ర పరిశీలకులు సృజన కుమార్ ఉపాధ్యాయుల నుద్దేశించి మాట్లాడు తూ ప్రాథమిక స్థాయి విద్యార్థులు కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించేందుకు ఉపాధ్యా యుల కృషి అవసరమని నిబద్ధత కలిగిన ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులను విద్యార్థులు జీవితా తం గుర్తుంచుకుంటారని తెలియజే సారు. శిక్షణా కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉత్సాహ ంగా పాల్గొనడం ప్రసంశనీయమని ఆయన కొనియాడారు. కోర్సు డైరెక్టర్ చింతాడ తిరుమ లరావు, సారవకోట మండల విద్యా శా ఖ అది కారి యం.వి.రమణ,దీక్ష జిల్లా కోఆర్డి నేటర్ రాజేశ్వరరావు, డి.ఆర్.పి లు పాల్గొన్నారు.

## ఈ రోజు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ.. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా (జూన్-7);–** సోమవారం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం ... పబ్లిక్ (గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంతో పాటు, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తార్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని .. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు. ఈ సమాచారం డీఐపీఆర్వో, ఐ అండ్ పీఆర్, ఎన్టీఆర్ జిల్లా వారి ద్వారా జారీ చేయడం జరిగింది.

## ప్రధాని నరేంద్ర మోడీ "అమ్మ పేరుతో ఒక మొక్క"



**ఎన్టీఆర్ జిల్లా (జూన్-7);–**

ప్రధాని నరేంద్ర మోడీ "అమ్మ పేరుతో ఒక మొక్క" (ఏక్ పేడ్ మా కే నామ్) పిలుపు స్ఫూర్తితో ఒక మొక్కను నాటడం జరిగింది. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా భావిత రాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావ రణాన్ని అందించగలమని పేర్కొనడం జరిగి ంది. ప్రకృతి సంరక్షణకు ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించి, పచ్చని ఆంధ్ర ప్రదేశ్ పచ్చని భారతదేశ నిర్మాణానికి కృషి చే యాలని బిజెపి సీనియర్ నాయకులు పో నగం టి భాస్కర్ ప్రతి ఒక్కరి బాధ్యత అని, పచ్చద నాన్ని పెంపొందించడం ద్వారా భావిత రాలకు ఈ సందర్భంగా పిలు పునివ్వడం జరిగింది

## కోటయ్య మరణం పార్టీకి తీరని లోటు.

**కందుకూరు రూరల్ జూన్ 7** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కందుకూరు మండల ఎగ్జిక్యూటివ్ మెంబెర్ పల్లె. వెంకట్రావు తండ్రి పల్లె. కోటయ్యగారు ఈరోజు ఓగూరు గ్రామంలో వయోభారంతో మరణించారు .ఆ యన మరణం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు, ఆయన విడిచి వెళ్ళిన కుటుంబా నికి ప్రగాఢ సానుభూతి తెలపుతున్నట్లు కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు దగ్గుమాటి కోటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు.

## ఓటర్ల జాబితా సవరణలో పార్టీ శ్రేణులు చురుకుగా పాల్గొనాలి

**-"డా,ఎస్. నాగరాజు, అడ్వకేట్ "మాజీ అధికార ప్రతినిధి, తెలుగుదేశం పార్టీ, తిరుపతి పార్లమెంట్**



**తిరుపతి, జూన్ 7** భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ స్థాయి కమిటీ సభ్యులు చురుకుగా పాల్గొని అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ మాజీ అధికార ప్రతినిధి "డా,ఎస్. నాగరాజు అడ్వకేట్ "పిలుపుని చ్చారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మినహా యించబడకుండా పార్టీ శ్రేణులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఓటర్ల జాబితా శుద్ధీకరణకు ఎన్నికల సంఘానికి పూర్తి రాజ్యాంగబద్ధమైన అధికారాలు ఉన్నాయని సుప్రీంకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాల్సిన బాధ్యత తెలుగుదేశం పార్టీ కార్యకర్తపై ఉందన్నారు. తిరుపతి పార్లమెంట్ పరిధిలోని తిరుపతి, శ్రీకాళహస్తి, సత్యవేడు, గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు బూత్ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కొత్త ఓటర్ల నమోదు, ఓటరు వివరాల సవరణ, చిరునామా మార్పులు, డూప్లికేట్ మరియు అనర్హ ఓట్ల తొలగింపు ప్రక్రియలో ప్రజలకు సహకారం అందించాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన యువత తమ ఓటు హక్కును నమోదు చేసుకునేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రతి బూత్ పరిధిలో అర్హులైన వారిని గుర్తించి ఓటర్ల జాబితాలో చేర్చేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులందరూ చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలనిఆయన పిలుపునిచ్చారు.

## తిరుపతి కోపరేటివ్ బ్యాంక్....



**ఎన్టీఆర్ జిల్లా (జూన్-7);–** మహాజన సభ సందర్భంగా ఈతమాకుల హే మంత్ కుమార్ డి ఎం సి భాస్కర్ చింతా భరణి యాదవ్ వెంకటేష్ తదితరులు కలిసి తిరుపతి కోపరేటివ్ బ్యాంక్ ఎండి గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది 1 కోపరేటివ్ బ్యాంక్ షేర్ హోల్డర్స్ కి డివిడెంట్ సుమారు 10 సం లుగా ఇవ్వలేదు కాబట్టి వెంటనే డివిడెంట్ ఇవ్వాలి 2 తిరుపతి కోపరేటివ్ బ్యాంక్ ఆర్బిఐ రూల్స్ ప్రకారం నడుస్తుంది అంటారు అయితే జాతీయ బ్యాంకులకు కోపరేటివ్ బ్యాంక్ కు వడ్డీ రేట్లు చాలా తేడా ఉంది గోల్డ్ లోన్ కోపరేటివ్ బ్యాంక్ లో 10.25 పర్సెంట్ ఉండ గా జాతీయ బ్యాంకుల్లో 8.5 ఉన్నది మార్ట్ గేజ్ లోన్ కోపరేటివ్ బ్యాంక్ లో 13.5 పర్సెంట్ ఉండగా జాతీయ బ్యాంకుల్లో సివిల్ స్కోర్ ను బట్టి 8.5 నుంచి 12 శాతం మించదు కాబట్టి మీరు కూడ వడ్డీ రేట్లు తగ్గించాలి3 ఇంత వసూ లు చేస్తున్న కోపరేటివ్ బ్యాంక్ ఉద్యోగు లకు అతి తక్కువ జీతం ఇస్తున్నారు కోపరేటివ్ బ్యాంక్ ఉద్యోగులకు జాతీయ బ్యాంక్ ఉద్యోగు లకు సమానంగా జీతాలు పెంచాలి ఈ డిమాం డ్లు ను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఎండి గారిని కోరడం జరిగింది జై తిరుఽ డి ఎం సి భాస్కంతిరపతి స్థానిక హక్కుల పోరాట సమితి

## స్పెషల్ ఆఫీసర్ల పాలన అగమ్యగోచరం: కో-ఆప్షన్ సభ్యుడు నాజర్ వల్లి ధ్వజమెత్తంవీధిలైట్లు లేవు.. పారిశుద్ధ్యం లేదు.. ఎవరికి చెప్పుకోవాలో తెలియక జనం అవస్థలు!





**అల్లూరి జిల్లా జూన్ 07 :** గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల (స్పెషల్ ఆఫీసర్స్) పాలన అగమ్యగోచరంగా త యారైంది. సర్పంచుల పదవీకాలం ముగియ డంతో పల్లెల్లో ఏ సమస్య వచ్చినా ఎవరికి చెప్పుకోవాలో తెలియక ప్రజలు తీవ్ర అయో మయానికి గురవుతున్నారు. అధికారుల నిర్లక్ష్య తీరుతో ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకో వడం లేదని మండల కో–ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మండల కేంద్రంలో నెలకొన్న దుస్థితిపై మండ పడ్డారు. నిన్నమొన్నటి వరకు కొనసాగిన సర్పం చుల పాలనలో సమస్యల పరిష్కారానికి కాస్తోకూస్తో ప్రాధాన్యం ఉండేది. ప్రస్తుతం ప్రజా ప్రతినిధుల కంటే ప్రత్యేక అధికారుల పాలనలో సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని ఆశించిన ప్రజలకు తీవ్ర నిరాశే ఎదురైంది. మండల స్థాయి అధికారు లంతా కేంద్రంలోనే ని వాసం ఉంటున్నప్పటికీ సమస్యల పరిష్కారం పట్ల ఏమాత్రం చొరవ చూపడం లేదని ఆయన విమర్శించారు. మం డల కేంద్రంలో పారిశుద్ధ్య లోపంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని నాజర్ వల్లి ఆందోళన వ్యక్తం చేశారు. కాలు వల్లో మురుగు పేరుకుపోవడంతో దోమలు విప రీతంగా వృద్ధి చెందుతున్నాయని, కనీసం మలా థియాన్ ద్రావణం కూడా పిచికారీ చేయక పోవడం శోచనీయమన్నారు. దోమల ద్వారా వ్యాపించే రోగాలతో ప్రజలు అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి తోడు మండల కేంద్రంలోని పలు వీధుల్లో కనీసం వీధిలైట్లు కూడా లేని దయనీయ పరిస్థితి నెలకొం దన్నారు. ఇప్పటికైనా ప్రత్యేక అధికారులు మొద్దునిద్ర వీడి తక్షణమే ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని నాజర్ వల్లి డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య మెరుగుదల, వీధిలైట్ల ఏర్పాటుపై దృష్టి సారించాలన్నారు. పరిస్థితుల్లో మార్పు రాకపోతే పంచాయతీల ప్రత్యేక మండల స్థాయి అధికారు లంతా కేంద్రంలోనే ని వాసం ఉంటున్నప్పటికీ సమస్యల పరిష్కారం అధికారుల పనితీరుపై నేరుగా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాల్సి వస్తుందని ఆయన గట్టిగా హెచ్చరించారు.

## చింతపల్లిలో అంగరంగ వైభవంగా 'మహా చండీయాగం





**ఎన్టీఆర్ జిల్లా (జూన్-7);–** 'ఆధ్యాత్మికత, గిరిజన సంస్కృతిల అద్భుత మేళవింపు 'మహా చండీయాగం' అల్లూరి జిల్లా చింతపల్లి కానుక ప్రతినిధి ప్రతినిధి, జూన్ 07 :స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాం గణం ఆదివారం ఆధ్యాత్మిక శోభను సంతరి ంచుకుంది. లోక కల్యాణార్థం ఏర్పాటు చేసిన మహా చండీయాగం అంగరంగ వైభవంగా, అత్యంత కన్నులపండువగా జరిగింది. ఈ మహా క్రతువును తిలకించి, తరించడానికి భక్తులు వందలాదిగా తరలిరావడంతో ప్రాంగ ణమంతా భక్తజనసందోహంతో కిక్కిరిసిపో యింది. వేద మంత్రోచ్చారణలు, హోమగుం డాల నుంచి ఎగసిపడే పవిత్ర జ్వాలల మధ్య ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో మహాద్భుతంగా కొనసాగింది. విశాఖపట్నానికి చెందిన ఋషి పీఠం శాఖ ప్రతినిధి కె.వి.ఎస్. శ్యామ్ గురువు, వారి శిష్య బృందం ఈ యాగ క్రతువును శాస్త్రోక్తంగా, అత్యంత నియమనిష్ఠలతో నిర్వహి ంచారు. స్థానిక ధార్మిక కార్యకర్తలు తరమల కొండబాబు, గంపరాయి విజయకుమార్ తదితరులతో పాటు చింతపల్లి మండల అర్చకులు ఈ మహా యాగం నిర్విఘ్నంగా, విజయవంతం కావడంలో తమ వంతు విశేష సహాయ సహకారాలు అందించారు. యాగ క్రతువు అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన గిరిజన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రా ంగణంలో పండుగ వాతావరణాన్ని తలపిం చాయి. మన్యం సంప్రదాయాన్ని ప్రతిబింబి ంచే లా తాజంగి, చౌడుపల్లి, ఈదులబయలు గ్రామాలకు చెందిన ప్రజలు ఉత్సాహంగా ప్రదర్శించిన థింసా నృత్యం ఆహూతులను ఎం తగానో ఆకట్టుకుంది. అలాగే, పెద్దూరు, కుదుపుసింగి గ్రామస్తులు లయబద్ధంగా చేసిన కోలాటం ప్రదర్శన చూపరులను విశేషంగా అలరించింది. ఒకవైపు పవిత్ర వేదనాదాలు, మరోవైపు గిరిజన సంప్రదాయ కళల మేళవి ంపుతో ఈ చండీయాగం విచ్చేసిన భక్తులకు చిరస్మరణీయమైన అనుభూతిని మిగిల్చింది.

## నేడు అనంతగిరిలో 'పీజీఆర్ఎస్'.



**అనంతగిరి జూన్ 7, :** అనంతగిరి మండ లం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం (జూన్ 8) మండల స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్ ) నిర్వహించనున్నట్లు తహశీల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. మండల ప్రజ లు తమ భూ సమస్యలు, సంక్షేమ పథకాలు, ఇతర ప్రజా సమస్యలపై నేరుగా అర్జీలు అం దజేసి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కా రానికి మండల స్థాయి అధికారులు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు.

## షేక్ " వారి షాదీ ముబారక్ మహోత్సవంలో పాల్గొన్న డా॥ ఆదిమూలపు సురేష్ డాక్టర్ మాదాసి వెంకయ్య .



**కొండేపిజూన్ 7** ప్రకాశం జిల్లా, కందుకూరు జనాబ్ ఖాసీం సాహెబ్, షేక్ కరీమున్నిసా కుమారుడు షేక్ మస్తాన్ వలి " నూర్ చస్మి ల షాది ముబారక్ " కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేసిన... మాజీ మంత్రి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ్రాజ సభ్యులు, కొండపి నియోజకవర్గం ఇంచార్జ్ డా॥ఆది మూలపు సురేష్ ... వై.యస్.ఆర్ కాంగ్రెస్ పా ర్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ స భ్యులు, కొండేపి నియోజకవర్గం మాజీ సమన్వ యకర్త, పిడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య మరియు కొండపి మండల పార్టీ అధ్యక్షులు బచ్చుల కోటేశ్వరరావు మం డల వివిధ హోదాలో ఉన్న నాయకు లు ,కార్యకర్తల మరియు అభిమానులు పాల్గొన్నారు.

## నిఖా కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు పట్టణం** కందుకూరు పట్టణంలోని 12వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు సయ్యద్ గౌస్ బాషా, సబిహా కుమా రుడు ముజామ్మిల్, అస్మ నిఖా కార్యక్రమం శ్రీ వెంగమాంబ కళ్యాణ మండపం నందు జరగగా కందుకూరు శాసనసభ్యులు శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది..ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు షేక్ సలాం, షేక్ రూబీ, స య్యద్ అహ్మద్ భాషా, షేక్ మున్నా, షేక్ ఫిరో జ్, బాషా, సబిహా కుమా రుడు ముజామ్మిల్, అస్మ నిఖాఖుద్దూస్ ఖాదర్ సరావు, పరిటాల రామకృష్ణ పాల్గొన్నారు.

## పాత పాల్వంచలో ఇందిరా మహిళా శక్తి చీరెలు పంపిణీ చేసిన 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి



**పాల్వంచ, జూన్ 7:**తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళా శక్తి చీరెలు పంపిణి కార్యక్రమాన్ని 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి ప్రారంభించారు.
పాత పాల్వంచ 46వ డివిజన్ పరిధిలోని కరుణశ్రీ పేద ప్రాంత సమైక్య ద్వారా మంజూరు అయిన 350 చీరెలు, విజయదుర్గా పేద ప్రాంత సమైక్య ద్వారా మంజూరు అయిన 480 చీరెలు, శ్రీ దుర్గా పేద ప్రాంత సమైక్య ద్వారా మంజూరు అయిన 480 చీరెల పంపిణీని కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి మాట్లాడుతూ చీరెలు పంపిణి చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. మహిళల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూపెడుతున్న ఆదరణను కొత్వాల విమలాదేవి కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ దామెర్ల నరేష్, ఆర్ పిలు, నిమ్మల నాగమణి, యాటా అరుణ, ముత్యాల పుష్ప, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ యాకూబ్, ఎస్ కె ఖాజామియా, చిన్న పండు, బూసి శ్రీను, రమణాచారి, షేక్ అస్మత్ అలీ, యాకుబ్, తదితరులు పాల్గొన్నారు.

## మల్లెపూలవాగు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం: వాహనదారులకు తీవ్ర గాయాలు

**దమ్మపేట, జూన్ 7:**దమ్మపేట మండలం,జగ్గారం పంచాయతీ పరిధిలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చెనువారిగూడెం నుండి పట్వారిగూడెం వెళ్లే దారిలోని మల్లెపూలవాగు వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా బలంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇరు వాహనాల చోదకులకు తీవ్ర గాయాలైనట్లు సమాచారం.
గాయపడిన వారిని స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.ప్రమాదానికి ప్రధాన కారణాలు: అతి వేగం: రెండు వాహనాలు అధిక వేగంతో ప్రయాణించడం. ప్రమాదకర మలుపు: రహదారిలోని ఎస్-టర్నింగ్ వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడం.



దట్టంగా పెరిగిన చెట్లు, పొదలు: రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్లు, పొదలు దృష్టి అడ్డుకోవడం.

### - ప్రజల విజ్ఞప్తి:

ఈ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలకు కారణమవుతున్న మలుపు వద్ద రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లు, పొదలను వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను జగ్గారం గ్రామస్థులు మరియు ప్రయాణికులు కోరుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## పిల్లలకు స్క్రీన్ టైమ్ ను తగ్గించకపోతే ఇబ్బందులే.. అనేక విధాలుగా ప్రభావం పడే అవకాశం..



డిజిటల్ యుగంలో పెరుగుతున్న పిల్లలను ప్రేమగా ఐప్యాడ్ కిడ్స్ అని పిలుస్తుంటారు. చిన్న వయసు నుంచే మొబైల్ ఫోన్లు, ట్యాబ్లెట్లు, ఇతర డిజిటల్ పరికరాలతో ఎక్కువ సమయం గడపడం నేటి పిల్లల్లో సాధారణంగా మారింది. తల్లిదండ్రులకు ఇది మొదట్లో సౌకర్యంగా అనిపిస్తుంది. పిల్లలు ప్రశాంతంగా ఉండటంతోపాటు తాము పనులు పూర్తి చేసుకునేందుకు అవకాశం లభిస్తుంది. అయితే అధిక స్క్రీన్ టైమ్ చిన్నారుల ఎదుగుదలపై దీర్ఘకాలిక ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పిల్లలు ఎప్పుడూ ఏదో ఒక రకమైన ఉత్తేజాన్ని కోరుకుంటుంటారు. వారు కొత్త విషయాలు తెలుసుకోవాలనుకుంటారు, ఆడుకోవాలనుకుంటారు, చుట్టూ ఉన్న ప్రపంచాన్ని అన్వేషించాలనుకుంటారు. అలాంటి సమయంలో స్క్రీన్‌లు వారికి తక్షణ వినోదాన్ని అందిస్తాయి. కానీ వాస్తవ ప్రపంచ అనుభవాలు, సంభాషణలు, ఆటలు, ప్రకృతితో మమేకం కావడం వంటి అంశాలకు ప్రత్యామ్నాయంగా స్క్రీన్‌లు మారలేవని నిపుణులు చెబుతున్నారు.
నిజ జీవిత అనుభవాలు కీలకం..పిల్లల ఎదుగుదలలో నిజ జీవిత అనుభవాలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయి. ఆకులను తాకడం ద్వారా రంగులను నేర్చుకోవడం, బొమ్మలతో ఆడటం, మట్టిలో ఆడుకోవడం, ఇతరులతో మాట్లాడటం వంటి కార్యకలాపాలు పిల్లల అభివృద్ధికి ఎంతో అవసరం. ఇవి స్క్రీన్‌ల ద్వారా లభించే డిజిటల్ అనుభవాల కంటే ఎక్కువ ప్రయోజనాలను అందిస్తాయి. స్క్రీన్ టైమ్‌ను తగ్గించిన తర్వాత పిల్లల్లో మొదటగా కనిపించే మార్పుల్లో ఏకాగ్రత పెరగడం ఒకటి. స్క్రీన్‌లలో వేగంగా మారే దృశ్యాలు, వెంటనే లభించే వినోదం కారణంగా పిల్లలు త్వరిత ఉత్తేజానికి అలవాటు పడతారు. దీంతో నెమ్మదిగా జరిగే కార్యకలాపాలపై ఆసక్తి తగ్గుతుంది. అయితే స్క్రీన్ సమయాన్ని తగ్గించిన తర్వాత పిల్లలు మళ్లీ చిత్రాలు గీయడం, కథలు వినడం, బ్లాక్స్‌తో నిర్మాణాలు చేయడం వంటి పనులపై ఎక్కువసేపు దృష్టి పెట్టగలుగుతారు. ప్రారంభంలో కొంత అసహనం, విసుగు కనిపించినప్పటికీ, అది మెదడు కొత్త పరిస్థితులకు అలవాటు పడుతున్న సంకేతమని నిపుణులు చెబుతున్నారు.స్క్రీన్ సమయం తగ్గితే..భాషా నైపుణ్యాలు కూడా మెరుగుపడే అవకాశం ఉంటుంది. స్క్రీన్‌ల ద్వారా పిల్లలు వినగలుగుతారు కానీ ప్రత్యక్ష సంభాషణలో లాగే ప్రశ్నలు అడగడం, సమాధానాలు చెప్పడం, అభిప్రాయాలు వ్యక్తపరచడం వంటి అవకాశాలు ఉండవు. స్క్రీన్ సమయం తగ్గి కుటుంబ సభ్యులు, స్నేహితులతో ఎక్కువగా మాట్లాడే అవకాశం లభించినప్పుడు పిల్లల పదజాలం పెరుగుతుంది. వారు ఎక్కువ ప్రశ్నలు అడగడం ప్రారంభిస్తారు. దీన్ని భాషా అభివృద్ధికి మంచి సూచనగా పరిగణిస్తారు. భావోద్వేగాలను నియంత్రించుకునే సామర్థ్యం కూడా మెరుగుపడుతుంది. స్క్రీన్‌లకు ఎక్కువగా అలవాటు పడిన పిల్లలు అనుకోని పరిస్థితులను ఎదుర్కోవడంలో ఇబ్బంది పడే అవకాశం ఉంటుంది. కానీ స్క్రీన్ టైమ్ తగ్గిన తర్వాత వారు నిరాశ, అసంతృప్తి వంటి భావాలను క్రమంగా ఎదుర్కోవడం నేర్చుకుంటారు. కోపం, ఏడుపు, చిరాకు వంటి ప్రతిస్పందనలు తగ్గి పరిస్థితులను సమర్థంగా నిర్వహించే నైపుణ్యం పెరుగుతుంది.
నిద్ర నాణ్యత కూడా ముఖ్యమే..నిద్ర నాణ్యత కూడా గణనీయంగా మెరుగుపడుతుంది. స్క్రీన్‌ల నుంచి వెలువడే నీలి కాంతి మెదడును అప్రమత్తంగా ఉంచి నిద్రకు ఆటంకం కలిగిస్తుంది. ముఖ్యంగా నిద్రపోయే ముందు స్క్రీన్ వినియోగం ఎక్కువైతే పిల్లలకు త్వరగా నిద్ర పట్టదు. స్క్రీన్ సమయాన్ని తగ్గించిన తర్వాత పిల్లలు వేగంగా నిద్రపోవడం, లోతైన నిద్ర పొందడం, మరుసటి రోజు ఉత్సాహంగా ఉండటం వంటి మార్పులు కనిపిస్తాయి. మెరుగైన నిద్ర వల్ల నేర్చుకునే సామర్థ్యం, ప్రవర్తన, మానసిక స్థిరత్వం కూడా మెరుగుపడతాయి. సృజనాత్మకత పెరగడం మరో ముఖ్యమైన ప్రయోజనం. విసుగు అనేది పిల్లల ఊహాశక్తికి ప్రారంభ బిందువుగా పనిచేస్తుంది. స్క్రీన్ లేకపోతే పిల్లలు కొత్త ఆటలను సృష్టించడం, ఊహాజనిత కథలు నిర్మించడం, వస్తువులతో ప్రయోగాలు చేయడం వంటి పనుల్లో నిమగ్నమవుతారు. స్వయంగా ఆటలను ప్రారంభించడం, ఎక్కువసేపు ఒకే పనిలో నిమగ్నమై ఉండటం, ప్రకృతి పట్ల ఆసక్తి పెరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. పిల్లల జీవితాల నుంచి సాంకేతిక పరికరాలను పూర్తిగా తొలగించడం అవసరం లేదు. అయితే వాటి వినియోగాన్ని సమతుల్యం చేయడం ముఖ్యం. నిజ జీవిత అనుభవాలు, కుటుంబ సభ్యులతో సంభాషణలు, బహిరంగ ఆటలు, సృజనాత్మక కార్యకలాపాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా పిల్లల శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధిని మరింత సమర్థవంతంగా తెలియజేస్తున్నారు.

## శ్రీకాకుళం గాంధీ మందిరంలో శ్రీ రామకృష్ణ పరమహంస విగ్రహావిష్కరణ

**శ్రీకాకుళం :** గాంధీ మందిరం స్వాతంత్ర్య సమరయోధుల, సంఘ సంస్కర్తల, తేజోమూర్తుల స్మృతి వనంలో ఆదివారం ఉదయం శ్రీ రామకృష్ణ పరమహంస నూతన విగ్రహాన్ని ఆనందోత్సాహాలతో, భక్తిప్రపత్తులతో ఆవిష్కరించారు.
కె వి ఎన్ మూర్తి , బరాటం లక్ష్మణరావులు సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ విగ్రహాన్ని అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ డాక్టర్ కే రజిని మరియు విగ్రహ దాతలు సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వారందరికీ రామకృష్ణ పరమహంస జీవిత చరిత్ర పుస్తకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సర్ డాక్టర్ రజిని మాట్లాడుతూ రామకృష్ణ పరమహంస సాధారణ జీవితం గడిపి సర్వమత సారాన్ని విశ్వానికి అందజేశారని, కోల్కతా కాళీమాతను ప్రసన్నం చేసుకుని ఆమెతో మాట్లాడిన పరమ భక్తులని, ఆధ్యాత్మిక సుగంధాలను విరజిమ్ముతు అనేక మత గ్రంథాలను ప్రచురిస్తున్న రామకృష్ణ మఠం, కుల మతాలకు అతీతంగా సర్వమానవాళికీ ఆపత్కాలంలో సేవలందజేస్తున్న రామకృష్ణ మిషన్ ఏర్పాటుకు రామకృష్ణ పరమహంస ఆశయాలే కారణమని, అంతకుమించి తన ఉపన్యాసాలతో యువతరాన్ని మేల్కొల్పిన వివేకానంద స్వామి వంటి శిష్యులని తయారు చేశారని డా.కె రజిని పేర్కొన్నారు. విగ్రహావిష్కరణ జరిగిన వెంటనే రామకృష్ణ పరమహంస విగ్రహానికి పూలమాలలతో ముంచెత్తారు, పుష్పాభిషేకం చేశారు . ఈ కార్యక్రమం పూర్తయిన అనంతరం గాంధీ మందిరంలోగల గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి రఘుపతి రాఘవ రాజారాం గీతాన్ని



సామూహికంగా ఆలాపించారు . విగ్రహ దాతలు కే వి ఎన్ మూర్తి, బరాటం లక్ష్మణరావు, ముఖ్య అతిథి డా.కె రజనిలను గాంధీ మందిరం తరపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విగ్రహదాతలు కేవి ఎన్ మూర్తి, బరాటం లక్ష్మణరావు తో పాటు జామి భీమ శంకర రావు, సురంగి మోహన రావు, బలివాడ మల్లేశ్వరరావు, పి అప్పారావు, పైడి హరనాధ రావు, కొమ్ము రమణమూర్తి, నిష్ఠల నరసింహ మూర్తి, మహిబుల్లాఖాన్, ఇందిరా ప్రసాద్,ఎం వి ఎస్ ఎస్ శాస్త్రి, నక్క శంకర్రావు, రత్నాల నరసింహ మూర్తి, పెంకి చైతన్య కుమార్ , ఎం ప్రసాదరావు, ప్రొ. డి విష్ణుమూర్తి, గుత్తు చిన్నారావు, ఓం శాంతి జయలక్ష్మి ,విశ్వేశ్వరరావు చౌధరి రాధాకృష్ణ, జి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రోజూ ఉదయం ఈ యోగాసనాలను వేస్తే.. రోజంతా మనశ్శాంతిగా ఉండవచ్చు..

ఉదయం లేవగానే చాలా మంది చేసే పనులు ఆ రోజు మొత్తం మానసిక స్థితి, శక్తి స్థాయిలు, ఉత్పాదకతపై ప్రభావం చూపుతాయి. అయితే చాలా మంది ఉదయం నిద్రలేచిన వెంటనే మొబైల్ ఫోన్‌లో సందేశాలు, సోషల్ మీడియా లేదా ఈ-మెయిల్స్ చూడటంతో రోజును ప్రారంభిస్తారు. దీంతో రోజు మొదలయ్యే సమయానికే ఒత్తిడి, ఆందోళన పెరిగి మిగతా సమయం కూడా హడావుడిగా గడిచే అవకాశం ఉంటుంది. ఉదయం నిదానంగా, ప్రశాంతంగా ప్రారంభమైతే శరీరం, మనసు రెండూ సమతుల్యంగా పనిచేస్తాయి. ఇందుకోసం యోగా, శ్వాసాభ్యాసాలు, తేలికపాటి వ్యాయామాలను దినచర్యలో భాగం చేసుకోవడం ఉపయోగకరంగా ఉంటుంది. ఉదయాన్నే కొద్దిసేపు సూర్యరశ్మిలో గడపడం, తగినంత నీరు తాగడం, శరీరాన్ని కదిలించే వ్యాయామాలు చేయడం వంటివి రోజంతా ఉత్సాహంగా ఉండేందుకు తోడ్పడతాయి.
తాడాసనం, పాద హస్తానం..ఉదయం యోగా సాధనను 20 నుంచి 30 నిమిషాల వరకు కొనసాగించవచ్చు. యోగా ప్రారంభించే ముందు వేళ్లను, అరచేతులను, చేతులను, మోచేతులను నెమ్మదిగా స్ట్రెచ్ చేయడం ద్వారా చిన్న కీళ్లను చురుకుగా మార్చుకోవచ్చు. అలాగే ఛాతీ విస్తరణ వ్యాయామాలు, కాళ్ల స్ట్రెచింగ్, మోకాళ్ల కదలికలు, పాదాల వ్యాయామాలు చేయడం ద్వారా శరీరాన్ని సిద్ధం చేయవచ్చు. తాడాసనం ఉదయం చేయడానికి అనువైన ఆసనాల్లో ఒకటి. ఇందులో రెండు పాదాలను కలిపి నిటారుగా నిలబడి, బరువును రెండు కాళ్లపై సమానంగా ఉంచి, శ్వాసపై దృష్టి పెట్టాలి. ఇది శరీర భంగిమను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. పాదహస్తాసనంలో నడుము నుంచి ముందుకు వంగి పాదాల వైపు చేతులను చాపాలి. మోకాళ్లను గట్టిగా బిగించకుండా సౌకర్యంగా ఉంచాలి. ఈ ఆసనం వెన్నెముక, కాళ్ల కండరాలకు మంచి స్ట్రెచ్‌ను అందిస్తుంది. పార్శ్వ ఉర్ధ్వ హస్తాసనంలో చేతులను తలపైకి ఎత్తి, శరీరాన్ని మెల్లగా ఒక వైపుకు వంచాలి. దీని వల్ల శరీరపు పక్క భాగాలు సాగి వశ్యత పెరుగుతుంది.స్ట్రెచింగ్..మెడ స్ట్రెచింగ్ కూడా ఉదయపు దినచర్యలో భాగం అవుతుంది. మెడను ముందుకు, వెనక్కి,



ఎడమ, కుడి వైపులకు నెమ్మదిగా కదిలించడం ద్వారా గట్టిపడిన కండరాలు సడలుతాయి. భుజాలను ముందుకు, వెనక్కి గుండ్రంగా తిప్పే షోల్డర్ రొటేషన్ వ్యాయామం భుజాల కదలికలను మెరుగుపరచడంతోపాటు ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే శరీరపు పైభాగాన్ని కుడి, ఎడమ వైపులకు మెల్లగా తిప్పే ట్విస్టింగ్ వ్యాయామాలు వెన్నెముక వశ్యతను పెంచి శరీరాన్ని చురుకుగా ఉంచుతాయి. యోగా ఆసనాలతోపాటు శ్వాసాభ్యాసాలు కూడా ఉదయపు దినచర్యలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. లోతైన డయాఫ్రాగ్మాటిక్ బ్రీతింగ్ ద్వారా శరీరం ప్రశాంత స్థితిలోకి వెళ్లేందుకు సహాయపడుతుంది. ఇందులో సౌకర్యంగా కూర్చొని ముక్కు ద్వారా నెమ్మదిగా శ్వాస పీల్చుకోవాలి. ఈ సమయంలో పొట్టను బయటకు విస్తరించాలి. అనంతరం నెమ్మదిగా శ్వాసను విడిచేటప్పుడు పొట్ట సాధారణ స్థితికి రావాలి.ప్రాణాయామం..అనులోమ విలోమ ప్రాణా యామం కూడా ఏకాగ్రతను పెంచడంలో సహాయపడుతుంది. ఇందులో ఒక ముక్కు రంధ్రాన్ని మూసి మరో రంధ్రం ద్వారా శ్వాస తీసుకుని, తరువాత ప్రత్యామ్నాయంగా శ్వాసను మారుస్తూ కొనసాగించాలి. బాక్స్ బ్రీతింగ్ పద్ధతిలో నాలుగు సంఖ్యల వరకు శ్వాస పీల్చి, నాలుగు సంఖ్యల వరకు ఆపి, నాలుగు సంఖ్యల వరకు శ్వాసను విడిచి, మళ్లీ నాలుగు సంఖ్యల వరకు ఆపాలి. ఈ విధానం మనసును ప్రశాంతంగా ఉంచడంలో సహాయపడుతుంది. ప్రారంభ స్థాయిలో ఉన్నవారు అన్ని శ్వాసాభ్యాసాలను ఒకేసారి చేయాల్సిన అవసరం లేదు. మొదట కొన్ని నిమిషాలు డయాఫ్రాగ్మాటిక్ బ్రీతింగ్‌తో ప్రారంభించి, క్రమంగా ఇతర పద్ధతులను కూడా అలవాటు చేసుకోవచ్చు. రోజువారీ జీవితంలో ఇటువంటి చిన్న మార్పులు తీసుకురావడం ద్వారా శక్తి, ఏకాగ్రత, మానసిక ప్రశాంతతను మెరుగుపరుచుకోవచ్చు.

## ఎంతో ఆరోగ్యకరమైన పోషకాహారం ఇది.. తయారు చేయడం కూడా చాలా సులభం..

ఆరోగ్యకరమైన ఆహారం కోసం వెతుకుతున్న వారికి మునగాకు అన్నం ఒక అద్భుతమైన ఎంపిక అని చెప్పవచ్చు. దక్షిణ భారతీయ వంటకాలలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ఈ వంటకం రుచికరంగా ఉండటమే కాకుండా పోషక విలువలతో కూడా నిండి ఉంటుంది. మునగాకు, సుగంధ ద్రవ్యాలు, ఉడికించిన అన్నంతో తయారయ్యే ఈ వంటకం మధ్యాహ్న భోజనం లేదా రాత్రి భోజనానికి ఎంతో అనువైనది. మునగాకు విటమిన్లు, ఐరన్, కాల్షియం, యాంటీ ఆక్సిడెంట్లకు మంచి మూలం. ఇవి శరీర రోగనిరోధక శక్తిని పెంచడంలో, ఎముకలను బలపరచడంలో, శక్తి స్థాయిలను మెరుగుపరచడంలో సహాయపడతాయి. అందుకే ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టేవారిలో ఈ వంటకం రోజురోజుకూ ప్రాచుర్యం పొందుతోంది. మునగాకు అన్నం పోషకాలను సమృద్ధిగా కలిగి ఉంటుంది. ఇందులో ఉండే ఐరన్, కాల్షియం, విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు శరీరానికి అవసరమైన ముఖ్యమైన పోషకాలను అందిస్తాయి.ఏమేం కావాలి..ఈ వంటకం తేలికగా జీర్ణమవుతుంది కాబట్టి పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ సులభంగా తినవచ్చు. ఇంకా ఇది త్వరగా తయారవుతుంది. ఇంట్లో సాధారణంగా లభించే పదార్థాలతోనే ఈ వంటకాన్ని సులభంగా తయారు చేయవచ్చు. కరివేపాకు, ఆవాలు, ఇతర సుగంధ ద్రవ్యాల కలయిక దీనికి అసలైన దక్షిణ భారతీయ రుచి, సువాసనను అందిస్తుంది. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే మునగాకు అన్నాన్ని ఎలా తయారు చేసుకోవాలో వంట నిపుణులు వివరిస్తున్నారు. ఇందుకు గాను



ఉడికించిన అన్నం 2 కప్పులు, మునగాకు 1 కప్పు (శుభ్రంగా కడిగి ఆరబెట్టినవి), ఉల్లిపాయ 1 (సన్నగా తరిగినది), పచ్చిమిర్చి 2, ఆవాలు 1 టీ స్పూన్, మినప్పప్పు 1 టీ స్పూన్, కరివేపాకు 8 నుంచి 10 ఆకులు, నూనె లేదా నెయ్యి 2 టేబుల్ స్పూన్లు, పసుపు చిటికెడు, ఉప్పు -- తగినంత, వెల్లుల్లి రెబ్బలు 2, ఎండు మిర్చి 2, జీలకర్ర 1 టీ స్పూన్, ధనియాలు 1 టీ స్పూన్, నువ్వులు 1 టేబుల్ స్పూన్, వేరుశెనగలు 2 టేబుల్ స్పూన్లు, జీడిపప్పు 6 నుంచి 8, నిమ్మరసం 1 టీ స్పూన్ తీసుకోవాలి.ఎలా తయారు చేయాలి..ముందుగా మునగాకును బాగా కడిగి పూర్తిగా ఆరనివ్వాలి. మందమైన కాడలను తొలగించి ఆకులను పక్కన పెట్టుకోవాలి. ఒక పాన్‌లో జీలకర్ర, సువాసన వచ్చే వరకు వేడి చేయాలి.

# పటాన్‌చెరులో టీఆర్ఎస్ జెండా పండగ: తుమ్మల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ.. మీడియాతో కల్వకుంట్ల కవిత ముఖాముఖి!







పటాన్‌చెరు, జూన్ 07:

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేన నిర్వహించిన 'జెండా పండగ' కార్యక్రమం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. నియోజకవర్గ ఇంచార్జ్ తుమ్మల చంద్రశేఖర్ రెడ్డి సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ వ్యవస్థాపకురాలుకల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**కార్యక్రమ వివరాలు:**
జెండా ఆవిష్కరణ: పటాన్‌చెరులో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి కల్వకుంట్ల కవిత పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం, అక్కడ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహిళలు కవితకు బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు.మీడియాతో కవిత: జెండా ఆవిష్కరణ అనంతరం కల్వకుంట్ల కవిత మీడియాతో మాట్లాడుతూ పటాన్‌చెరు రాజకీయాలు, కాలుష్య సమస్యలు మరియు స్థానిక ప్రజా సమస్యలపై ఘాటుగా స్పందించారు.

**మీడియాతో కవిత వెల్లడించిన కీలక అంశాలు:**
రాజకీయ విమర్శలు: బీఆర్ఎస్, బీజేపీలు రెండూ ఒకటేనని కవిత విమర్శించారు. మున్సిపల్ ఎన్నికలలో బీజేపీ ఎంపీ రఘునందన్ రావు బీఆర్ఎస్ ఓట్లతో గెలిచి, ఇప్పుడు విమర్శలు చేయడం సిగ్గుచేటని పేర్కొన్నారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నారో కూడా ప్రజలకు అర్థం కాని పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు.ప్రజా సమస్యలపై పోరాటం: పటాన్‌చెరును దశాబ్దాలుగా వేధిస్తున్న కాలుష్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తమ పార్టీ ఉద్యమిస్తుందని చెప్పారు. ప్రభుత్వ భూములు, పాఠశాలల స్థలాలు మరియు ప్రజా ఆస్తుల పరిరక్షణే తమ లక్ష్యమని కవిత స్పష్టం చేశారు.స్థానిక అభివృద్ధి: పటాన్‌చెరు అభివృద్ధి కంటే స్వప్రయోజనాలకే ప్రాధాన్యత పెరిగిందని ఆరోపించారు. స్థానిక యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు, వారిని పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించేందుకు తమ పార్టీ ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తుందని హామీ ఇచ్చారు.

**తుమ్మల చంద్రశేఖర్ రెడ్డి కృషితో..**
ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ ఇంచార్జ్ తుమ్మల చంద్రశేఖర్ రెడ్డి సమన్వయపరిచారు. జెండా ఆవిష్కరణతో పాటు, స్థానిక సమస్యలపై కవితతో చర్చించేలా ఆయన ఈ పర్యటనను పక్కాగా నిర్వహించారు. అక్రమాలు, అవినీతిపై రాజీలేని పోరాటం చేస్తామని, ప్రజల హక్కుల కోసం తెలంగాణ రక్షణ సేన నిరంతరం పోరాడుతుందని కవిత స్పష్టం చేయడంతో, తుమ్మల చంద్రశేఖర్ రెడ్డి నాయకత్వంలో పార్టీ పటాన్‌చెరులో తన గళాన్ని బలంగా వినిపించడంపై స్థానికంగా చర్చ జరుగుతోంది.

# చేగుంట మక్కరాజ్ పేట్ పదవ తరగతి 2010-11 పూర్వ విద్యార్థుల సమ్మేళనం



చేగుంట జూన్ 7

చేగుంట మండలంలోని మక్కరాజ్ పేట్ హై స్కూల్ 2010-2011 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది.ఈ సమ్మేళనానికి పూర్వ ఉపాధ్యాయులు ఫ్రాన్సిస్ శౌరి, చల్లా లక్ష్మణ్, జనార్దన్ రెడ్డి, శ్రీధర్ పాల్గొని, పూర్వ విద్యార్థులతో అప్పటి మధుర జ్ఞాపకాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ ఉన్నప్పుడే,వారు ఉన్నత స్థాయిలో ఉంటారని, జాతీయ భావాన్ని దేశభక్తిని కలిగి ఉండి,అభావాలను భవిష్యత్ తరాల కూడా అందించాలని, మత్తు పదార్థాలను దూరంగా ఉండాలి అని వారన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి తిరుకళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





రామచంద్రాపురం, జూన్ 07,

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్ కాలనీలో వెలసిన శ్రీ సీతారామచంద్రస్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం అనంతరం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, "స్వామి వారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాను. ప్రజలకు మేలు చేసే ఇటువంటి భక్తి కార్యక్రమాలు మన ప్రాంతంలో జరగడం సంతోషకరం" అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్, రాజు, ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐలాపూర్ రాజగోపాల్ నగర్ అసోసియేషన్ నూతన కార్యాలయం ప్రారంభం - మీడియా సమావేశంలో అసోసియేషన్ కీలక వ్యాఖ్యలు

అమీన్ పూర్, జూన్ 07:

ఐలాపూర్ రాజగోపాల్ నగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈరోజు నూతన కార్యాలయం ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు పలు కీలక అంశాలను వెల్లడించారు.కార్యాలయ ప్రారంభోత్సవం: గతంలో కాజీపల్లిలో ఉన్న కార్యాలయానికి అనుబంధంగా, అసోసియేషన్ సభ్యుల సౌకర్యార్థం ఈరోజు విరంగుడలో నూతన బ్రాంచ్ కార్యాలయాన్ని ప్రారంభించినట్లు ప్రతినిధులు తెలిపారు.రిజిస్టర్డ్ ప్లాట్ల రక్షణే లక్ష్యం: ఐలాపూర్ రాజగోపాల్ నగర్‌లో సుమారు 3,000 మందికి పైగా రిజిస్టర్డ్ ప్లాట్ యజమానులు ఉన్నారు. తమ 495 ఎకరాల భూమికి సంబంధించిన రిజిస్టర్డ్ సేల్ డీడ్లను రక్షించుకోవడానికి, అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడానికి మరియు ఎప్పటికప్పుడు ప్రభుత్వ అధికారులను సంప్రదించడాని




కి ఈ నూతన కార్యాలయం ఎంతో కీలకం.న్యాయపోరాటం: అసోసియేషన్‌కు చెందిన సుమారు 82 నుండి 87 మధ్య కాలంలో రిజిస్టర్డ్ అయిన ప్లాట్లపై గత 40 ఏళ్లుగా న్యాయపోరాటం జరుగుతోందని, ప్రస్తుతం ఈ విషయం కోర్టు పరిధిలో ఉందని వారు స్పష్టం చేశారు. జస్టిస్ రోహిణి గారు ఇచ్చిన తీర్పులో కూడా ఇది అసైన్డ్ భూమి కాదని, పట్టా భూమి అని స్పష్టంగా పేర్కొన్నారని వారు గుర్తు చేశారు.అక్రమ ఆరోపణల ఖండన: కొంతమంది వ్యక్తులు ఈ అసైన్డ్ భూమి వ్యవహారంలో అసోసియేషన్ సభ్యులను తప్పుదోవ పట్టిస్తున్నారని, అనధికారిక డాక్యుమెంట్లను చూపిస్తూ సభ్యులను భయాందోళనకు గురిచేస్తున్నారని వారు మండిపడ్డారు. అసోసియేషన్ పారదర్శకంగా రిజిస్టర్డ్ డాక్యుమెంట్ల ఆధారంగానే పోరాటం చేస్తోందని, ఎవరికీ అన్యాయం చేసే ఉద్దేశం తమకు లేదని పేర్కొన్నారు.మీడియా సమావేశం ముగింపులో, అసోసి యేషన్ సభ్యులందరికీ రిజిస్టర్డ్ సేల్ డీడ్లు మరియు ఇతర డాక్యు మెంట్ల కాపీలను అందజేస్తామని, తమ భూమిని కాపాడు కోవడానికి అందరూ ఏకతాటిపై నిలవాలని ప్రతినిధులు పిలుపునిచ్చారు.

# ఇస్నాపూర్ పెద్దమ్మ గుడి వద్ద షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన నీలం

**- సొంత నిధులతో ముందుకు వచ్చిన మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు..**
**- పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు..**





పటాన్‌చెరు,జూన్ 07:

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇస్నాపూర్ లోని పెద్దమ్మ దేవాలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించ తలపెట్టిన షెడ్డు నిర్మాణ పనులకు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ శంకుస్థాపన చేశారు. ఆలయానికి వచ్చే భక్తులు ఎండకు, వానకు పడుతున్న ఇబ్బందులను గమనించిన స్థానికులు, ఆలయ కమిటీ సభ్యులు ఈ విషయాన్ని నీలం మధు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై తక్షణమే స్పందించిన ఆయన, ప్రభుత్వ నిధుల మంజూరు ప్రక్రియ కోసం వేచి చూడకుండా, భక్తుల కష్టాలను తీర్చడమే ధ్యేయంగా తన సొంత నిధులతోనే ఈ షెడ్డు నిర్మాణాన్ని చేపట్టేందుకు ఉదారంగా ముందుకు వచ్చారు.ఆదివారం ఆలయ ప్రాంగణంలో కౌన్సెలర్ మల్లేశ్వరి కుమారుడు మణికంఠ నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న నీలం మధు, అమ్మవారికి ప్రత్యేక అర్చనలు చేశారు. అనంతరం షెడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేసి శంకుస్థాపన చేసి నిర్మాణ వ్యయాన్ని నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇస్నాపూర్ పెద్దమ్మ తల్లి దేవాలయానికి ప్రతి వారం నియోజకవర్గ నలుమూలల నుండి వేలాది మంది భక్తులు వస్తుం టారని, ముఖ్యంగా పండుగలు, జాతరల సమయంలో సరైన నీడ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తన దృష్టికి వచ్చిందన్నారు. ఆధ్యాత్మిక భావన సమాజంలో శాంతిని పెంపొందిస్తుందని, అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు కనీస వసతులు కల్పించాలనే సంకల్పంతో ఈ నిర్మాణాన్ని తలపెట్టినట్లు వివరించారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి, భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తామని, ప్రజాసేవలోనూ, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లోనూ తాను ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. భక్తుల ఇబ్బందులను గుర్తించి, రాజకీయాలకు అతీతంగా సొంత ఖర్చులతో నీడను కల్పించేందుకు ముందుకు రావడంపై ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు నీలం మధును శాలువాతో ఘనంగా సన్మానించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లేశ్వరి మణికంఠ, కౌన్సిలర్స్ మన్నే రాఘవేంద్ర, వెంకటేష్ నాయక్, సంగన్నగారి గోపాల్, సందీప్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు రాఘవేంద్ర, శంకర్, సంజీవ, ఆంజనేయులు, కృష్ణ, రాజు, మున్సిపాలిటీ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, యువకులు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి తిరుకళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఆదర్శ్ రెడ్డి

రామచంద్రాపురం, జూన్ 07, (మెదక్ టుడే) న్యూస్





ప్రతినిధి సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్‌లో నిర్వహించిన భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వి. ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయంలో ఆదర్శ్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, "సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం చూడటం ఎంతో భాగ్యం. స్వామి వారి కృపతో పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, మన ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను. సనాతన ధర్మం, మన సంస్కృతిని కాపాడుకోవడంలో ఇటువంటి వేడుకలు ఎంతో దోహదపడతాయి" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య కురుమ, మాజీ వార్డు మెంబర్ రాజేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, పరమేష్ యాదవ్, చిన్న, భాస్కర్, శ్రీకాంత్ రెడ్డి తదితర నాయకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం: అమీన్‌పూర్ కెసీఆర్ నగర్ కాలనీవాసుల సమస్యలపై కాట రాజు-సునీత దంపతుల భరోసా





అమీన్‌పూర్, జూన్ 07 :

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం, అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని కేసీఆర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని కాట రాజు మరియు సునీత దంపతులు హామీ ఇచ్చారు. ఈరోజు కేఎస్ఆర్జి బీఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో కాలనీ వాసులతో సమావేశమైన వారు, స్థానికులు ఎదుర్కొంటున్న పలు సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా వారు మా ట్లాడుతూ, ప్రజా సమస్య లను గుర్తించి, వాటిని పరిష్కరించడమే నిజమైన నాయకత్వమని పేర్కొన్నారు. కాలనీ వాసుల సమస్యల శాశ్వత పరిష్కారం కోసం తాము నిరంతరం అందుబాటులో ఉంటామని, అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరిత గతిన సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు.

# సచిన్ టూ వైభవ్..




అతి చిన్న వయస్సులో టీమిండియాలోకి ఎంట్రీ ఇచ్చిన క్రికెటర్స్ వీరే

తాజాగా బీసీసీఐ చేసిన ఒక్క ప్రకటనతో భారత క్రికెట్ చరిత్రలో సరికొత్త అధ్యాయం లిఖించబడింది. కేవలం 15 ఏళ్ల 71 రోజుల వయస్సులోనే బీహార్‌కు చెందిన వైభవ్ సూర్యవంశీ సీనియర్ భారత పురుషుల జట్టులో స్థానం సంపాధించి సంచలనం సృష్టించాడు. రాబోయే ఐర్లాండ్, ఇంగ్లాండ్ టీ20 సిరీస్‌లతో పాటు 2026 ఏషియన్ గేమ్స్ కోసం సెలెక్టర్లు అతడిని ఎంపిక చేయంతో 36 ఏళ్లుగా గాడ్ ఆఫ్ క్రికెట్ సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న రికార్డు ఇప్పుడు వైబర్ పేరుమీదకు మారింది.

ఇండియన్ టీమ్‌లోకి సంచిన్ ఎంట్రీ..

గాడ్ ఆఫ్ క్రికెట్‌గా పేరొందిన సచిన్ టెండూల్కర్.. 16 ఏళ్ల 205 రోజుల వయసున్నప్పుడు అంటే 1989లో ఇండియన్ టీమ్‌కు సెలెక్ట్ అయి అప్పుడు చరిత్ర సృష్టించాడు. ఇది జరిగిన దాదాపు 36 ఏళ్ల తర్వాత 2026లో 15 ఏళ్ల 71 రోజుల వయస్సున్న బీహార్‌కు చెందిన సూర్యవంశీ అతి చిన్న వయస్సులో సీనియర్ల భారత జట్టుకు ఎంపికై ఈ రికార్డును బ్రేక్ చేశాడు.అతి చిన్న వయస్సులో టీమిండియాలోకి ఎంట్రీ ఇచ్చిన క్రికెటర్లుప్రస్తుతం సూర్య వంశీతో పాటు ఇప్పటి వరకు భారతదేశం తరపున అతి పిన్న వయస్కులైన పురుషుల అంతర్జాతీయ క్రికెట్‌కు సెలెక్ట్ అయిన జాబితాను చూసుకుంటే.. తొలి స్థానంలో వైభర్ సూర్యవంశీ 15 ఏళ్ల 71 రోజుల్లో ఎంట్రీ ఇవ్వగా .. 16 సంవత్సరాల 205 రోజుల వయస్సులో అరంగేట్రం చేసిన సచిన్ టెండూల్కర్ రెండోస్థానంలో ఉన్నారు. అతని తర్వాత పీయూష్ చావ్లా 17 సంవత్సరాల, 75 రోజులు, లక్ష్మణ్ శివరామకృష్ణన్ 17 సంవత్సరాల, 118 రోజులు, పార్థివ్ పటేల్ 17 సంవత్సరాల, 152 రోజులు, మనింధర్ సింగ్ 17 సంవత్సరాల 222 రోజులకే అంతర్జాతీయ క్రికెట్‌కు ఎన్నికై రికార్డు సృష్టించారు.ఐపీఎల్‌లో సూర్యవంశీ సంచలనంఇక అతి చిన్న వయస్సులోనే ఐపీఎల్‌లోకి కూడా ఎంట్ర ఇచ్చిన సూర్యవంశీ.. అందులోనూ సీనియర్ అటగాళ్ల రికార్డులను బద్దల కొట్టి సంచలనం సృష్టించారు. రాజస్థాన్ రాయల్స్ తరఫున రంగంలోకి దిగిన వైభవ్ ఊహించని విధ్వంసం సృష్టించాడు. సీనియర్ ఆటగాళ్లకు సైతం సాధ్యం కానీ రీతిలో 237.30 స్ట్రైక్ రేట్‌తో ఏకంగా 776 పరుగులు ఎరోజుల్లో ఎంట్రీ ఇవ్వగా .. 16 సంవత్సరాలాధించి ఆరెంజ్ క్యాప్‌ను సొంతం చేసుకున్నాడు. ఇక ఐపీఎల్‌లో అతని ఆట తీరుకు సెలెక్టర్లు సైతం ముద్దులయ్యారు. దీంతో వైభవ్‌ను ఇండియన్ టీమ్‌లోకి తీసుకోవాలని ఫిక్స్ అయ్యారు. తాజాగా ఐర్లాండ్‌తో జరుగబోయే టీ20 సిరీస్ జట్టులో చోటు కల్పించారు.

# మమతా బెనర్జీ కోసం ఎంపీ సీటు త్యాగం? యూసుఫ్ పఠాన్





పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో బహరంపూర్ లోక్‌సభ సీటుపై చర్చలు జోరుగా సాగుతున్నాయి. లోక్‌సభ స్థానం చుట్టూ తిరుగుతున్న ఒక సంచలన వార్తపై భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ తీవ్రంగా స్పందించారు. భవిష్యత్తులో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పార్లమెంటుకు ఎన్నికయ్యేందుకు వీలుగా, బహరంపూర్ ఎంపీ సీటుకు రాజీనామా చేయాలంటూ యూసుఫ్ పఠాన్‌కు సందేశం పంపేందుకు తృణమూల్ కాంగ్రెస్ (ఎవీజ) తనను రాయబారిగా వాడుకుందనే వార్తలను గంగూలీ పూర్తిగా ఖండించారు. ఈ ప్రచారంలో ఎలాంటి నిజం లేదని ఆయన స్పష్టం చేశారు.తనపై వస్తున్న ఆరోపణలను సౌరవ్ గంగూలీ అవాస్తవమైనవిగా, తప్పుదోవ పట్టించేవిగా అభివర్ణించారు. తాను ఈ విషయమై యూసుఫ్ పఠాన్‌తో ఎప్పుడూ మాట్లాడలేదని, ఎలాంటి రాజకీయ సందేశాలను ఆయనకు చేరవేయలేదని పేర్కొన్నారు. అసలు మమతా బెనర్జీ తనను అలాంటి సందేశాన్ని పంపమని ఎప్పుడూ కోరలేదన్నారు. తాను ఏ రాజకీయ వ్యవహారాల్లోనూ తలదూర్చలేదని దాదా స్పష్టం చేశారు. ఈ వివాదంలోకి తన పేరును లాగడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.కనీస ధృవీకరణ లేకుండా ఇలాంటి సున్నితమైన రాజకీయ వార్తలను ప్రచురించడం పూర్తిగా తప్పని గంగూలీ మండిపడ్డారు. ఏదైనా సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ముందు వాస్తవాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని ఆయన మీడియా సంస్థలకు విజ్ఞప్తి చేశారు. ప్రచురి తమైన నివేదికల్లోని ఆరోపణలు కేవలం ఊహాజనితాలే తప్ప, వాటిలో ఎలాంటి సత్యం లేదని తేల్చిచెప్పారుతాను ఎప్పుడూ ఏ రాజకీయ కార్యకలాపాల్లోనూ లేదా పార్టీల అంతర్గత విషయాల్లోనూ పాలుపంచుకోలేదని గంగూలీ గుర్తుచేశారు. ఈ మొత్తం వ్యవహారంతో తనకు ఆరోపణలన్నింటి నుంచి తనను తాను పూర్తిగా దూరం చేసుకున్నారు. యూసుఫ్ పఠాన్ కూడా ఈ విషయమై ఎలాంటి ప్రకటన చేయలేదని, అసలు అలాంటి ప్రసక్తే లేదని గంగూలీ స్పష్టం చేయడంతో ఈ వివాదానికి తెరపడినట్లయింది.

# సచిన్, కోహ్లీల రికార్డులు అవుట్..



: క్రికెట్ ప్రపంచంలో ప్రస్తుతం ఒకే ఒక్కడి పేరు మారుమోగిపోతోంది. అతడే 15 ఏళ్ల టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ. ఇటీవలే ముగిసిన ఐపీఎల్ 2026 సీజన్‌లో ఈ బుడ్డోడు సృష్టించిన సునామీ అంతా ఇంతా కాదు. రాజస్థాన్ రాయల్స్ (==) జట్టు తరఫున ఆడిన వైభవ్.. తన బ్యాటింగ్ విశ్వరూపంతో క్రికెట్ దిగ్గజాలనే ఆశ్చర్యపరిచాడు. ఐపీఎల్ ముగింపు వేడుకల్లో మేజర్ అవార్డులన్నింటినీ ఇతడే క్లీన్ స్వీప్ చేశాడు. దాంతో రాత్రికి రాత్రే ఈ బిహార్ కుర్రాడి బ్రాండ్ వాల్యూ ఆకాశాన్ని తాకింది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలను సైతం పక్కకు నెట్టి కార్పొరేట్ కంపెనీలు ఈయన వెనుక పరుగులు పెడుతున్నాయి.ఐపీఎల్ 2026 సీజన్‌లో రన్నరప్ రేసులో రాజస్థాన్ క్వాలిఫైయర్-2 లో ఓడిపోయినప్పటికీ, వైభవ్ సూర్యవంశీ మాత్రం చరిత్ర సృష్టించాడు. ఈ సీజస్టార్ల కంటే పెద్ద సెలబ్రిటీ వైభవ్ అవుతాడని న్‌లో అత్యధిక పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ సాధించడంతో పాటు మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్ (వీఎూ), ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది సీజన్, సూపర్ స్ట్రైకర్, సూపర్ సిక్సెస్ అవార్డులను కైవసం చేసుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత చిన్న వయసులో ఈ అవార్డులు గెలవడమే కాకుండా.. ఒకే సీజన్‌లో ఎంవీపీ, ఎమర్జింగ్ ప్లేయర్ అవార్డులు రెండూ సాధించిన ఏకైక ఆటగాడిగా రికార్డులకెక్కాడు. ఐపీఎల్ వ్యవస్థాపకుడు లలిత్ మోదీ సైతం స్పందిస్తూ.. భవిష్యత్తులో బాలీవుడ్, హాలీవుడ్ స్టార్ల కంటే పెద్ద సెలబ్రిటీ వైభవ్ అవుతాడని జోస్యం చెప్పారు.ఐపీఎల్‌లో వైభవ్ చూపించిన ప్రతాపానికి బ్యాట్ స్పాన్సర్‌షిప్ మార్కెట్ అప్సెట్ అయిపోయింది. కోహ్లీ బ్యాట్ స్పాన్సర్ ఎమ్ఆర్ఎఫ్, రోహిత్ శర్మ బ్యాట్ స్పాన్సర్ సియట్ లాంటి దిగ్గజ క్రీడా సంస్థలు వైభవ్ బ్యాట్ రైట్స్ కోసం పోటీ పడుతున్నాయి. మార్కెట్ వర్గాల సమాచారం ప్రకారం ఒక ప్రముఖ కంపెనీ అయితే ఈ 15 ఏళ్ల కుర్రాడికి ఏకంగా బ్లాంక్ చెక్ ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ క్రేజ్ చూసి వైభవ్ తన కమర్షియల్ యాడ్స్ రేట్లను ఏకంగా రెట్టింపు చేసేశాడు.

# సామాన్యులకు బిగ్ షాక్.. మరోసారి పెరిగిన గ్యాస్ సిలిండర్ ధర..!



దేశవ్యాప్తంగా మరోసారి గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధర పెరిగింది. సిలిండర్ ధర 29 రూపాయలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. మూడు నెలల వ్యవధిలో డొమెస్టిక్ సిలిండర్ ధర పెరగడం ఇది రెండోసారి. ఢిల్లీలో 14.2 కిలోల ఌ్రా+ సిలిండర్ ధర రూ.913 నుంచి రూ.942కు చేరింది. పెంచిన ధరలు నేటి నుంచి అమల్లోకి రానున్నాయి. పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా మార్చి 7న గృహ వినియోగ ఌ్రా+ సిలిండర్ ధర రూ.60 పెంచారు.పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో పాటు, గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ల ధర కూడా పెరుగుతుందనే ఊహాగానాలు మొదలయ్యాయి. ఫిబ్రవరి 28న ప్రారంభమైన ఇరాన్-ఇజ్రాయెల్-అమెరికా యుద్ధం కారణంగా సరఫరా సమస్యలు తలెత్తినప్పటికీ, గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ల ధరను పెంచలేదు. అయితే మే 1న ప్రభుత్వం వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ల ధరను పెంచింది. వాణిజ్య సిలిండర్ ధరను రూ.993, ఐదు కేజీల సిలిండర్ ధరను రూ.261 పెంచింది. ఆ తర్వాత, జూన్ 1న వాణిజ్య సిలిండర్ ధర రూ.42 పెరిగింది.

ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరాకు సంబంధించి, సరఫరా పూర్తిగా సాధారణంగా ఉందని పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది. సంక్షోభం ఉన్నప్పటికీ, ఏ రిటైల్ గ్యాస్ ఏజెన్సీ కూడా గ్యాస్ కొరతను నివేదించలేదు. ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల నిల్వ, బ్లాక్ మార్కెటింగ్‌ను నివారించడానికి దేశవ్యాప్తంగా నిరంతర చర్యలు కొనసాగుతున్నాయని కూడా మంత్రిత్వ శాఖ పేర్కొంది.

# ఈ పొరపాట్లు చేస్తే పాత బంగారం అమ్మేటప్పుడు పక్కాగా మోసపోతారు




బంగారం ధరలు ఆకాశాన్ని తాకుతున్న ఈ తరుణంలో, చాలా మంది తమ పాత బంగారాన్ని అమ్మి కొత్తవి కొనాలని ఆలోచిస్తుంటారు. అయితే, పాత బంగారాన్ని విక్రయించే సమయంలో చాలా మందికి తాము ఆశించిన దానికంటే తక్కువ డబ్బు వస్తుంది. దీనికి ప్రధాన కారణం నగల వ్యాపారులు, వినియోగదారుల మధ్య ఉండే లెక్కల అవగాహన రాహిత్యమే.అదనపు ఛార్జీల లెక్క: బంగారం కొనుగోలు చేసినప్పుడు మీరు చెల్లించిన తయారీ ఛార్జీలు ( అమ్మకం సమయంలో తిరిగి రావు. వ్యాపారులు కేవలం బంగారం బరువు స్వచ్ఛతను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు. అమ్మకం సమయంలో మీరు చెల్లించిన అదనపు ఛార్జీలు సున్నాగా ఉంటాయి.స్వచ్ఛత పరీక్ష: మీరు 22 క్యారెట్ల ఆభరణాన్ని కొన్నప్పటికీ, కాలక్రమేణా డిజైన్ వాడకం వల్ల స్వచ్ఛత మారవచ్చు. వ్యాపారులు అమ్మే ముందు దానిని పరీక్షించి, ఆ ఫలితాల ఆధారంగానే ధరను నిర్ణయిస్తారు. మీ ఆభరణం నాణ్యతను బట్టి దాని ధర మారుతుంది.కరిగించే ఖర్చులు: సాధారణంగా పాత బంగారాన్ని అమ్మేటప్పుడు, వ్యాపారులు డిజైన్, స్వచ్ఛత, కరిగించేటప్పుడు అయ్యే నష్టాన్ని (వీవశ్రీఅఅస్త్ర శ్రీశీం) పరిగణనలోకి తీసుకుని ధర నుండి 2% నుండి 10% వరకు తగ్గించే అవకాశం ఉంది. ఇది నగల వ్యాపారి నియమాలు మార్కెట్ పరిస్థితిపై ఆధారపడి ఉంటుంది.మోసపోకుండా ఉరాలంటే...కేవలం ఒకే దుకాణానికి వెళ్లకుండా, కనీసం రెండు మూడు చోట్ల ధరలను సరిచూసుకోండి.

ఆభరణాలపై హాల్‌మార్క్ ఉంటే, వాటి పత్రాలను జాగ్రత్తగా ఉంచుకోండి. స్వచ్ఛత రిపోర్ట్‌ను అడగడానికి సంకోచించకండి. నమ్మకమైన, పేరున్న వ్యాపారులతో మాత్రమే వ్యవహరించండి.నేరుగా నగదుకు అమ్మడం కంటే, అదే దుకాణంలో కొత్త ఆభరణాలతో మార్చుకోవడం తరచుగా లాభదాయకం. దీనివల్ల వ్యాపారులు ప్రత్యేక తగ్గింపులు లేదా తయారీ ఛార్జీలలో మినహాయింపులను ఇచ్చే అవకాశం ఉంది.ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల్లో బంగారానికి ఉన్న డిమాండ్ కారణంగా, చాలా మంది వ్యాపారులు పాత బంగారానికి మెరుగైన ధరలను ఆఫర్ చేస్తున్నారు. బంగారం సమాచారాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసుకుని లావాదేవీలు చేయడం ద్వారా మీరు ఆర్థికంగా నష్టపోకుండా ఉండవచ్చు.గమనిక: బంగారం విక్రయించే ముందు మార్కెట్ ధరలను పలువురు వ్యాపారుల వద్ద అంచనాలను సరిచూసుకోవడం ఉత్తమం. ఈ సమాచారం కేవలం మీ అవగాహన కోసం మాత్రమే అందించాం.

# ఇల్లు కొనుగోలు చేసేవారికి గుడ్ న్యూస్.. రూ.2.5 లక్షలు ఉచితంగా పొందొచ్చు.. ఎలా అంటే..?



సిటీలో ఇల్లు కొనాలన్నా లేదా నిర్మించుకోవాలన్నా రూ.లక్షలు, రూ.కోట్లలో ఖర్చు అవుతుంది. మధ్యతరగతి ప్రజలకు ఇది పెద్ద భారంగా చెప్పవచ్చు. దీంతో ఇలాంటివారికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తోంది. నగరాల్లో ఇల్లు కట్టుకుంటున్నా లేదా కొనుగోలు చేస్తున్నా మీరు ఈ సాయం పొందవచ్చు. అంతేకాదు బ్యాంక్ నుంచి తక్కువ వడ్డీకే హోమ్ లోన్ పొందవచ్చు. ఇందుకోసం ప్రధానమంత్రి ఆవాస్ యోజన-అర్బన్ 2.0 పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. ఈ పథకం ద్వారా రూ. 2.5 లక్షల వరకు సాయం పొందవచ్చు. అలాగే హోమ్ లోన్ తీసుకుంటే వడ్డీ రాయితీని కూడా కేంద్రం కల్పిస్తోంది.ఇల్లు కట్టుకుంటే ఎంత సాయం వస్తుంది..?బలహీన వర్గాలకు చెందిన అర్హులైన కుటుంబాలు సొంత భూమి 45 చదరపు మీటర్ల వరకు కలిగి ఉండాలి. ఈ ఇంటికి రూ.2.5 లక్షల సాయం అందిస్తారు. ఇక ఇల్లు కొనుగులు చేయాలన్నా ఇదే మొత్తంలో లబ్ధిదారుడికి అందుతుంది.హోమ్ లోన్ తీసుకున్నా వడ్డీ రాయితీ..ఇక ఇల్లు నిర్మించుకునేందుకు లేదా కొనుగోలు చేసేందుకు హోమ్ లోన్ తీసుకుంటే కేంద్ర ప్రభుత్వం వడ్డీ రాయితీ అందిస్తోంది.సెప్టెంబర్ 1, 2024న లేదా ఆ తర్వాత ఆమోదించబడిన హోమ్ లోన్లకు వడ్డీ రాయితీ పథకం వర్తిస్తుంది. ఈ సౌకర్యం జుఔా, ాా×+, వీ×+ వర్గాలలోని అర్హులైన కుటుంబాలకు వర్తిస్తుంది. గృహ రుణ వడ్డీ రాయితీ గరిష్టంగా రూ.1.80 లక్షల వరకు లభిస్తుంది.అర్హులు ఎవరంటే..?-ఆర్థికంగా వెనుకబడిన, మధ్య ఆదాయ వర్గాలకు చెందిన పట్టణ కుటుంబాల ప్రజలు అర్హులు-దరఖాస్తుదారునికి లేదా అతని కుటుంబానికి దేశంలో ఎక్కడా పక్కా ఇల్లు ఉండకూడదు-వితంతువులు, అవివాహిత మహిళలు, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లు, ట్రాన్స్‌జెండర్ ఉంటుంది.దరఖాస్తుకు అవసరమైన డాక్యుమెంట్లు ఇవే..ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్, ఇన్‌కమ్ సర్టిఫికేట్, కుల ధృవీకరణ పత్రం, బిఎల్‌సి కేటగిరీకి సంబంధించిన భూమి పత్రాలుదరఖాస్తు చేసుకోవడం ఎలా..?ాహీహ్-ఖ 2.0 కోసం దరఖాస్తు చేసుకునేందుకు అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించారు. ముందుగా అర్హత ఉందా.. లేదా అనేది చెక్ చేయాలి. ఆ తర్వాత ఆధార్ ధృవీకరణను పూర్తి చేసి లబ్ధిదారుల సర్వే ఫారమ్ నింపాలి. వ్యక్తిగత సమాచారం, కుటుంబ వివరాలు, గృహ సమాచారం, గృహ రుణ వివరాలను సమర్పించాలి.



## ఎన్టీఆర్‌తో సహా.. రామ్ చరణ్ 'పెద్ది' సినిమాను ఇంత మంది స్టార్ హీరోలు రిజెక్ట్ చేశారా?

గేమ్ ఛేంజర్ లాంటి డిజాస్టర్ తర్వాత మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా 'పెద్ది'. 'ఉప్పెన' సినిమాతో జాతీయ అవార్డు అందుకున్న దర్శకుడు బుచ్చి బాబు సనా ఈ మూవీని తెరకెక్కించాడు. బాలీవుడ్ అందాల తార జాన్వీ కపూర్ హీరోయిన్ గా చేసింది. అభిమానుల భారీ అంచనాల మధ్య జూన్ 04న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన పెద్ది సినిమాకు ఫస్ట్ షో నుంచే పాజిటివ్ టాక్ వచ్చింది. తెలుగుతో పాటు వివిధ భాషల్లోనూ సూపర్ హిట్ అని రివ్యూలు వచ్చాయి. ఈ సినిమాలో మెయిన్ హైలెట్ అంటే రామ్ చరణ్ యాక్టింగేనని చెప్పుకోవచ్చు. క్రికెటర్ గానూ, కుస్తీ యోధుడిగానూ, రన్నర్ గానూ అద్భుతంగా నటించి మెప్పించాడు మెగా పవర్ స్టార్. ఇక క్లైమాక్స్ లో అయితే ఆడియెన్స్ తో కన్నీళ్లు పెట్టించేశాడీ మెగా హీరో. మొత్తానికి తన సూపర్బ్ యాక్టింగ్ తో పెద్ది సినిమాను నెక్స్ట్ లెవెల్ కు తీసుకెళ్లాడు రామ్ చరణ్. అందుకు తగ్గట్టే ఈ సినిమా ఇప్పుడు బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల మోత మోగిస్తోంది. కేవలం రెండు రోజుల్లోనే పెద్ది సినిమాకు రూ.180 కోట్లకు పైగా కలెక్షన్లు వచ్చినట్లు నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. అయితే పెద్ది సినిమా గురించి సామాజిక మాధ్యమాల్లో కొన్ని ఆసక్తికర విషయాలు వినిపిస్తున్నాయి. అందులోనూ ప్రధానంగా పెద్ది సినిమా హీరో గురించే ఎక్కువగా చర్చ జరుగుతోంది. అదేంటంటే.. ఈ సినిమాకు రామ్ చరణ్ ఫస్ట్ ఛాయిస్ కాదంట. మెగా పవర్ స్టార్ కంటే ముందే బుచ్చిబాబు ఈ కథను చాలా మంది స్టార్ హీరోలకు వినిపించారట. అయితే వివిధ కారణాలతో వాళ్లు నో చెప్పారటకాగా పెద్ది సినిమా మొదట యంగ్ టైగర్ ఎన్టీఆర్ దగ్గరకు వెళ్లిందట. అయితే బిజీ షెడ్యూల్, ఇతరత్రా కారణాలతో తారక్ ఈ సినిమా చేయలేకపోయాడట. ఆ తర్వాత ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ను కూడా కలిశారట బుచ్చిబాబు. కానీ అప్పటికే బన్నీ పలు పాన్ ఇండియా ప్రాజెక్టులతో బిజీగా ఉండడంతో ఈ సినిమాకు నో చెప్పారట. ఆ తర్వాత కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, బాలీవుడ్ చాక్లెట్ బాయ్ యానిమల్ ఫేమ్ రణ్ బీర్ కపూర్ లు కూడా లైన్లోకి వచ్చారట. కానీ వారు కూడా వివిధ కారణాలతో ఈ సినిమాను రిజెక్ట్ చేశారట. దీంతో బుచ్చిబాబు రామ్ చరణ్ తో పాటు చిరంజీవికి కూడా ఈ కథను వినిపించి ఇంప్రెస్ చేశారట. అయితే ఇది కేవలం సోషల్ మీడియాలో జరుగుతోన్న ప్రచారం మాత్రమే. ఇందులో ఎంత నిజముందనేది మాత్రం తెలియదు.



## పెద్ది సినిమాలో జాన్వీకపూర్ పాత్రపై దుమారం..! అటు అనసూయ.. ఇటు ఆషిక

పెద్ది సినిమాలో జాన్వీకపూర్ పాత్రపై విమర్శలు వెల్లువెత్తుతుండటంతో మూవీ మేకర్స్ దిద్దుబాటు చర్యలు చేపట్టారు. జాన్వీని తెరపై చూపించిన తీరుతో పాటు.. మరికొన్ని సీన్లపై తీవ్ర అభ్యంతరం వ్యక్తమవుతుండటంతో దర్శకుడు బుచ్చిబాబు రంగంలోకి దిగారు. ఏకంగా.. క్షమాపణలు చెబుతూ.. ఆ సన్నివేశాలను తొలగిస్తున్నట్టు వెల్లడించారు. అభిమానులకు మాత్రమే కాదు.. ప్రేక్షకులందరికీ సారీ చెప్తున్నట్టు తెలిపారు. పెద్ది మూవీ కాంట్రవర్సీ అంశంపై నటి అనసూయ కూడా రియాక్ట్ అయ్యారు. చిత్రరంగంలో ఉండాల్సిన సామాజిక బాధ్యత, సృజనాత్మక స్వేచ్ఛ గురించి సోషల్ మీడియాలో ఓ సుదీర్ఘ పోస్టు పెట్టారు. సినిమా అనేది కేవలం ఒక కల్పిత కథ మాత్రమేనని.. ఇందులోని మంచి చెడులను నిర్ణయించుకునే పూర్తి విచక్షణ ప్రేక్షకులకే ఉంటుందని అనసూయ చెప్పుకొచ్చారు. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని సినిమాకి అంటించకూడదని అభిప్రాయపడ్డారు. సమాజంలో జరిగే ప్రతి తప్పునకూ సినిమాను మాత్రమే నిందించడం కరెక్ట్ కాదన్నారు. ఎక్స్ వేదికగా అనసూయ చేసిన పోస్ట్ ఇప్పుడు సంచలనంగా మారింది.ఇక.. పెద్ది మూవీలో జాన్వీకపూర్ పాత్ర చిత్రీకరణపై సోషల్ మీడియాలో పెద్దయెత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పెద్ది సినిమాలో జాన్వీ పాత్రను అభ్యంతరకరంగా చూపించారని ఫ్యాన్స్ ఫైర్ అవుతున్నారు. సందేశాత్మక చిత్రం అని చెప్పూనే.. ఇలాంటి పాత్రను ఎలా చిత్రీకరిస్తారంటూ బుచ్చిబాబుకు ప్రశ్నలు సంధిస్తున్నారు. దీంతో.. విమర్శలను సీరియస్‌గా తీసుకున్న మూవీ మేకర్స్.. సినిమాలోని కొన్ని అభ్యంతరకర సన్నివేశాలను వెంటనే తొలగిస్తున్నట్లు ప్రకటించారు. దర్శకుడు బుచ్చిబాబు కూడా స్పందించి.. సారీ చెప్పడంతో పాటు.. కొన్ని సీన్స్ మార్పులు చేస్తున్నట్టు తెలిపారు.ఈ క్రమంలోనే తాజాగా సౌత్ ఇండియన్ సినిమాలలో.. మరీ ముఖ్యంగా తెలుగులో స్టార్ హీరోల సినిమాల్లో హీరోయిన్ల పాత్రల నిడివి, వాళ్ల పాత్రల ఎంపికలపై వచ్చే విమర్శలకు ఆషికా రంగనాథ్ గట్టి కౌంటర్ ఇచ్చారు. రామ్ చరణ్, ఎన్టీఆర్ వంటి టాప్ స్టార్స్ సరసన కేవలం భారీ రెమ్యునరేషన్, క్రేజ్ కోసమే హీరోయిన్లు నటిస్తున్నారని.. నటనకు స్కోప్ లేని పాత్రలను గుడ్డిగా ఒప్పుకుంటున్నారని విమర్శకులు చేసే ఆరోపణలను ఆమె తీవ్రంగా తిప్పికొట్టారు. ఈ విషయంపై ఆమె ఇన్‌స్టాలో స్టోరీ పెట్టారు. కమర్షియల్ సినిమాల్లో పాత్రలపై హీరోయిన్స్‌ని నిందించవద్దు.. వ్యవస్థను, నిర్మాతలను ప్రశ్నించండి.. మహిళా పాత్రలు బలహీనంగా ఉంటే అది నటి వైఫల్యం కాదు, రచనలోని లోపం.. పెద్ద సినిమాల్లో భాగం కావాలనే ఆశతో నటీనటులు తమకు వచ్చిన అవకాశాలను అంగీకరిస్తారు. మహిళా పాత్రలకు సరైన ప్రాధాన్యం

## గండికోటలో హీరో విజయ్ దేవరకొండ, రష్మిక సందడి.



హిట్ పెయిర్ గా పేరు పేరుపొందిన హీరో విజయ్ దేవరకొండ , రష్మిక ల కొత్త సినిమా షూటింగ్ మొదలైంది... పెళ్ళైన తర్వాత మొదటి సినిమా చేస్తున్న ఈ జంట కడప జిల్లాలో సందడి చేస్తుంది. కడప జిల్లాలోని పర్యాటక ప్రాంతమైన ద గ్రాండ్ కెన్యాన్ ఆఫ్ ఇండియా గా పేరుపొందిన గండికోట ప్రాంతంలో హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రష్మిక దంపతుల మధ్య కొత్త సినిమా షూటింగ్ జరుగుతుంది. దీనికోసం చిత్ర యూనిట్ కడప జిల్లాకు చేరుకొని దాదాపు రెండు రోజుల నుంచి కడప జిల్లాలోని మైదుకూరు అలాగే ప్రొద్దుటూరు ప్రాంతాలలో షూటింగ్ నిర్వహించారు.ఈ రోజు గండికోట ప్రాంతంలో హార్స్ రైడింగ్ కు సంబంధించిన కొన్ని సన్నివేశాలను చిత్రీకరించినట్లు చిత్ర యూనిట్ చెబుతున్నారు. పెళ్ళైన తర్వాత మొదటి సినిమా షూటింగ్ ప్రారంభించారు ఈ హిట్ పెయిర్. ఈ సినిమా షూటింగ్ ఈనెల 12వ తేదీ వరకు కడప జిల్లాలోని గండికోట అలాగే రష్మికాను చూడటానికి అభిమానులు పెద్దెత్తున ఎగబడ్డారు. రాహుల్ సంక్రిత్యాన్ దర్శకత్వంలో ఈ మూవీ రూపొందుతుంది. ఈ సినిమాకు –రణబాలి– అనే పవర్ ఫుల్ టైటిల్ ను ఖరారు చేశారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన విజయ్, రష్మిక పోస్టర్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. త్వరలోనే ఈ సినిమా నుంచి క్రేజీ అప్డేట్స్ రానున్నాయి. "రణబాలి" సెప్టెంబర్ 11న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్ కు రాబోతోంది

## నాకు సరైన సపోర్ట్ లభించలేదు

తెలుగు చిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న నటి అర్చనా శాస్త్రి అలియాస్ వేద. చేసింది కొన్ని సినిమాలే అయినా మంచి గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యంగా రామదాసు సినిమాలో సీతగా నటించి ఆకట్టుకుంది అర్చన, చాలా కాలంగా ఆమె సినిమాల్లో నటించడం లేదు.. ప్రస్తుతం సినిమాలకు దూరంగా ఉంటుంది. కాగా గతంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్, ముఖ్యంగా బోల్డ్ సీన్స్ చిత్రీకరణ, కమలతో నా ప్రయాణం చిత్రం అనుభవాలు, అలాగే తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి తనకు లభించని మద్దతుపై తన ఆవేదనను వ్యక్తం చేశారు. అర్చనా శాస్త్రి బోల్డ్ సన్నివేశాలపై తన వృత్తిపరమైన అభిప్రాయాన్ని వెల్లడించారు. నేను యాక్టింగ్ చేస్తున్నప్పుడు ఎటువంటి ఫీలింగ్స్ ఉండవు అని ఆమె అన్నారు. కమలతో నా ప్రయాణం సినిమాలో చేసిన బోల్డ్ సన్నివేశాలను ప్రస్తావిస్తూ.. అంతమంది పబ్లిక్ మధ్య చీర తీయడమే ఒక డిస్కంఫర్ట్ అని, అవి కష్టమైన సీన్సే అని ఒప్పుకున్నారు.అయితే నటనపై తమకున్న అంకితభావంతో, సహనటుడు శివాజీతో కలిసి సన్నివేశాలను ముందే రూపొందించుకుని, ఒకే టేక్‌లో పూర్తి చేశామని ఆమె తెలిపారు. ఈ సన్నివేశాలలో వల్గారిటీ లేకుండా, పాత్రకు అవసరమైన బోల్డ్‌నెస్‌ను మాత్రమే ప్రదర్శించేలా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. శివాజీ ఎంతో సహకరించారని, జోకులతో వాతావరణాన్ని తేలికపరిచేవారని గుర్తు చేసుకున్నారు. అర్చనా శాస్త్రి కెరీర్‌లో కమలతో నా ప్రయాణం చిత్రానికి ప్రత్యేక స్థానం ఉంది. ప్రాస్టిట్యూట్ పాత్రలో ఆమె నటనకు మంచి గుర్తింపు లభించింది.అలాగే ఆమె మాట్లాడుతూ.. ఈ సినిమా గురించి నేను గర్వంగా చెప్పుకుంటాను అని అన్నారు. అయితే, ఈ అద్భుతమైన చిత్రం తగిన రీతిలో ప్రేక్షకులను చేరుకోలేకపోయింది. ఒక వారం, రెండు వారాల పాటు మంచి టాక్ వచ్చినా, థియేటర్లలో కొనసాగించలేకపోయారని, నిర్మాతలు, ల్యాబ్ మధ్య కొన్ని సమస్యల కారణంగా సినిమా ఆన్‌లైన్‌లో గానీ, విడుదల కాలేదని అర్చనా శాస్త్రి విచారం వ్యక్తం చేశారు. ఎంతో మంచి సినిమా ఇలా అవ్వడం బాధాకరం అని ఆమె అన్నారు. తనను తెలుగు చిత్ర పరిశ్రమ "మన అమ్మాయి" అని అభిమానంగా పిలిచినా, పూర్తి స్థాయిలో ఆదరించలేదని అర్చనా శాస్త్రి ఆవేదన వ్యక్తం చేశారు. కమలతో నా ప్రయాణం ప్రమోషన్ల సమయంలో పరిశ్రమలోని పెద్దల మద్దతు లభించకపోవడం తనను ఎంతో బాధించిందని చెప్పారు. కంగనా రనౌత్, సన్నీలియోన్ వంటి నటీమణులకు పరిశ్రమ మద్దతు లభించిన తీరును ప్రస్తావిస్తూ, తెలుగు అమ్మాయిగా తన విషయంలో అది జరగలేదని అన్నారు.



## నా ఫేవరెట్ హీరో అంటే చిన్నప్పటి నుంచి నాకు పిచ్చి.

అందాల భామ సాయి పల్లవి గురించి ఆమె క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తెలుగులో ఈ ముద్దుగుమ్మ చేసింది తక్కువ సినిమాలే అయినా విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. సాయి పల్లవి ఆచితూచి అడుగులేస్తోంది. తెలుగు, తమిళ్, మలయాళ సినిమాల్లో నటిస్తూ మెప్పిస్తుంది. ప్రస్తుతం బాలీవుడ్ లో సినిమాలు చేస్తుంది సాయి పల్లవి.కాగా సాయి పల్లవి అభిమాన హీరో ఎవరో తెలుసా.? ఆయన ఎవరో కాదు మెగాస్టార్ చిరంజీవి. ఆయనకి ఆమె చాలా పెద్ద అభిమాని. ఈ విషయాన్ని ఆమె పలు సందర్భాల్లో చాలా ఓపెన్‌గా, ఎంతో ఆనందంగా పంచుకున్నారు. గతంలో సాయి పల్లవి మాట్లాడుతూ.. చిన్నతనం నుంచే చిరంజీవి గారి డ్యాన్స్‌లకు, ఆయన నటనకు ఫిదా అయిపోయారు.కాగా సాయి పల్లవి అభిమాన హీరో ఎవరో తెలుసా.? ఆయన ఎవరో కాదు మెగాస్టార్ చిరంజీవి. ఆయనకి ఆమె చాలా పెద్ద అభిమాని. ఈ విషయాన్ని ఆమె పలు సందర్భాల్లో చాలా ఓపెన్‌గా, ఎంతో ఆనందంగా పంచుకున్నారు. గతంలో సాయి పల్లవి మాట్లాడుతూ.. చిన్నతనం నుంచే చిరంజీవి గారి డ్యాన్స్‌లకు, ఆయన నటనకు ఫిదా అయిపోయారు. ఆమెకు డ్యాన్స్ అంటే ప్రాణం కాబట్టి, టాలీవుడ్ డ్యాన్స్ కింగ్ అయిన చిరంజీవిని ఆమె తన రోల్ మోడల్‌గా భావిస్తా అని తెలిపారు. చిరంజీవి నటించిన 'భోళా శంకర్' సినిమాలో ఆయనకు చెల్లెలిగా నటించే అవకాశం మొదట సాయి పల్లవికే వచ్చింది. అయితే, రీమేక్ సినిమాల్లో నటిం చడానికి ఆమె కొంత సంకోచించడం వల్ల ఆ ప్రాజెక్ట్‌ను సున్నితంగా తిరస్కరించారు ఆమెకు డ్యాన్స్ అంటే ప్రాణం కాబట్టి, టాలీవుడ్ డ్యాన్స్ కింగ్ అయిన చిరంజీవిని ఆమె తన రోల్ మోడల్‌గా భావిస్తా అని తెలిపారు. చిరంజీవి నటించిన 'భోళా శంకర్' సినిమాలో ఆయనకు చెల్లెలిగా నటించే అవకాశం మొదట సాయి పల్లవికే వచ్చింది. అయితే, రీమేక్ సినిమాల్లో నటిం చడానికి ఆమె కొంత సంకోచించడం వల్ల ఆ ప్రాజెక్ట్‌ను సున్నితంగా తిరస్కరించారు ఒక సినిమాటూ మూమెంట్ అని సాయి పల్లవి ఎమోషనల్ అయ్యింది. చిరంజీవి కూడా సాయి పల్లవి డ్యాన్స్‌ని, ఆమె సహజమైన నటనను పలుమార్లు అభినందించారు



సాయి పల్లవి.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com